RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 328 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, మార్చి, 4, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## "బాబోయ్ బాసరనా"..?!

### పరీక్షలు సమీపిస్తున్న వేళ దర్శనానికై వెళ్తే జేబులు గుల్ల..?



- భక్తుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఆలయ సిబ్బంది..?
- రద్దీ ఉంటే చాలు ఆలయంలో పనిచేసే వారికి ఆ రోజంతా పండగే..!
- "బాసర" శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో నిలువు దోపిడీ-సదువుల్లో సదేమియా..!?
- పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో భారీగా పెరిగిన భక్తుల తాకిడి..
- రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇష్టారీతిన అక్రమాలకి పాల్పడుతున్న తీరు..?
- 300ల నుండి 1500 రూ. ఇస్తే స్పెషల్ దర్శనం..?
- సెల్ ఫోన్ భద్రపరచు దుకాణంలో పెడితే 20 రూ.
- మన వస్తువు మళ్ళీ తిరిగి తీసుకుంటే మరో 20 రూ. ఇవ్వాల్సిందే..!?
- యూనిఫామ్ ఉన్నా లేకపోయినా అక్కడ వాళ్లు ఎంత చెప్తే అంత ఇవ్వాల్సిందే..?
- అసలు ఆలయంలో వసూళ్లకు పాల్పడుతున్నది ఎవరన్నది ఎవరికి తెలియని పరిస్థితి..!
- ఎన్ని సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ నిలువునా దోచుకుంటున్న వైనం..?
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆలయ అధికారులు..?

13లో..

## కృష్ణా జలాల్లో తెలంగాణకు...

# అన్యాయం జరుగుతోంది

### కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి

**కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి**
**ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి**
**బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, మార్చి ,03, తెలంగాణ పత్రిక:** కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై కూడా అభ్యంతరం తెలిపామని వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు.తెలంగాణకు సంబంధించి గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్తులో గోదావరి జలాల విష యంలోనూ వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు కానీ అన్ని సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

**బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

బనకచర్లపై ఏపీ ప్రభుత్వం ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించినట్లుచెప్పారు. పాలమూరురంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగినట్లు చెప్పారు. మొత్తం ఐదు ప్రాజెక్టుల కునిధులు అడిగామని మంత్రి తెలిపారు. టెలి మెట్రీలకు అవసరమైతే ఏపీ వాటాను కూడా భరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.






తెలంగాణ పత్రిక ప్రతినిధి: వరంగల్, ఖమ్మం, నల్గొండ, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో ఘన విజయం.. ముగిసిన మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు.

మొత్తం పోల్ అయిన ఓట్లు 25041 - చెల్లుబాటు అయిన ఓట్లు 24144 - చెల్లని ఓట్లు 897 - గెలుపు కోటా ఓట్లు 12073 గా నిర్ధారణ... - బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య - 12959 - వంగ మహేందర్ రెడ్డి - 7182 అశోక్ కుమార్ - 2621 - కూర రఘోత్తం రెడ్డి - 428 - -గెలుపు కోటాను బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య చేరుకున్నారు. బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గెలిచినట్లుగా ఎన్నికల కమిషన్ ఆమోదం రావాల్సి ఉంది.

## గిర్ అడవుల్లో మోదీ..

# లయన్ సఫారీ...





- ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం
- పలువురు మంత్రులు, అధికారులతో కలిసి మోదీ సఫారీ

**న్యూఢిల్లీ, మార్చి,03:** ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ లోని గిర్ అడవుల్లో లయన్ సఫారీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఆయన సఫారీ చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో ఈ ఉదయం సఫారీకి వెళ్లాను. ఆసియా సింహాలకు గిర్ అటవీ ప్రాంతం నిలయమనే విషయం తెలిసిందే. గిర్‌పర్యటన నేను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు చేపట్టిన ఎన్నో పనులకు సంబంధించిన జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసింది. గత అనేక సంవత్సరాలుగా చేప ట్టిన సమష్టి ప్రయత్నాల కారణంగా ఆసియా సింహాల జనాభా క్రమంగా పెరుగుతోంది. ఆసి యా సింహాల ఆవాసాలను సంరక్షించడంలో గిరిజన సమూహాలు, చుట్టుపక్కల ప్రాంతాల మహిళల పాత్ర కూడా ప్రశంసనీయం.

## ప్రజలు అభిమానించిన మనిషి "ఆది"



ప్రభుత్వ విప్ గా... ప్రజల మనిషిగా...
- తొలిసారి స్థానికుడే శాసన సభ్యుడు.

వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మక కథనం

12లో..

## పోస్టుమార్టం రిపోర్ట్‌పై పలు అనుమానాలు..?

### వ్యాధి నిరోధక టీకా వేసిన అధికారికి శిక్షపడేనా..?



12లో..

- మందులు వాడుతున్న పరవాలేదని బలవంతంగా టీకా వేయించిన అధికారి
- నాలుగు నెలల పసికందును చిదివేసిన వారి కాపాడేందుకు ఇంత ప్రయత్నమా? బంధువులు - నాకు న్యాయం జరిగితే నా బిడ్డకు కూడా న్యాయం జరిగినట్లే! తల్లిదండ్రులు - శవ పరీక్ష ధృవీకరణ పత్రాలు మారే అవకాశాలుంటాయంటున్న ప్రజానీకం - పోరాటానికి ముందడుగు వేయటమే తప్ప వెనకడుగు లేదంటున్న ప్రజా సేవకులు

## ఇదేమి స్నేహం ఎస్సై రామ్మూర్తి సారు..!?




12లో..

- కోడి కేసు విచారణకు పిలిచి టార్చర్ పెట్టటం రాజ్యాంగం విధానమా ?
- విద్యుత్ షాక్ ఇచ్చి నరకం చూపించడమే ఎంక్వయిరీ నా !
- పాత కక్షల కుట్ర తోనే ఇంత ఘాతకానికి ఒడిగడుతివా నాయనా?
- నీ పరిధి కాని వ్యవహారంలోకి స్నేహం కోసం బలిపశువు చేస్తావా ?
- స్టేషన్ నందు తర్డ్ డిగ్రీ అని స్పెషలిస్ట్ అని కేస్ ఎంక్వయిరీ చేస్తున్నారా ?
- జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బాధితుడు భార్య మమత

## పశు సంపద- పశువుల జాతి అభివృద్ధిపై శిక్షణ



మునగాల – ప్రతినిధి, మార్చి 3, (తెలంగాణ పత్రిక): పశు సంపద– పశువుల జాతి అభివృద్ధిపై నేడు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మునగాల మండల వ్యవసాయ విస్తరణ అధికారి బుంగ రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. వ్యవసాయ శాఖలో ప్రతీ మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో, రైతులకు జరిగే శిక్షణా కార్యక్రమంలో భాగంగా జరిగే రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) లో నేడు ఉదయం 10 గంటలకు పశు సంపద– పశువుల జాతి అభివృద్ధిపై మునగాల రైతు వేదికలో జరుగును. కావున మునగాల మండలలో ఆసక్తి గల రైతులు అందరూ హాజరు కావాల్సిందిగా తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన డిడబ్ల్యుఓ



మార్చ్ 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం:జగిత్యాల పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారి భోనగిరి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్పుర జండామైల కృష్ణానగర్ అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లల సంఖ్యను పెంచాలన్నారు. ప్రీ ప్రైమరీ విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ అంగన్వాడి స్కూల్ లలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## టి పి సి సి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా యాస యుగంధర్ నియామకం



కొత్తగూడెం టౌన్ మార్చి 3( తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ( టిపిసిసి ) రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్గా యువ న్యాయవాది యాస యుగంధర్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. యుగంధర్ నియామకంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లీగల్ చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు మరియు న్యాయవాదులు మహమ్మద్ సాధిక్ పాషా,తోట మల్లేశ్వరరావు, ఎర్రపాటి కృష్ణ, గడిపల్లి మహేష్, వేల్పుల సుధాకర్, మారపాక రమేష్, లక్కినేని సత్యనారాయణ, పిట్టల రామారావు, మేకల దేవేంద్ర, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, డి.సమంత్, ఎస్.కె. అంకుష్ పాష, వడ్లకొండ హరి ప్రసాద్, మెండు రాజమల్లు తదితరులు అభినందనలు తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు తక్షణమే చర్యలు తీసుకోవాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , మార్చ్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్ల మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (52) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై

# విద్యార్థులంతా ఉద్యమించాలి

### - పి డి ఎస్ యు రాష్ట్ర నేత నాగరాజు

కొత్తగూడెం టౌన్ మార్చి 3( తెలంగాణ పత్రిక):నేడు ప్రభుత్వ విద్యారంగ మంతా ప్రైవేట్ ఫరం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పచెబుతున్నారని ప్రభుత్వ విద్య పరిరక్షణకై విద్యార్థులంతా ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడుగంటి నాగరాజు అన్నారు.కొత్తగూడెం రైటర్ బస్తీలో జరిగిన జనరల్ బాడీ లో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడు తూ ఈ జిల్లాలో ఎన్నుకోబడ్డ నాయకత్వం విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పారిశ్రామిక రంగం గా ఉన్నటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉద్యోగ అవకాశాల కోసం కూడా కొట్లాడాలని వారన్నారు. చదువుకొని ఉద్యోగం లేక అనేకమంది విద్యార్థులు నిరుద్యోగు లుగా మారారని వారన్నారు.అందంగా తీర్చిదిద్దిన గ్రంథాలయాలలో నిరుద్యోగులతో కలకలలాడిపోతున్నాయని అవి చూసి అయిన నోటిఫికేషన్ ఇవ్వాలని వారన్నారు.ఆదానీ,అంబానీ చేతుల్లోకి ప్రభుత్వ విద్య ఎట్ట పడుతుందని ప్రభుత్వ విద్యను కాపాడడం కోసం విద్యార్థులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా శ్యామ్,ప్రణయ్ లో ఎన్నిక. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులుగా శ్యామ్,ప్రధాన కార్యదర్శిగా ప్రణయ్ కుమార్ ఉపాధ్య క్షులుగా ఇరప రాజేష్ సహాయ కార్యదర్శిగా పి వెంకటేష్ కోశాధి



కారిగా భాస్కర్ తో పాటు మరో పదకొండు మంది కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ జనరల్ బాడీలో భవిష్యత్తు కార్యక్రమాలు తీర్మానాలు చేయడం జరిగింది. 1)గిరిజన,మైనింగ్ యూనివర్సిటీలను నెలకొల్పాలి. 2)ఖాళీగా ఉన్న అధ్యాపక వార్డెన్ ఎంఈఓ ల పోస్టులను భర్తీ చేయాలి 3)కేజీబీవీ లో అధ్యాపకులను పర్మినెంట్ చేయాలి. 4)పెండింగ్ లో ఉన్న హాస్టల్ వర్కర్ల జీతాలను ఇవ్వాలి 5)విద్యార్థుల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఇవ్వాలి 6)ఎలాంటి ఆంక్షలు లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి. 7)అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలి 8)హైదరాబాదులో జరుగుతున్న అందాల పోటీలను వ్యతిరేకించాలి. 9)భగత్ సింగ్ వర్ధంతులను జరపాలి. జనరల్ బాడీ లో ఈ తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్యామ్, ప్రణయ్, పి వెంకటేష్,రఘు,కిరణ్,జస్వంత్, రామ్ చరణ్,మనస్వి,రాగిణి,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు

## టైలర్ వృత్తిదారులకు ఆర్థిక చేయూతనివ్వాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య

కొత్తగూడెం టౌన్ మార్చి 3( తెలంగాణ పత్రిక): కార్పొరేట్ సంస్థలు, మాల్స్ ఏర్పాటుతో నష్టపోయి ఉపాధి కోల్పోతున్న టైలర్ వృత్తి దారులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామవరం పంజాబ్ గడ్డ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ అనాదిగా టైలర్ వృత్తిపై ఆదారిపడి జీవిస్తున్న కుటుంబాలు రెడీమేడ్ వస్త్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల, వసతి గృహాల విద్యార్థుల యూనిఫారంను టైలర్లకు అప్పగించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా కోలి చెల్లించాలని, వీరు ఆర్థికంగా స్థిరపడేందుకు సిఎం స్వయం సహాయక నిధి నుంచి ఒక్కో కుటుంబాలని రూ. 5 లక్షల వడ్డీలేని ఋణం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం



అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించాలని కోరారు. సమావేశంలో టైలర్లు ఎన్ నాగేశ్వరరావు, రమేషు, కొండ శ్రీనివాసు, సురేష్, సాయి, స్నేహ, రమా, సోనీ, కావ్య, కమల తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును మిస్టరిని చేదించిన మణుగూరు పోలీసులు

# నిందితుడు వినోద్ సింగ్ అరెస్ట్

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి

పినపాక,, ఫిబ్రవరి 3(తెలంగాణ పత్రిక)దుర్గా ఇన్ఫ్రా కంపెనీ కార్మికుడు ముని ప్రసాద్ విశ్వకర్మ (32 ) హత్య కేసు మిస్టరీ ని పోలీసులు ఛేదించారు. దుర్గా ఓసి కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేస్తున్న ముని ప్రసాద్ విశ్వకర్మ ఫిబ్రవరి 27 రాత్రి కంపెనీ క్యాంపు సమీపంలో హత్యకు గురయ్యారు. కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణుగూరు ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా డీఎస్పీ రవీందర్ కు రెడ్డి ఆధ్వర్యంలో సతీష్ కుమార్ తన బృందాలతో దర్యాప్తును ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో శరవేగంగా అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై రంజి త్, ట్రైన్ ఎస్సై మనిషాలతో కలిసి మూడు బృందాలుగా ఏర్పడిన పోలీస్ లుఅనుమానిత ప్రదేశాలను పరిశీలించి,నిందితుని



గుర్తించి అరెస్ట్ చేశారు. సోమవారం మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు

## రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో మెరిసిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు



జగిత్యాల మార్చి 03 తెలంగాణ పత్రిక:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న జిజ్ఞాస పోటీలలోహాహాప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల విద్యార్థుల ప్రతిభ మెరిసింది. కళాశాల నుండి డా. వరప్రసాద్ వాసాల పర్యవేక్షణలో హిందీ విభాగం విద్యార్థులు చేసిన “మమత కాలియా రచించిన ‘సేవా’హాకథలో వృద్ధ విమర్శ”, డా. నీలి వాసవిహాహాపర్యవేక్షణలో రసాయన శాస్త్రం విభాగం విద్యార్థులు చేసిన “చికున్ గున్య వ్యాధి నివారణలో అల్లోపతి మరియు హోమియో వైద్యం అవకాశాలు” ససాల మల్లికార్జున్ పర్యవేక్షణలో చరిత్ర విభాగం విద్యార్థులు చేసిన “జగిత్యాల జిల్లా ఖిల్లాలు”హాఅంశాల స్టూడెంట్ స్టడీ మూడు ప్రాజెక్టుల నుండి16 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికయ్యారు. హైదరాబాద్ నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించబడుతున్న రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీల్లో వివిధ కళాశాల విద్యార్థులతో పోటీ పడనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన అధ్యాపకులు మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రామ కృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీ. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఎన్ సంగీత రాణి,అకాడమిక్ కో–ఆర్డినేటర్ కె. రామచంద్రం,జిజ్ఞాస కో–ఆర్డినేటర్హాడా. వాసాల వరప్రసాద్, టి.యస్. కె.సి. సమన్వయకులు జి.నీరజ, అధ్యాపకులు ఎంఏ రహీమ్, డా. జమున తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి

### ప్రభుత్వం కొత్త నిబంధన ఉదయం 8:45 లోపు పరీక్ష కేంద్రంలోకి అనుమతి

### ప్రిన్సిపల్ శ్రీనివాసులు వెల్లడి

వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 03తెలంగాణ దినపత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలు మేరకు 8: 45 లోపు పరీక్ష కేంద్రంలో విద్యార్థులు హాజరుకావాలని, లేనిపక్షంలో పరీక్షకు అనుమతి ఇవ్వబడదని తెలిపారు ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వాచ్లు లోనికి అనుమతించబడని తెలిపారు. సిసి కెమెరా నిగామధ్య పరీక్షలు నిర్వహణ జరుగుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 160 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చామని విద్యార్థులు ఇబ్బంది



పడకుండా ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి మరుసటి రోజు వచ్చే సమయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. హాల్ టికెట్ తీసుకొని విద్యార్థులు త్వరగా హాల్ టికెట్ తీసుకోవాలని సూచించారు

## హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తాం

### ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్



కామారెడ్డి, మార్చ్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్ అన్నారు సోమవారం ఆయన నివాసం వద్ద పార్టీ క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను గాలికి వదిలి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మహిళలను రైతులను కూలీలను కార్మికులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ అన్నారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై కెసిఆర్ కేటీఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి మరోసారి కెసిఆర్ గారిని ముఖ్యమంత్రిని చేసే వరకు పోరాడుతామన్నారు

## ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహా ఊరేగింపు



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 3.కోటగిరి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నల్ల పోచమ్మ దేవి విగ్రహాన్ని సోమవారం చావిడిగాలి మీదుగా పెద్ద హనుమాన్ మందిరం నుంచి ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నల్ల పోచమ్మ దేవి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం భాజా భజంత్రీల మధ్య మహిళల మంగళ హారతుల మధ్య కొనసాగింది. నల్ల పోచమ్మ దేవికి మహిళలు మంగళ హారతులతో నీరాజనం పలుకుతూ ఊరేగింపుకు స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద నల్ల పోచమ్మ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు సిద్ధంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంగాధర్ దేశాయ్ కర్నే గజేందర్ బీమా సాయి రెడ్డి తెల్ల రవికుమార్ పాకాల సాయిలు గాన్ల వీరేశం ఎల్లుట్ల గజేందర్ బీర్కూర్ శ్యామ్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజు మధు వేముల రవి పూదరి సాయిలు వివిధ కుల సంఘాల పెద్దలు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



కామారెడ్డి, మార్చి 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్ ఆధ్వర్యంలో నోడల్ అధికారి షేఖ్ సలాం కి సోమవారం కామారెడ్డి కలెక్టరేట్లోబీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్ లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,విద్యార్థిని విద్యార్థులకు తగిన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో వేసవి కాలం దృష్ట్యా మంచి నీళ్ల సౌకర్యం కల్పించి అదే విధంగా ప్రతీ తరగతి గదిలో ఫ్యాన్స్ ఉండే విధంగా చూడాలన్నారు.పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడాలని,పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవంతరాలు జరగకుండా మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## త్రాసుపామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ భార్గవ్

పినపాక,, మర్చి 3(తెలంగాణ పత్రిక) గత నాలుగు రోజులుగా పినపాక మండలం ఉప్పాక ప్రాథమికోన్నత పాఠశాల దగ్గరలో గల పురాతన బావిలో పడి ఉన్న గోధుమ త్రాసు పామును, ములుగు జిల్లా వెంకటాపురానికి చెందిన స్నేక్యాచార్ భార్గవ్ పట్టుకున్నారు. సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణరావు సోషల్ మీడియా వేదికగా ఇచ్చిన సమాచారం మేరకు, పినపాక మండల పంచాయతీ అధికారులు ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకొని స్నేక్ క్యాచర్ భార్గవ్ సహాయంతో పామును బయటకు తీసే విధంగా చర్యలు తీసుకున్నారు. భార్గవ్ మాట్లాడుతూ.. అంతరించిపోయే ప్రాణుల జాబితాలో గోధుమ త్రాసు సైతం ఉందని, వన్యప్రాణులకు ఎటువంటి హాని కలిగించొద్దని, ఇక్కడ ఏ ఇబ్బంది కలిగిన తనకు సమాచారం అందిస్తే తప్పకుండా వచ్చి సహాయం అందిస్తానని భార్గవ్ తెలిపారు.



# సంపాదకీయం

## ట్రంప్ అండ్ కో తీరుతెన్నులు : భారత్‌పై విద్వేషం! -

మేక తోలు కప్పుకుంటే పులి చారలు కనిపించవు తప్ప దాని స్వభావం మారుతుందా? నరేంద్ర మోడీని డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఆలింగనాలతో ముంచి తేల్చవచ్చు తప్ప అతగాడి అంతరంగం బయటపడకుండా ఉంటుందా! మన దేశమన్నా, మన పౌరులన్నా విద్వేషం వెళ్లగక్కేవారు అమెరికాలో ఎందరో! వారిలో ఒకడైన మార్కో ఎలెజ్ (25) అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అమెరికా మీడియాను ఆకర్షించాడు. సామాజిక మాధ్యమంలో అతగాడు పెట్టిన పోస్టులలో "భారతీయుల మీద విద్వేషాన్ని సాధారణీకరించండి" అన్నది ఒకటి. శ్వేతజాతి దురహంకారులు ఇలాంటి పోస్టులు పెట్టటం సర్వసాధారణం, ప్రతిదాన్నీ పట్టించుకోనవసరం లేదు. మరి మార్కో ప్రత్యేకత ఏమిటి? అమెరికా అసలైన అధ్యక్షుడిగా అధికారం చెలాయిస్తున్న ఎలన్ మస్క్, ఆంధ్రా అల్లుడు అంటూ మన జనాలు పొంగిపోయిన ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్, చివరిగా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అందరూ అతడిని సమర్ధించారు. ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటికి పోతే పిలిచి తిరిగి ఇవ్వాలని చెప్పారు. కొద్ది రోజుల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనకు వస్తున్నారని వారికి తెలుసు, అయినా భారత్ మీద విద్వేషం వెళ్లగక్కిన వాడిని సమర్ధించటం ఏమిటి? ఇకపోతే, మార్కోను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలా వద్దా అన్న సర్వేలో పాల్గొన్న వేలాది మందిలో 78 శాతం అనుకూలంగా ఓటు వేసినట్లు తెలిసింది. గత పదకొండు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ అమెరికా నేతలతో రాసుకు పూసుకు తిరిగి మన దేశ ప్రతిష్ట, పలుకుబడిని పెంచినట్లు ఊదరగొట్టిన తరువాత అమెరికాలో మన దేశం పట్ల వెల్లడైన తీరు ఇది. ఈ పరిణామం మీద ఆత్మగౌరవం గురించి కబుర్లు చెప్పే కాషాయ దళాలుగానీ, కేంద్ర ప్రభుత్వం గానీ నోరు మెదపలేదు. దీన్ని లొంగుబాటు అనాలా? మార్కో ఎలెజ్ ఉదంతాన్ని అమెరికాలోని భారతీయ సంతతి వారు జీర్ణించుకోలేకపోతున్నారు. పుండు మీద కారం చల్లినట్లుగా ఎలెజ్‌ను సమర్ధించటంతో మండిపడుతున్నారు. జె.డి వాన్స్ భార్య భారతీయ సంతతికి చెందిన చిలుకూరి ఉష. అందుకే కొందరు జె.డి వాన్స్‌ను ఆంధ్రా అల్లుడని కూడా వర్ణించారు. తనను, భార్యను కూడా తూలనాడినప్పటికీ ఆ పెద్దమనిషి ఎలెజ్‌ను పల్లెత్తుమాట అనకపోగా విమర్శకులు తనను భావోద్వేగాలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఎదురుదాడి చేశాడు. రిపబ్లికన్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు రో ఖన్నా అమెరికన్ ఇండియన్. ఎలెజ్‌ను తిరిగి తీసుకొనే ముందు అతడి చేత క్షమాపణ చెప్పిస్తావా? ఇది మన బిడ్డల కోసం అని వ్యాఖ్యానించాడు. వాన్స్ కబుర్లు చెప్పటం సరే, రోజంతా ఆయన బిడ్డలకు భద్రత ఉంటుంది. ఇంటర్నెట్‌లో వేధింపులకు గురయ్యే అవకాశం ఉన్న భారతీయుల పిల్లల సంగతేమిటి? అంటూ అనేక మంది ప్రశ్నించారు. మార్కో ఎలెజ్‌ను పిలిచి మరీ ఉద్యోగమివ్వటం అంటే జాత్యహంకార, భారత్ వ్యతిరేక శక్తులను బహిరంగంగా ప్రోత్సహించటం తప్ప మరొకటి కాదు. గాయపడిన భారతీయుల మనోభావాలను నరేంద్ర మోడీ పరిగణనలోకి తీసుకుంటారా? డోనాల్డ్ ట్రంప్‌తో ఆలింగనాల్లో అన్నీ మరచిపోతారా? అమెరికాకు అక్రమంగా వలస వచ్చిన వారిని వెతికి పట్టుకొని వారి దేశాలకు బలవంతంగా పంపటం ఇప్పటికే ప్రారంభమైంది. నిజానికి ఇది కొత్తేమీ కాదు, గతేడాది అక్రమంగా వలస వచ్చిన 90 వేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చాయి. 2022 నాటి సమాచారం ప్రకారం అక్కడ కోటీ పది లక్షల మంది అక్రమ వలసదారులు ఉన్నారు. వారిలో 48 లక్షల మంది పక్కనే ఉన్న మెక్సికో వారే. మూడింట రెండు వంతుల మంది మెక్సికో, లాటిన్ అమెరికా దేశాల వారే ఉన్నారు. ఎల్ సాల్వడార్ నుంచి 7.5 లక్షలు, భారత్ 7.25, గౌతమాలా 6.75, హొండురాస్ నుంచి 5.25 లక్షల వంతున ఉన్నారు. ఇలా వచ్చిన వారు వ్యవసాయం, హొటల్, ఇతర చిన్న చిన్న పనులు చేస్తున్నారు. వీరందరూ ఇప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉన్నారు. ఎప్పుడేం జరుగుతుందో తెలియని స్థితి. అయితే వీరితో పని చేయించుకొనే వారికి కూడా సమస్యే. ఒక్కసారిగా వీరంతా లేకపోతే ఏం చేయాలి? ఇప్పటికే అనేక ప్రాంతాల పొలాల్లో నిలువు మీద ఉన్న పంటలు దెబ్బ తిన్నట్లు వార్తలు వచ్చాయి. వలసదారుల సమస్య ఫెడరల్ ప్రభుత్వానిది, అయితే తమ నేత ట్రంప్ మెప్పు పొందేందుకు రిపబ్లికన్ పార్టీకి చెందిన ఫ్లోరిడా రాష్ట్ర గవర్నర్ (మన ముఖ్యమంత్రి మాదిరి) రాన్ డెశాంటిస్ హడావుడి చేస్తున్నాడు. ఆ రాష్ట్ర శాసన సభ్యులు తనకు సహకరించాలని కోరుతున్నాడు. ట్రంప్ సర్కార్ అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపేందుకు తీసుకున్న కార్యక్రమానికి సహకరించని స్థానిక ఉద్యోగులను ఇంటికి పంపే అధికారం తనకు కావాలని కోరుతున్నాడు. ఫ్లోరిడాలో ఉంటూ విదేశాలకు డబ్బు పంపేవారు వాటి వివరాలను అందచేయాలని, తద్వారా వారి వలస స్థితిని గుర్తించవచ్చంటున్నాడు. రాన్ డెశాంటిస్ తీరుతెన్నులను చూసి అనేక మంది అపహాస్యం చేస్తున్నారు. కొన్ని చట్టాలను చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల ఏర్పాటుకు పరిశీలించాలంటూ ఒక జర్నలిస్టు వ్యంగ్యంగా రాసినప్పటికీ అక్రమ వలసదారులను వెనక్కు పంపితే తలెత్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్ధం చేసుకోవచ్చు. వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి. ఫ్లోరిడాలో నమోదైన పౌరులకు "పొలాల్లో పనిచేసే స్వేచ్ఛా చట్టం 2025" చేయాలి. తద్వారా పొలాల్లో మిరియాలు, చెరకు, ఇతర పంటలు ఎండి, చెడిపోకుండా ఎలా తీసుకురావాలో పౌరులకు శిక్షణ ఇవ్వాలి. "దేశభక్తులైన ఈ కార్మికులకు" పొలాల్లోకి రాను పోను బస్‌లను ఏర్పాటు చేయాలి, అవసరం ఉన్నా లేకున్నా ప్రతి నాలుగు గంటలకు వారికి ఐదు నిమిషాల పాటు మంచి నీరు తాగేందుకు విరామం ఇవ్వాలి. పని చేసే సమయాల్లో తగిలే దెబ్బలు (వడదెబ్బ లేదా తలెత్తే మానసిక వత్తిడి)తో భూ యజమానులకు ఎలాంటి సంబంధం లేదని పనిచేసే వారు హామీ పత్రం మీద సంతకాలు చేయాలి. ఫ్లోరిడా చొరవలో సహాయకులు అనే పథకం కింద ఇళ్లలో పని చేసే వారికి నైపుణ్యాల శిక్షణ ఇవ్వాలి. హొటళ్లు కార్మికుల కొరత ఎదుర్కొంటున్నపుడు అత్యవసర పని చేసేందుకు సిద్ధంగా ఉండాలి. అతిథేయ రంగంలో వారికి వారం పాటు శిక్షణ ఇవ్వాలి. మరుగుదొడ్లు శుభ్రం చేయటం, పరుపుల మీద దుప్పట్లు వేయటం, కార్పెట్ల మీద ఎలా పడిందో తెలియని మరకలను తుడిచివేయటం వాటిని వారు నేర్చుకోవాలి. ఈ దేశభక్తులైన రెస్టారెంట్ల నుంచి తొలగించిన వలస కార్మికుల వలన ఏర్పడే కొరతముగ్గురు అంట్లు తోమే అమెరికన్ పౌరులను నియమించాల్సి రావచ్చంటున్నారు. మామ్మల బెడ్ పాన్ మార్చేందుకు చొరవ పేరుతో సేవా పనికి సిద్ధం కావాలి. అక్రమ వలసదార్లను వెనక్కు పంపటాన్ని పండగ చేసుకుంటూ మంచాల మీద ఉన్న వృద్ధుల సేవకు సిద్ధం కావాలి. వారి పక్క బట్టలు మార్చటంతో పాటు బెడ్‌పాన్‌లు మార్చాలి. వృద్ధులను మంచాల మీదే ఉంచి పక్కలు మార్చడానికి సంబంధించి ఫ్లోరిడా రాష్ట్రం ఇచ్చే నూతన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉద్వేగపరుస్తుంది. ఇంటి ఆవరణలో పెరిగే గడ్డి మొక్కలను సంరక్షించటం, ఎక్కువగా పెరిగిన వాటిని కత్తిరించటం, రాలిన ఆకులను తొలగించటం.

## సుజాతనగర్ లో ఇసుక మట్టి మాఫియా

# యంత్రంలతో ఇసుక మట్టి లోడింగ్

### మాకేం తెలియదు అంటున్న అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3 సుజాత నగరమండలం (తెలంగాణ పత్రిక):సుజాతనగర్ అలాగే చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ఇష్టానుసారంగా మట్టి తో ఇసుకతో వ్యాపారం చేస్తూ ఎవరు మాకు అడ్డు అంటూ రాత్రి పగలు తేడా లేకుండా రెచ్చిపోతున్న మాఫియా దొం గల ముఠాలు సుజాతనగర్ పరిసర ప్రాంతాలలో మండలంలో మాఫియా కంటికి కనపడిన ఎంత పెద్ద గుట్టైనా నేలమట్టం కావాల్సిందే ప్రవహించే ప్రతి చిన్న కాలువ నుంచి పెద్ద వాగుల వరకు గోతులు ఏర్పడాల్సిందే మట్టి తోటి ఇసుక తోటి వ్యాపారం చేస్తూ అనునిత్యం ప్రభుత్వ సంపదను దోచుకుంటూ జేబులు నింపుకుంటున్న మాఫియా ముఠాలు మాకు ఎవరు అడ్డు వస్తారు మా పని మాది అనే రీతిలో ఉంటున్న పరిస్థితి అధికారుల చూసినా చూడనట్టు అర్ధరాత్రి అపరాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజల కంటిమీద కునుకు లేకుండా లారీల శబ్దాలతో ట్రాక్టర్ల మూతలతో అక్రమ సంపాదన కోసం ఆరాటపడుతున్నారు సామాన్యుడికి మట్టి కావాలన్నా ఇసుక కావాలన్నా నెలల తరబడి ఎదురు చూడాల్సిన దీన పరిస్థితి పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు ఉన్నతస్థాయి ఉన్నవారికి ఏది కావాలన్నా ఎప్పుడు కావాలన్నా వెంటనే ఇసుకను మట్టిని ముఠా లు వారికి అందుబాటులో ఉంటాయి. ఇసుకను పెద్దపెద్ద గోతులు తీసి వదిలి వేయడం వల్ల గతంలో పాడి రైతుల గేదెలు నీటి ప్రవాహంలో ఉన్న గుంతల వల్ల వాటిలో ఇరుక్కొని చనిపోయి పాడి రైతుకు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిన పరిస్థితులు ఎన్నో ఉన్నాయి ఇసుకను ఇస్తాను సారంగా తీయడం వల్ల జలరాసులు అంతరించిపోతున్నాయి మనిషి మనుగడకు కావలసినటువంటి ప్రధానమైన నీరు భూగర్భ జలాలు ఎండిపోయి జీవనాధారమైన పంటలకు సాగునీరుకు తాగునీరుకు ప్రమాదం పొంచి ఉంది మట్టిని ఇసుకను అక్రమ సంపాదన కోసం అనుమతులు లేకుండా సంపాదిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వార్తల ద్వారా సామాజిక సోషల్ మీడియా ద్వారా గతంలో కూడా పత్రికల్లో వస్తున్న మాఫియా ముఠాలు మాత్రం దొంగ దారిలో జేబులు నింపుకోవడం కొరకు అడ్డదారులు తొక్కుతూనే ఉన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని ఈ విషయంపై దృష్టి సారించి నిబంధనలకు లోబడి చట్టపరిధిలో అనుమతులు తీసుకున్న వారిని కా కుండా అనుమతులు లేని వారిని చట్టపరమైన చర్యలతో వారికి అడ్డు




కట్ట వేయాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నప్పటికీ మాకేం తెలియదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు ఒక చిన్న ఎడ్లబండితో ఇసుకతోల్తా ఉంటే అది పెద్ద నేరం అన్నట్టుగా ఎమ్మార్వో పోలీస్ ఫారెస్ట్ అన్ని శాఖలు పనిచేస్తాయి కానీ యంత్రాల తో ఇసుక మట్టి తోలుతున్న పట్టించుకోని అధికారులు

# ఈనెల 8న సిద్దిపేటలో లోక్ అదాలత్

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్.స్వాతిరెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 03 (తెలంగాణ పత్రిక): లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో కక్షిదారులు ఉచితంగా కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్.స్వాతిరెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 8న జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కోర్టులోని తన ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 8న శనివారం దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలిపారు. దానిలో భాగంగా సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కృతంగా ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కని మార్గం చూపిస్తుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా భార్యాభర్తల విడాకుల కేసును మినహాయించి మిగతా ప్రతి ఒక్క సివిల్ కేసును రాజీ చేసుకోవడానికి వీలుంటుంది అలాగే నిర్దేశించిన కొన్ని క్రిమినల్ కేసులను కూడా రాజీ ద్వారా




పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని అన్నారు. సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించే లోక్ అదాలత్ లో కక్షిదారులు అధికంగా పాల్గొని రాజీ మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

## జిల్లాలో ఇంటర్ పబ్లిక్

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్




జగిత్యాల మార్చి 03 తెలంగాణ పత్రిక:సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరంలో చీఫ్ సూపరిండెంట్ ,డిపార్మెంట్ ఆఫీసర్స్ ,సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వ హించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 28, పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్ గాని స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రాలో సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఫ్యాన్స్ లైటింగ్ వంటి ఏర్పాటు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాగరణ లో

# వినూత్నంగా క్రికెట్ పోటీలు

### -చెడుదారులు పట్టకుండా యువతకు ఇది మంచి అవకాశం -పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 03:మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ లో మహా శివరాత్రి సందర్భంగా జరిగిన నైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో పాల్గొన్న 12 టీమ్ లో గెలుపొందిన విజేతలకు బిఆర్ఎస్ పట్టణ నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా నగదు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి మహా శివరాత్రి జాగరణను పురస్కరించుకుని జరుపుకునే ఈ ఉత్సవానికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ బాపూజీ నగర్ యువతకు ఎల్లప్పుడూ అండ దండగా ఉంటున్న పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ యువత అందరూ కలిసి సన్మానించడం జరిగింది. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కోచ్ కావలి వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవం లో యువత ఉత్సాహంతో పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణంలో బాపూజీ నగర్ యూత్ ను ఆదర్శంగా తీసుకోవాలి అని చెడు అలవాట్లకు దూరంగా శివరాత్రి రోజున తెల్లవార్లూ జాగరణ చేస్తూ ఉదయం 4.30 గ ల వరకు జరిగిన మ్యాచ్ లు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని, స్థానిక ప్రజలకు కూడా మంచి ఆహ్లాదం కలిగించే ఈ క్రికెట్ పోటీలు ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగాలి అని వెంకన్నకోరారు. ఈ కార్యక్రమంలో కుంచెం శివ, భాను , వేణు,విక్కీ,మహేష్, ఆవుల నరేష్,రామరాజు, శ్రీను,లోకేష్, నరేంద్రరెడ్డి,మారుతి,చైతన్య, మోహన్ యాదవ్,సైదులు,రాజు,నాగరాజు మరియు యూత్ పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో దయాకర్ రెడ్డి పర్యటన





(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 3): తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న ఓ జంటను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, గోళ్ల లింగయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, మాచర్ల నాగరాజు, వారా నాగరాజు, మద్దినేని వారినాథ్, తోట వెంకట్, వాసు, చింతకాయల యశ్వంత్, మాచర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను సన్మానించిన ఐవైసి లక్ష్మీదేవిపల్లి అధ్యక్షులు ఈశ్వర్ బృందం



కొత్తగూడెం టౌన్ మార్చి 3( తెలంగాణ పత్రిక): కొత్తగూడెం ( ) యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను లక్ష్మీదేవిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్ ఆధ్వర్యంలో యువత మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర ఐవైసి అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, సారథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పనిచేయాలని చెప్పారు. జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అధ్యక్షతన మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని జల్లారపు ఈశ్వర్ అన్నారు. ఆయన వెంట జల్లారపు నిరంజన్, నవీన్ కృష్ణ, శేఖర్, శివ, రవి, ఈశ్వర్, గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహానికి రూ.1.10 లక్షల విరాళం

### -ఆలయ కమిటీ సభ్యులకు పంపించిన చక్రధర్ గౌడ్

నంగునూరు, మార్చి 3 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మాల సంఘానికి చెందిన దాసరి, బోజు వారి ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో భాగంగా ఎల్లమ్మ తల్లి విగ్రహానికి అయ్యే ఖర్చును భరించేందుకు గాదగోని చక్రధర్ గౌడ్ ముందుకు వచ్చారు. దీనికి సంబందించిన మొత్తం రూ. 1.10 లక్ష(ఒక లక్ష పది వేల రూపాయలు)లను దేవాలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనేపల్లి శివ ప్రసాద్ గౌడ్ తో పంపించారు. ఈ డబ్బులను సోమవారం ఎల్లమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు బోజు తిరుపతి, దాసరి కిషన్, బోజు కృష్ణ , దాసరి మల్లేష్, బోజు గౌతమ్ రాజు, బోజు కరుణాకర్,బోజు నాగరాజు, బోజు బిక్షపతి, ఎడ్ల అఖిల్, దేవులపల్లి శివ, బడే అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ క్రీడాలో మరోసారి
# బంగారు పతకం సాధించిన రశ్మితరెడ్డి
### - ఈనెల 20 నుండి 29 వరకు
### గుంటూరులో జరుగే 'జాతీయ స్థాయి ' పోటీలకు ఎంపికయ్యారు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 03 (తెలంగాణ పత్రిక): ఆర్చరీ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ 2025 పోటీలలో రశ్మిత రెడ్డి రెండవసారి బంగారు పతకం సాధించారు. మార్చి 2న సంగారెడ్డిలోని కొల్లాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లోజూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 నిర్వహించగా... సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మిత రెడ్డి పోటీలో పాల్గొని రెండవసారి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుండి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి, ఆర్చరీ చాంపియన్షిప్లో రెండవసారి మొదటి స్థానంలో నిలిచింది. బంగారు పతకాన్ని సాధించి ఈనెల 20 నుండి 29 వరకు ఆంధ్రప్రదేశ్ గుంటూరులో జరుగు నేషనల్ లెవెల్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది.రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ డాక్టర్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది.



పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మిత రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. రశ్మిత రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని రెండవసారి బంగారు పతకం సాధించింది.ప్రోత్సహించిన పాప తండ్రి హోంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మరియు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. రాబోవు రోజులలో జాతీయస్థాయిలో ఆర్చరీలో బంగారు పతకం సాధించి జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# పరీక్షలు అంటే భయం వద్దు..ఆత్మ విశ్వాసం ముద్దు
### సీనియర్ లెక్చరర్ వైద్యశేషారావు



కామారెడ్డి ,మార్చి3,(తెలంగాణ పత్రికజిల్లా ప్రతినిధి)మార్చ్ 5 వ తేదీ నుండి మార్చ్ 25 వరకు జనరల్ అండ్ ఒకేష నల్ విభాగంలో ఇంటర్ విద్యా ర్థులకు వార్షిక పరీక్షలుజరగబో తున్నాయి. బోర్డు 8:45 వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలో ఉం డాలని మొదటఆదేశించితర్వా త 9 గంటలతర్వాతఐదునిమి షాల గ్రేస్ పిరియడ్ ఇవ్వడం, సీసీ కెమెరాలు మధ్య పరీక్షలు నిర్వహించడం మొట్టమొద టిసారి అయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కొంత గందరగోళం కు గురి చేస్తుంది. విద్యార్థుల ను మానసికంగా ఉపాధ్యా యులు తల్లిదండ్రులకు కూడా సిద్ధంచేయాలి పరీక్షల సమ యంలో అనవసర గందర గోళానికి గురై పరీక్షలు బాగా రాయక మానసికంగా ఇబ్బంది పడతారు.పరీక్షలు అంటే అ దొక భయంగా ఫీల్ అవుతా రు అది అకాడమిక్ లో భాగమని మనం మనం సన్నద్ధులను చే యాలి .ఇంటర్ వయసు 15 నుంచి 17 సంవత్సరాలు ఉంటుంది .అందుచేత టీనేజ్ లో తొందరగా నిర్ణయాలుతీసు కుంటారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సైకాలజికల్ కౌన్సిలర్నియమిం చాలి పరీక్ష అయిన సాయం త్రం తర్వాత విద్యార్థులకు టీవీ, రేడియో, ఇంటర్నెట్ మధ్యమాల ద్వారా ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలి. విద్యార్థులు కూడా భయాన్ని విడి సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పక్క వాడితో పోల్చుకోకుండా గురువులు బోధించిన దాన్ని ఆచరిస్తూ విజయం వైపు అడుగులు వేయాలి కానీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు సుమారు 5,60,000 పైన తె లంగాణలో ఇంటర్ పరీక్షలు రా స్తున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. ఫలితాలు భిన్నంగా వస్తేఆత్మహత్య లాంటి వాటికి పాల్పడి విలువైన జీవితాలు కోల్పోతున్నారు. అకాడమిక్ ఇయర్ లో ఇటువంటి ఒక్క సంఘటన కూడా జరగకుండా తల్లిదండ్రులు, పౌర సమా జం,ఇంటర్ బోర్డ్ కృషి చేయా లి ఒకసారి ఫెయిల్ అయి నం త మాత్రాన జీవితం వృధా పోదు అపజయమే విజయం అని మర్చిపోకూడదు. సమా జంలో ఉ న్నత స్థానంలో ఉన్న వారందరూ కూడా ఒకప్పుడు వారి వారి విషయాల్లో ఫెయిల్ అయిన వారే సరాసరి పరి జ్ఞా నం ఉన్నవారే ఎక్కువ అం దు చేత యోగ ధ్యానం లాంటివి చేసి పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కావొద్దు రాత్రులు నిద్ర లేకుండా చదవవద్దు ప్రశాంతంగా నిర్దిష్ట సమయమే చదువుకోవాలి విజయానికి ఏకాగ్రత ప్రశాంతత ఆత్మవిశ్వా సం ఆయుధాలని మర్చిపో వద్దు మంచి ఆహారం మంచి నిద్ర కూడా పరిసర సమయం లో అవసరం ఆయిల్ ఫుడ్ చికెన్ లో మటన్ లాంటి వా టికి దూరంగా ఉ ండి మంచి ఆకుకూరలతో ఆహారం స్వీకరించాలి ఇలాంటి కొన్ని చిట్కాలు పాటిస్తే అపజయం మీకు దానికి రాదు. పేపర్లు లీక్ అయితున్నాయి అన్న పుకార్లు కూడా నమ్మవద్దు పక్క సెంట ర్లలో కాఫీ నడుస్తుంది లెక్చ రర్ జవాబులు చెప్తున్నారు అనే అపోహాలు కూడా నమ్మవద్దు ఆత్మవిశ్వా సమే ఆయుధమని మరవద్దు.పరీక్ష కు అర గంట ముందు చేరుకొని దీర్ఘ శ్వాస తీసుకొని,ఇన్విజిలేటర్ చెప్పిన ఫార్మాలిటీస్ అన్ని పూర్తి చేసి ప్రశ్న పత్రం బాగా చదివి అవ గాహన చేసుకొని, ఏ ప్రశ్న కు ఎంత సమయంలో ప్రశ్న పత్రం లో ఆడిగినట్టు రాయాలి.గతం లో గ్లోబరినా సంస్థ వల్ల జరిగి న తప్పులు అసలు జరు గకుండా జాగ్రత్త పడాలి.

## కొందుర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001 బ్యాచ్
# పూర్వ విద్యార్థుల రజతోత్సవ ఆత్మీయ సమ్మేళనం
### మరుపురాని మధుర జ్ఞాపకాలు,
### చిరస్మరణీయం-క్రమశిక్షణతో విద్యార్థులకుబంగారు భవిష్యత్తు




తెలంగాణ పత్రిక:- షాద్ నగర్ మార్చ్ 3 కొందుర్గు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తరగతి గది నుండే విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందని, క్రమశిక్షణతో విద్యను నేర్చుకుంటే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. 25ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు రజతోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తమను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తాము చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించినప్పుడే గురువుకు నిజమైన బహుమతి ఇచ్చినట్లు అవుతుందని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, 25ఏళ్ల తర్వాత తాము కలుసుకున్నామంటే తమకు ఎంతో సంతోషంగా ఉ ందని అన్నారు. ఇలాంటి కార్యక్రమం ఇంత వైభవంగా నిర్వహించడం జీవితంలో చిరస్మరణీయంగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వ ఉ పాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులకు మెమొంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరిధర్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్, నరసింహులు, రాజు, బుచ్చయ్య గౌడ్, చిన్నయ్య, అనంతరాములు, బద్రప్ప పూర్వ విద్యార్థులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సతీష్ కుమార్, విట్యాల నరసింహ, మల్లేష్, యాదయ్య, అనంతరెడ్డి, మనోజ్ కుమార్, హరిందర్ రెడ్డి, మహేష్ గౌడ్, సంతోష్, బిక్షపతి, శ్రీరాములు, హన్మంత్, హరికాంత్, స్వరాజ్, యాదగిరి, సత్తిరెడ్డి, హరిత, శ్రీలత, ఉమాదేవి, లక్ష్మీ, హేమలత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేసినా
# లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ముత్యంరెడ్డి




నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 3:- అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని తెలియడంతో బ్లడ్ డోనర్స్ అండ్ బైంసా టీం సభ్యులు మహారాష్ట్ర పేషెంట్ ఎమర్జన్సీ ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని చెప్పిన వెంటనే డాక్టర్ వృత్తిలో పెద ప్రజలకు సేవ చేస్తు తను సమాజం కోసం తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఫోన్ చేసిన వెంటనే డాక్టర్ ముత్యం రెడ్డి స్పందించి జీవన్ధాన్ బ్లడ్ బ్యాంక్ వచ్చి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగిందిన్నారు. ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత డాక్టర్ ముత్యము రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఇవ్వడం జరిగింది. ఇలాగే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. రక్తదానం యొక్క ప్రాధాన్యత రక్తదానం ద్వారా మూడు ప్రాణాలను కాపాడవచ్చు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి వ్యక్తి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటవచ్చు. ఈ సంఘటన ద్వారా డాక్టర్ ముత్యము రెడ్డి చూపించిన ఆదర్శం సమాజంలో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని బ్లడ్ డోనర్స్ అండ్ బైంసా టీం సభ్యులు తెలిపారు.

## శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని
## ప్రత్యేక పూజలు చేసిన -ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్

నార్సింగి మార్చ్ 03 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి లో శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సంవత్సరం కూడా కళ్యాణోత్సవాలు శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ మేడాలమ్మ లతో కళ్యాణ మహోత్సవం ఒగ్గు కళాకారుల చేత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిపోయే భక్తుల కోసం సీసీ రోడ్డు అట్లాగే బోరు మోటారు వేయించాలని యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కొరడమైనది.దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో పనులు పూర్తి అయ్యేటట్లు చూస్తానని తెలిపారు.తమ కుల దైవమైన మల్లన్న స్వామి గొల్ల కేతమ్మ మేడాలమ్మ కళ్యాణోత్సవం జరపడం తమకు సంతోషదాయక మని అన్నారు.కళ్యాణ మహోత్సవంలో జరిపే కార్యక్రమాల వివరాలను తెలుపుతూ ఆదివారం రాత్రి గంపలు తీయడం, సోమవారం రోజు కళ్యాణ మహోత్సవం నిర్వహించడం,పటాలు



తొక్కడం బండ్లు తిప్పడం లాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం జరుగుతాయని అన్నారు.ఈ ఏడు కూడా మల్లన్న జాతర ఘనంగా నిర్వహించామని శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు తెలిపారు.అనంతరం రోహిత్ రావ్ మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, పెద్ద గొల్ల రమేష్ యాదవ్, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు గొండస్వామి, యాదవ సంఘం సభ్యులు సత్యేంద్రి కృష్ణ, రామచంద్రం,అరుణ్ యాదవ్,శ్రీధర్ సిద్దిరాములు మహేష్ మధు ప్రశాంత్ యాదవ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎల్ బి సి లో సెంటీమీటర్ సొరంగం తవ్వడం
# కూడా చేతకాని సీఎం...మాజి ఎమ్మెల్యే రేగా
### 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన
### బీఆర్ఎస్ పై నిందలు వేయడం సిగ్గుచేటు

పినపాక,, మార్చి 3 (తెలంగాణ పత్రిక ) గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గం కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదే. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లైతే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ పనులకు రూ.3300 కోట్ల



ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం

## పుట్టినరోజు సందర్భంగా పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు
## పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో : కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, తన జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "టెన్త్ బోర్డు ఎగ్జామ్స్ పాస్ కావడమే నాకు మీరు ఇచ్చే బర్త్డే గిఫ్ట్" అని పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ, వేముల నర్వ, కేశంపేట, నిరుద వెల్లి, కాకునూర్, కొండారెడ్డి పల్లి, ఎక్లాస్ ఖాన్ పేట్, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థులతోపాటు, కేశంపేట కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని సూచించారు. బోర్డ్ ఎగ్జామ్స్ను ఒత్తిడి లేకుండా, ఆడుతూ పాడుతూ రాయాలని సలహా ఇచ్చారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, రేపటి భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని ప్రేరణనిచ్చారు. విద్యార్థుల మధ్య తన జన్మదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేశారు. జన్మదిన సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డిని ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ చదువులపై దృష్టి పెట్టి, ఒత్తిడి లేకుండా పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన ఆశించారు. విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది కాబట్టి, వారు తమ చదువులపై దృష్టి పెట్టడం చాలా అవసరం అని తెలిపారు.ఈ సామాజిక సేవల ద్వారా విద్యార్థులలో ప్రేరణ నింపిన తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కృషికి అభినందనలు.

# బీసీ నాయకుడు మున్నూరు కాపు ముద్దుబిడ్డ,
# (ఎమ్మెల్యే కోట) ఎమ్మెల్సీ, ఎడవల్లి కృష్ణ కే టికెట్ ఇవ్వాలి
### కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి ఎస్సీ సెల్
### మండల అధ్యక్షుడు, కొప్పుల రమేష్ మాదిగ డిమాండ్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 3 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని, శేషగిరి నగర గ్రామపంచాయతీ నందు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో లక్ష్మీదేవి పల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, పార్టీని ముందుండి నడిపించిన నాయకుడు ఎడవల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపునిచ్చిన గాని, తూచా తప్పకుండా, ఆనాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో, 50వేల సభ్యత్వాలు చేర్పించి, 10 లక్షలు ఇన్సూరెన్స్ డబ్బులు సొంత గా ఇన్సూరెన్స్ చేర్పించి, రేవంత్ రెడ్డికి చెక్కు రూపంలో అందజేయడం జరిగింది, ఆనాడు రేవంత్ రెడ్డి నేను ఉన్న నువ్వు పని చేసుకో మనీ ఆనాడే చెప్పినాడు, కొన్ని పరిణామాల వల్ల, ఇక్కడ సీటు సిపిఐ కి కేటాయించడం జరిగింది, ఆనాడు మనస్తాపం చెంది, ఇంత కష్టపడి పని చేసినా గాని, పార్టీ గుర్తించి టికెట్ ఇవ్వలేదని, మనోవేదనతో పార్టీ మారటం జరిగింది, తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, రేవంత్ రెడ్డి మళ్లీ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, ఆనాటి నుండి ఈనాటి వరకు, కొత్తగూడెం నియోజకవర్గంలో, కార్యకర్తలను కాపాడుకుంటూ, నాయకులను కాపాడుకుంటూ, పీసీసీ ఏపీ ఇచ్చిన గాని, సమర్థవర్ధంగా, పని చేసిన వ్యక్తి బీసీ నాయకుడు మున్నూరు కాపు ముద్దుబిడ్డ, ఎడ వల్లి కృష్ణ, అలాంటి వ్యక్తికి, (ఎమ్మెల్యే కోటా ) ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి, సట్టా సభలకు తీసుకుపోవాలని, కొత్తగూడెం నియోజకవర్గ కార్యకర్తలు, కోరుకుంటున్నారు, ఇకనైనా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి, ఆయనకు టికెట్ కేటాయించాలని, కొత్తగూడెం నియోజకవర్గంలో, పార్టీ అధికారంలో ఉండి కూడా, ఇక్కడ ఇన్చార్జి కూడా లేకపోవడం చాలా దురదృష్టకరం, అయినా గాని పార్టీ పునర్ ఆలోచించి, కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ, ఉన్నదంటే అది ఎడవల్లి కృష్ణ, కృషి ఫలితమేనని, ఈ నియోజకవర్గంలో చిన్న పిల్లగాడు నుంచి, ఏ ఊరునడిగినా గాని, ఎడవల్లి కృష్ణ అని చెబుతారు, ఇప్పుడు కూడా ఆయన క్యాడర్ ఎటు పోలేదు, ఎడ వల్లి నాయకత్వం లో పనిచేస్తున్నారు, ప్రజా పాలన ప్రభుత్వం, ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను, ప్రజల్లోకి తీసుకుపోయేందుకు, ఆయన నడుం కట్టుకొని, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజలకు ఏ అవసరం వచ్చినా, కార్యకర్తకు ఏమి కావాలన్నా, ఆయన ముందుండి నడిపించే వ్యక్తి ఎడవల్లి కృష్ణ, అంటారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో, ఎడవెల్లి నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు, ఆయన ఎనలేని కృషి చేస్తున్నారు, ఆయనకు ఎమ్మెల్సీ కోట ఎమ్మెల్సీ టిక్కెట్ రావాలని, నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు నాయకులు, ఎదురుచూస్తున్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రారంభం



హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 03 ( తెలంగాణ పత్రిక ): హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆవరణలో( %×ణుాజ% )రెండవ అంతస్తులో సోమవారం రోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉండటం వలన అందరికీ అనుకూలంగా ఉంటుందన్నారు. డి ఎం హెచ్ ఓ నాయకత్వంలో ప్రోగ్రాంఅధికారులు ,సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషిచేయాలన్నారు. అలాగే అన్ని విభాగాలని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయకుమార్, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ %ు%.మదన్మోహ న్రావు, పిఒడిటి డాక్టర్ కె.లలితాదేవి, జిల్లా టీబి నియంత్రణాధికారి డాక్టర్ హిమబిందు,ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్,అడ్మినిస్ట్రే టివ్ అధికారి కె రాజేష్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, గణాంక అధికారి, ప్రసన్నకుమార్ సూపర్డెంట్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండ.

# పదేండ్లు బిజేపి, బీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉండి ఏం చేశాయి

## పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 03 ( తెలంగాణ పత్రిక ): హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూపదేళ్ళు అధికారంలో ఉండి మామూనూర్ ఎయిర్ పోర్ట్ ఎందుకు తీసుకురాలేదో జవాబుచెప్పాలి అన్నారు. హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ అభివృద్ధి, త్వరలో టూరిసం హబ్ గా వరంగల్...వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సందర్భంగా హనుమకొండ డిసిసి భవన్ నందు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎంపీ కడియం కావ్య , మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , సహచర ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలసి వరంగల్ ఎయిర్పోర్ట్ అనుమతులు తీసుకరావడం కోసం కృషి చేసిన గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్ పంపిణి చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.... అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా మామునూరు, విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపిందన్నారు...10 సంవత్సరాలల్లో సిటిలో అండర్ డ్రైనేజ్ తీసుకురాని మీరు ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ వారు ఎయిర్ పోర్ట్ తీసుకు వచ్చిన్రు అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరు. పది సంవత్సరాలు బిజెపి , బిఆర్ఎస్ ప్రభుత్వం కలిసి అధికారంలో ఉండి ఎయిర్ పోర్ట్ ఎందుకు తీసుకురాలేదో ముందు జవాబు చెప్పండి వరంగల్ నగర అభివృద్ధిలో పదేళ్లలో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న సెంట్రల్ జైలు ను కొలగొట్టి కమిషనల కోసమే 24 అంతస్థుల భవనంతో ఆసుపత్రి పనులు నిర్మాణం చేస్తోంది. ఎన్నికలకు ముందు మేము హామీ, ఏం.పి. ఎన్నికలు అయిపోయాక ఆ హామీని నెరవేర్చం. ఇచ్చి భూసేకరణ చేయడం కోసం చేయడానికి 205 కోట్లు ఇచ్చి జి.ఓ. విడుదల చేసాం. ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో పటు అవుటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్ అమలు చేస్తాం ఈ రోజు మీరు మాట్లాడుతుంటే సిగ్గనిపిస్తుంది. ఒకసారి గుర్తు చేసుకోండి మీరు వరంగల్ వచ్చినప్పుడల్లా అమలుకు నోచుకోని ఎన్ని హామీలు ఇచ్చారో గుర్తు చెయ్యమంటార ? కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక బిజెపి బిఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది. రేవంత్ రెడ్డి కృషి వల్లనే మామునూర్ ఎయిర్ పోర్ట్ వచ్చింది. ఇప్పుడు కాజిపేట్ కు రైల్వే డివిజన్ తేవడానికి ఢిల్లీ కివెళ్తున్నాం. ఎయిర్పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూసేకరణకు రూ. 205 కోట్లు విడుదల చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ను సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది ఆభూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది అన్నారు... .నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి.



భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్ట నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది అన్నారు..కాంగ్రెస్ పార్టీ ని పాకిస్తాన్ తో పోల్చడం చాలా బాధాకరం. ఢిల్లీ లో అంబేద్కర్ బొమ్మ తీసివేయడం చాలా దుర్మార్గం. మా నాయకులు గ్రౌండ్ నుండి వచ్చాడు. విద్య, వైద్యం మీద కూడా చాలా ఇంట్రెస్ట్ చూపెటడుతున్నాము. రైతు రుణమాఫి అన్నీ చేస్తున్నాము. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఆస్తులు కూడా బెట్టుకున్నారు. మా సీఎం, డిప్యూటీ సిఎం మంత్రులు ఒక గొప్ప నిబద్ధతో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారు....మమూనూరు విమానాశ్రమం రైతులతో పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి , నేను స్వయంగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి మీకు తగిన న్యాయం చేస్తాం అన్నారు....మా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అందరం కలిసి కట్టుగా పని చేస్తున్నాము అన్నారు ... వరంగల్ సీపీ అంబర్ కిషోర్ జా కి విజప్తి చేస్తున్న మొన్న ఎలక్షన్ కోడ్ ఉన్న కూడా బిజెపి నాయకులు టెంటులు వేసుకొని సంబరాలు జరుపుకున్నారు వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తునన్నారు సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేసి పెట్టుబడిదారులను సకల సౌకర్యాలు కల్పిస్తుడడం తో సౌత్ కొరియా దేశం నుంచి పెట్టుబడి పెట్టేందుకు వస్తున్నారని అన్నారు.

# సుజాతనగర్ మండలంలో బెల్ట్ షాపుల పర్వం

## బ్రాండ్‌లు వైన్ షాపులో దొరకవు... బెల్ట్ షాప్ కి వెళ్లాల్సిందే

**- ఆర్టిఐ ద్వారా బెల్ట్ షాపులు సిండికేట్ సమాచారం అడిగితే బెల్ట్ షాపులకు సిండికేటుకు ఎటువంటి పర్మిషన్ లేవని సమాధానం..- బెల్ట్ మాఫియా కి ఆబ్కారి శాఖ అధికారుల సపోర్ట్.- బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి. టీజేఎంయు జిల్లా అధ్యక్షులు కురుమళ్ళ. శంకర్**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 3 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని,షాపుకు అబ్కారీ శాఖ అనుమ తివ్వగా మద్యం షాపు యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ఊరూరా మినీ వైన్ షాపులను ఓపెన్ చేశారు. ఎనీ టైం ముందు లభించే విధంగా ఏర్పాట్లు చేసేసుకున్నారు. మద్యంషాపులకు ఒక రేటు.. బెల్టాపులకు ఒక రేటు ఫిక్స్ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. బెల్ట్ షాపులు నడపాలంటే ముందుగా వైన్ షాపుతో ఒప్పందం కుదర్చుకున్నాకే వ్యాపారం సాగించాలి లేదంటే అధికారులతో తనిఖీలు చేయిస్తానంటూ ఓ బినామీ వ్యాపారి మద్యం వ్యాపారంలో సిండి "కేటు" మాయాజాలంలో సాకేతపురి మార్క్ చూపిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. మన వ్యాపారానికి సహకరించుకుంటే మీ మీ బెల్ట్ సంగతి అంతే అంటూ బెల్ట్ షాపుల నిర్వాహకులకు యజమాని హిత బోధ చేస్తున్నట్లు పలువురు గొలుసు కట్టు దుకాణదారులు మీడియా ముఖంగా ఆవేదన వెల్లడించారు. కాగా ఆయన కను సన్నల్లోనే మద్యం సిండికేట్ దందా సాగుతుండగా అడ్డుకోవాల్సిన అధికారులు సైతం జి హుజూర్ అంటూ ఆయనకి వత్తాసు పలుకుతూ తనిఖీలు మరసి ఆ సిండికేట్ సాకేతపురి ఇచ్చే నెలవారి మామూళ్లకే అలవాటు పడి ఆయన కనుసన్నల్లోనే అధికారులు పనిచేస్తున్నట్లుగా స్పష్టం అర్ధం అవుతోంది. మండలంలో సాగుతున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై పలు పత్రికలు వరుసగా కథనాలు ప్రచురించడమే కాకుండా అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా ఇప్పటి వరకు షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదంటే విధుల్లో వారి వైఖరి ఏంటో స్పష్టంగా అర్థమవుతుంది.

**ఒప్పందం ఓపెన్ సీక్రెట్ :**

మద్యం వ్యాపారులకు అబ్కారీ అధికారులకు అండర్ స్టాండింగ్ కుదిరిందనే ప్రచారంతో పాటు మండలంలో మద్యం వ్యాపారులకు బెల్ట్ షాపుల నిర్వహకులకు లెక్క కుదిరిందని సమాచారం. మద్యం వ్యాపారం ఎలా చేసినా అడిగేందుకు అధికారులు అడ్డురారని నేను చూసు కుంటానని మద్యం డాన్ "పెద్దన్న" అభయం ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం . తమకు అడ్డు లేనప్పుడు ఎవరేం చేస్తే ఏంటీ అనే విచ్చల విడితనంతో మండలలో మద్యం సిండికేట్ రెచ్చిపోతోంది.

**మద్యం కల్తీ కూడా జరుగుతోందా...?**

మండలంలో మద్యం కల్తీ కూడా జరుగుతోందని కొంత మంది మందు బాబులు ఆరో పిస్తున్నారు. ఎక్కువ ధరలు కలిగిన మద్యం సీసాల్లో నీళ్లతోపాటు చీప్ లిక్కర్ మందును నింపుతూ కల్తీ దందా చేస్తున్నారంటూ పేర్కొంటుండటం గమనార్హం. లిక్కర్ కంపెనీల నుంచి నాణ్యతతో వస్తున్న బాటిళ్లు, అధిక ధరలు కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ చెబుతుండటం గమనార్హం. ఈ సీసాల మూతలను ఒడుపుతో తొలగించి అందులో నుంచి కొంత మద్యాన్ని పక్కనబెట్టి ఆ స్థానంలో తక్కువ ధర ఉన్న చీప్ లిక్కర్ ను మిక్స్ చేస్తున్నారంటూ చెబుతున్నారు. వాసన రాకుండా స్పిరిట్ కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**బెల్ట్ షాపులపై ఆబ్కారి శాఖ మౌనామేలా ..?**




ఆబ్కారి శాఖ కేవలం గుడుంబా పై మాత్రమే దాడులు నిర్వహిస్తారా? పట్టణాలు, పల్లెల నడి బోడ్డులో ఉండి పచ్చని కాపురంలో చిచ్చు పెట్టిటే బెల్ట్ షాపులు మాత్రం కనబడావా? అని పలు ప్రజాసంఘాల నాయకులలు ముక్తకండంతో ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సుజాతనగర్ ఆబ్కారి శాఖ అధికారులు నిద్ర బత్తు వదిలి బెల్ట్ షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.ప మద్యం బెల్ట్ షాపులపై ఎన్నో పత్రికల్లో సైతం వార్తలు వచ్చిన ఆబ్కారి శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై సిండికేట్ కి ప్రత్యక్షంగానే ఆబ్కారి శాఖ అధికారులు మద్దతు తెలుపుతున్నారని పలు అనుమానాలు సైతం ప్రజల్లో నెలకొన్నాయి. ఇప్పటికైనా ఆబ్కారి శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## కోటగిరి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకీగ్రీవంగా ఎన్నిక.



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 3 కోటగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి కే పోజీరామ్ అధ్యక్షతన ఎమ్మార్పీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి వెంకటస్వామి మాజీ జిల్లా అధ్యక్షులు నాగభూషణం ప్రధాన కార్యదర్శి భూమయ్య పాల్గొని కోటగిరి నూతన కార్యవర్గాన్ని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. కోటగిరి మండల అధ్యక్షుడిగా హస్గుల్ శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా కన్నం శ్రీనివాస్ జలయ్య ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి రేణి సాయిలుతో పాటు మరో పదిమందిని ఎన్నుకున్నారు. ఈ కమిటీ సందర్భంగా రాష్ట్ర నాయకులు వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ... నూతనంగా కోటగిరి మండల ఎమ్మార్పీస్ కమిటీ ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులందరికీ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మండలాల్లోని ప్రతి గ్రామాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని కార్యవర్గ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్ నితిన్ రవీందర్ రాజేష్ సంజీవ్ బాలయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్టరీ హత్య కేసును చేధించిన పోలీస్ అధికారులకు నగదు పురస్కారం

## వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 03 ( తెలంగాణ పత్రిక ): హనుమకొండ జిల్లాలో గత రెండు సంవత్సరాలనుండి మిస్టరీగా మిగిలిపోయిన కేసును చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచన పరకాల ఏసిపి సతీష్‌బాబుతో పాటు శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్‌లను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందిస్తూ నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్దురాలి హత్యకేసులో నిందితులు పట్టుకొవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించకపోవడంతో పాటు పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచిపోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ అప్పంగించడం జరిగింది. దీనితో పరకాల ఏసిపి పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైంది శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు




బంగారు అభరణాల కోసంచెందిన ఇంటి రాజిరెడ్డి హత్య గురైన వృద్దురాలిని తీసుకవెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణం గా హత్య చేసినట్లుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తులో బయటపడడంతో వృద్దురాలని హత్య చేసిన రాజిరెడ్డిని గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్ తరలించారు. ఎంతో కాలంగా పెండిరగ్‌లో వుంది పోలీసులకు ఓ సవాలుగా నిలిచిన ఈహత్యకేసును ఛేదించడంలో ప్రతిభ కబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ నగదు పురస్కారాలను అందజేసారు. ఈ కార్యక్రమములో డిసిపి రవీందర్ పాల్గోన్నారు.

## బొగ్గు గని కార్మికులకు న్యాయ చైతన్య కార్యక్రమం ప్రారంభించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

కొత్తగూడెం ఆర్ సి మార్చి 3 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం లో.ఉన్న పి వి కే-5 బొగ్గు గనినీ సందర్శించారు. అనంతరం బొగ్గు కొన్ని కార్మికులతో న్యాయ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఉన్న హక్కులు, చట్టాల పట్ల అవగాహన కల్పించారు. వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న బొగ్గు గని కార్మికులను న్యాయమూర్తి అభినందించారు. గని లోకి దిగి పని స్థలాలను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి, రక్షణ చర్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, బి రవీందర్,ఏజెంట్ పివికే 5 మైన్,, డాక్టర్ డాక్టర్ ఎం వి ఎన్ శ్యాంప్రసాద్, అండర్ మేనేజర్ శ్రావణ్,,



ఎస్కే సలీం అడిషనల్ మేనేజర్,, శ్రీనివాస్ పిట్ ఇంజనీర్ వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్,హుమాయున్ ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ, సీతారాం ఐఎన్టియుసి నాయకులు, వి కృష్ణవేణి,కె అనుపమ మైనింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య- మండలాల్లో ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష**



హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 03 ( తెలంగాణ పత్రిక ):హనుమకొండ: ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయ తీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాల ని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరియల్ ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాల న్నారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 16 ఫిర్యాదులు స్వీకరణ



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..సిరిసిల్ల, మార్చి 3,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

## - విద్యార్థులు సకాలంలో హజరు కావాలి- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) మార్చి 3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు 3793 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారుల కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం బీసీ సేన కదలిక షాద్ నగర్‌లో మహిళల కమిటీ ఏర్పాటు

## అధ్యక్షురాలిగా బాస వరలక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక



తెలంగాణ పత్రిక /షాద్ నగర్ మహిళలను రాజకీయంగా ప్రోత్సహించే లక్ష్యంతో బీసీ సేన మహిళా కమిటీ,షాద్ నగర్ నియోజకవర్గంలో బీసీ సేన మహిళా కమిటీని బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షులు చంద్ర శేఖరప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షురాలిగా బాస వరలక్ష్మి ని నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ విచ్చేసి, మహిళా సాధికారతపై మరియు బీసీ వర్గాల అభివృద్ధిపై తమ కట్టుబాటును ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షురాలు మాట్లాడుతూ, “బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా, మహిళలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ముందుకు సాగేందుకు మా బీసీ సేన శక్తివంతంగా పనిచేస్తుంది. షాద్ నగర్ నియోజకవర్గంలో మహిళా కమిటీ ఏర్పాటు కావడం ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది మహిళా శక్తికి నూతన దిశను అందిస్తుంది” అని పేర్కొన్నారు.అలాగే, బీసీ రిజర్వేషన్లు, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం మరింత బలమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. “బీసీ సేన ఎల్లప్పుడూ న్యాయ పోరాటాల్లో ముందుంటుంది. మహిళల హక్కుల కోసం నిరంతరం పని చేస్తుంది” అని తెలిపారు.బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, షాద్ నగర్ కన్వీనర్ సత్యం, టౌన్ అధ్యక్షులు తంగేడు పల్లి శంకర్, కోశాధికారి చందులాల్, ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ, పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ తదితర బీసీ సేన నాయకులు పాల్గొన్నారు

# 3లక్షల సొంత నిధులతో కాల్వ మరమ్మతులు చేపట్టిన మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 3. యాదాద్రి భువన గిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని భీమలింగం కత్వ నుండి ప్రొద్దుటూరు,ఎదుల్లగూడెం,నాతాళ్ల గూడెం,అక్కంపల్లి, వలిగొండ,మల్లేపల్లి, వెల్వర్తి,ఏం తుర్కపల్లి,ముద్దాపురం గ్రామాల మీదుగా చివరి ఆయకట్టు భూముల వరకు నీళ్లు రాకవరి వంటలు ఎండిపోతున్నాయని, మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సొంతంగా 3 లక్షల నిధులు వేచించానని అలాగే ఇక్కడ ఉన్న రైతుల సహకారంతో హిటాచితో కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును మొక్కలను పూడికను తొలగిస్తున్నామని పేర్కొన్నారు ముద్దాపురం పరిసర ప్రాంత రైతులకు సాగు నీళ్లు రాకపోవడంతో సుమారుగా 1000 ఎకరాలు చివరి దశలో వరి పంట ఎండిపోతుండడంతో, రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు,ప్రస్తుతం ఎండల తీవ్రత కూడా పెరగడంతో నీటి తడులు చాలడం లేదని ఎకరాకు రూ 20వేల వరకు పెట్టుబడి పెట్టామని పంట దక్కే పరిస్థి తి కనిపించడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు సంబంధిత అధికారులు రైతులకు న్యాయం చేయాలని ఆయన వెంట పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి ఎర్ర బుచ్చిరెడ్డి సోలిపురం లింగారెడ్డి ఎర్ర లింగారెడ్డి కొత్త వెంకటేశం ఎడ్ల జాన్ రెడ్డి సత్తిరెడ్డి రఘుపాల్ రెడ్డి దుర్గ యాదిమల్లు రైతులు ఉన్నారు.

# అధికారంలో ఉన్న విషయం మర్చిపోయావా రేవంత్ రెడ్డి తెలంగాణకు సిఎం నువ్వా హరీష్‌రావా: రేవంత్ రెడ్డి

## - ఎస్ఎల్బీసీలో సహాయక చర్యలు చేతగాక మాజీ మంత్రిపై విమర్శలా- ఎస్ఎల్బీసీ ఘటన జరిగి ఇన్ని రోజులైనా ఒక్కసారైనా స్పందించవా రేవంత్ రెడ్డి- కాముని ఉమేష్ చంద్ర సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు- జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



చిన్నకోడూరు, మార్చి 03, (తెలంగాణ పత్రిక): ఎస్ఎల్బిసి కూలిపోయి కూలీలు అందులో ఇరుక్కున్నా ఏనాడు స్పందించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ పైన బదనాం రాకుండా ఉండడానికి మాజీమంత్రి హరీష్ రావును నిందించడం సరికాదని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో సామల అవినాష్, కొత్త శంకర్ లతో కలసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి 15 నెలలు గడుస్తున్నా రేవంత్ రెడ్డి రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఎస్ఎల్బీసీ కూలిపోయి ఇన్ని రోజులు గడుస్తున్నా ఏ ఒక్కనాడు కూడా స్పందించని రేవంత్ రెడ్డి ఎస్ఎల్బీసీ ఘటనకంటే ఎన్నికలకే ప్రాధాన్యమిచ్చిన రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుపై అక్కసు వెళ్ళబోసుకోవడం సరికాదని, ఇది నీ ద్వందనీతికి నిదర్శనమని, చౌకబారు ప్రకటనలు మాని పాలన మీద దృష్టి పెట్టి ఎస్ఎల్బీసీ ఘటనపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, హరీష్ రావుపైన చౌకబారు ప్రకటన చేయడము విమర్శించడం సరికాదని వారు ఎద్దేవా చేశారు. ఎస్ఎల్బీసీ కూలిపోయి రోజులు గడిచిపోతున్న ఇప్పటి వరకు సహాయక చర్యలు చేపట్టడంలో విఫలమైన నువ్వు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని ఏమాత్రం మానవత్వం ఉన్న ఎస్ఎల్బీసీ ఘటనకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





తెలంగాణ పత్రిక మార్చి 3 మెదక్ జిల్లా ప్రతినిధి : సోమవారం క్షేత్ర స్థాయి పర్యటనలో మెదక్ మాచారం ,రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే ఎం.ఎన్.కెనాల్ కాలువను మరియు దానికి సంబంధించిన పిల్లకాలుల ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు. ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్-చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందనిచెప్పారు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న బహుళ జాతి కంపెనీ చేత మోసపోయా...

## - రైతులకు న్యాయం చేయాలని వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేసిన కమ్మరిగూడెం రైతులు..మోసపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) మార్చి. 3:బహుళ జాతి కంపెనీ మొక్కజొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని కమ్మరిగూడెం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం వ్యవసాయ అధికారి జాడి ప్రియాంకకు రైతులు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ. ఎకరాకు 4 టన్నులు వస్తుందని మాయ మాటలు చెప్పి బహుళ జాతి మొక్కజొన్న విత్తనాలైనా సింగెంటా కంపెనీ వెంకటాపురం డీలర్స్ మాతో పంట సాగు సాగు చేర్పించడం జరిగిందని, ఒక ఎకరానికి రెండు టన్నుల దిగుబడి కూడా రాలేదని, పండించిన పంట కూలీలకు మాత్రమే సరిపోతుందని వాపోయారు,ఇంకా పెటిలైజర్ షాపులకు ప్రతి ఎకరానికి 50వేల రూపాయలు అప్పు పడతామని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ఇలా అప్పుల పాలైతే సావె చరమాని అన్నారు.ప్రభుత్వం స్పందించి నష్ట పోయినా ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మరిగూడెం రైతులు పూనెం శ్రీను,విజయ్,రవి,ప్రసాద్ , సొయం నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుంది మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





తెలంగాణ పత్రిక మార్చి 3 మెదక్ జిల్లా ప్రతినిధి : విద్యాశాఖ ఆధ్వర్యంలో. జిల్లాలో పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ . సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బెంగళూరు బృందంతో కలెక్టర్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో బెంగళూరు బృందం పర్యటించి ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ లో సమస్యలను నివృత్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంగ్లీష్ ,తెలుగు సబ్జెక్టులలో నెలకొన్న సమస్యల గురించి కలెక్టర్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందానికి వివరించగా సమస్యలను నివృత్తి చేసి చర్యలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందం సభ్యులు అనంతి ఆకాష్, ప్రీతితదితరులు పాల్గొన్నారు

# నడిగట్టు కళావతి మరణం కుటుంబానికి తీరని నష్టం



భద్రాద్రి కొత్తగూడెం 03 మార్చ్ క్రైమ్ న్యూస్ ( తెలంగాణ పత్రిక) విద్యా నగర్ పంచాయతీ చుంచుపల్లి మండలం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం నివాసి అయిన నడిగొట్టు కళావతి w/0 లేట్ లక్ష్మీనారాయణ వయస్సు 45 ఈమె అంగన్వాడి ఆయగా పనిచేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైనది మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో మరణించడం జరిగింది ఈ మరణం ప్రభుత్వ హత్యగా నమోదు చేయాల్సిన అవసరం ఉన్నదని ఎందుకనగా సంబంధిత ప్రభుత్వ హాస్పిటల్లో సరియైన వైద్యం అందుబాటులో లేక ప్రభుత్వ వైద్యం పూర్తిగా ప్రజలకు అందని ద్రాక్ష లాగా దాపురించిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెల్ల శంకర్ పేర్కొన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో పేదలు అనారోగ్యానికి గురైతే చావు ఒక్కటే మార్గం, అనే ప్రభుత్వ%శీ% అనుసరిస్తున్న వైద్య విధానాలు చెప్పకనే చెప్పినట్టుగా ఉన్నాయి అట్టి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఆమె దశదినకర్మలలో పాల్గొన్న నాయకులు ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల సదానందం పట్టణ గౌరవ అధ్యక్షులు కురిమెళ్ళ దుర్గయ్య వెంకటయ్య కుటుంబ సభ్యులు నడిగడ్డ శివ నడిగొట్టు మల్లేష్ నడిగోట్టు శంకర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు...




నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 03 (తెలంగాణ పత్రిక): పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై సోమవారం కేసు నమోదు చేసినట్టు లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం నాడు అనగా తేదీ 02.03.2025 రాత్రి 11:30 సమయంలో మండలంలోని రాజూరా గ్రామంలో ముకేశ్ అనే వ్యక్తి మద్యం తాగి న్యూసెన్స్ చేస్తున్నాడని భోజన్న అనే వ్యక్తి డయల్ 100 ద్వారా లోకేశ్వరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న స్టేషన్ సిబ్బంది రాజ్ కుమార్ మరియు నీలేష్ రాజురా గ్రామానికి వెళ్లి గొడవ చేస్తున్న ముఖేష్ ను సముదాయించే ప్రయత్నం చేస్తుండగా, ముఖేష్ చిన్నాన్న కొడుకు అయినటువంటి నమోళ్ళ ఎల్లప్ప అనే వ్యక్తి మీరు మా ఇంటికి ఎలా వస్తారని పోలీసులతో గొడవపడి వారి యొక్క విధులకు ఆటంకం కలిగించడం జరిగింది. ఇట్టి విషయమై కానిస్టేబుల్ నీలేశ్ యొక్క ఫిర్యాదు మేరకు ఎల్లప్ప అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. అంకితబావంతో రాత్రనకా, పగలనకా విధులు నిర్వహిస్తున్నటువంటి పోలీసుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా మరియు విధులకు ఆటంకం కలిగించినా అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై అశోక్ హెచ్చరించారు.

## కార్మిక కుటుంబానికి రాణే మైత్రి అసోసియేషన్ ఆర్థిక సహాయం



గజ్వేల్ రూరల్, మార్చి 03, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం రిమ్మనగూడ గ్రామానికి చెందిన మల్కగళ్ళ శివకుమార్ ప్రైవేట్ పరిశ్రమలో రోజువారి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవారు. అతనికి భార్య ఊర్మిళ, ముగ్గురు కూతుర్లు ఇద్దరు కవలలు దివ్య, దీపిక మరో కూతురు అక్షయ ఉన్నారు ఆకస్మికంగా అనారోగ్యానికి గురి కావడంతో తెలిసిన వివిధ హాస్పిటల్ లో తిరిగి చూపించగా చివరికి అతనికి నయంకాని మహమ్మారి క్యాన్సర్ ఉన్నదని డాక్టర్లు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం వీధిన పడింది. అప్పటికే అక్కడ ఇక్కడ అప్పులు తెచ్చి అతని వైద్యం కోసం ఖర్చు చేసి ఉన్నారు. పిల్లల చదువుల ఖర్చు, కుటుంబ పోషణ భారంగా మారిన విషయం తెలుసుకొని రాణే మైత్రి అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల చిరు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతవాదులు, ప్రభుత్వము ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని వారి పిల్లల చదువులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాణే మైత్రి అసోసియేషన్ సభ్యులు బండ్ల స్వామి, కాల్వ రవికుమార్, ఆర్ శ్రీనివాసరావు, ఎస్ వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి



కుకునూరుపల్లి, మార్చి03,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలంలో పలు గ్రామాల్లో సీసీ రోడ్లకు సోమవారం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి శంకుస్థాపన చేశారు. మండలంలోని లకుడారం, మాత్ పల్లి, మెదినిపూర్ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూం రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కందూరి ఐలయ్య, మిట్టపల్లి ఋషి, రాజలింగం, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, మల్లేశం, కిష్టా రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్, రాగం వెంకటేష్, కోల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ తూమ్ మహేందర్, కొంతం కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న బాల్య మిత్రులు



కుకునూరుపల్లి, మార్చి 03,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన బుర్ర రామాంజనేయులు అనే వ్యక్తి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన రామంజనేయులు మృతి చెందడం కుటుంబ సభ్యులకు తీవ్ర దిగ్భ్రాంతిని మిగిల్చింది. అంత్యక్రియలకు హాజరైన మృతుని చిన్ననాటి మిత్రులు బాధితుని చిన్న పిల్లల్ని చూసి చలించిపోయారు. ఎలాగైనా ఆ కుంటుంబానికి ఆసరాగా నిలబడాలనే ఉద్దేశ్యంతో అందరు ఏకమై ఆ కుంటుంబానికి 54000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, అతని భార్య, పిల్లలకు ఆ డబ్బును అందించి, మిత్రుని పట్ల తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం కోల రవీందర్, మల్లేశం, కర్ణాకర్, ఈశ్వర్, వీరేషలింగం, కొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు చేతి రుమాళ్లు పంపిణీ

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 3:కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలవదని, కష్టడని సంపాదించేది రూపాయి అయినా దానికి విలువ, గౌరవం ఉంటాయని బీఆర్ఎస్ నేత, మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ అన్నారు. కార్మికులు, కర్షకులు కష్టపడి, కలిసి చేసే పని ఎంతో తృప్తి ఇస్తుందన్నారు. వేసవి కాలం మొదలైన నేపథ్యంలో గ్రామంలోని హమాలీ కార్మికులకు సోమవారం చేతి రుమాళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొన్నం అనీల్ గౌడ్ మాట్లాడుతూ మార్చి మాసంలోనే ఎండాలు విపరీతంగా ఉన్నాయని గ్రామంలో ఉండే హమాలీ కార్మికులు కష్టాన్ని నమ్ముకుని నిత్యం ఎండలోనే కష్టపడుతారు, దాన్ని దృష్టిలో పెట్టుకుని కార్మికులందికి హై క్వాలీటీ కాటన్ చేతి రుమాళ్లు పంపిణీ చేశానని తెలిపారు. కండువాలు అందించిన పొన్నం అనీల్ గౌడ్ కు హమాలీ కార్మికులందరూ కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, సానగొండ నరసింహస్వామి, నాంపల్లి శంకర్,దుర్గం జంపయ్య, కొలకాని రాజయ్య, పెద్ద చంద్రయ్య, బీనపల్లి సంపత్, కొలిపాక శ్రీనివాస్, నాంపల్లి పర్శరాములు, కొలిపాక మధు, మానుపాటి లక్ష్మయ్య, నాంపల్లి శంకర్, బీనపల్లి బాలయ్య తో గ్రామానికి చెందిన హమాలీ కార్మికులు పాల్గొన్నారు.




### వ్యవసాయ సహాయ

# సంచాలకులకు వినతిపత్రం..

**- విచారణ పారదర్శకంగా చేయాలని కోరిన ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ..- కంపెనీల ఆర్గనైజర్ల పైన పీడీ యాక్ట్ పెట్టాలని డిమాండ్..- రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని ప్రజలను మోసం చేయడం పైన ఆగ్రహం వ్యక్తం చేసిన నాయకులు..- ఆర్గనైజర్లకు సంబందించిన ఎరువుల దుకాణాలను సీజ్ చేయాలి..- నష్టపరిహారం ఇవ్వకపోతే పోరుబాట పడతాం..**

(తెలంగాణ పత్రిక )నూగూర్ వెంకటాపురం,మార్చి 3 వ్యవసాయ శాఖా పనితీరు సరిగాలేదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆరోపించారు. సోమవారం వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ ని నాయకులు కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, పూనెం సాయి వెంకటాపురం మండల కేంద్రం లోని వ్యవసాయ కార్యాలయం లో కలిశారు. మొక్కజొన్న కంపెనీల పేరుతో ఆర్గనైజర్లు రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని రైతులను కోట్ల రూపాయలకు ముంచేసారని అవినాష్ వర్మ కి తెలిపారు. బాండ్ మొక్కజొన్న వ్యవసాయం అని చెప్పి రైతులకు కంపెనీ అగ్రిమెంట్స్ ఏమి ఇవ్వలేదనని అన్నారు. ఎకరానికి మూడు నుండి ఐదు టన్నులు దిగుబడి వస్తుందని నమ్మబలికి నట్లు వివరించారు. పంట దిగుబడి రాకపోతే కంపెనీ నుండి నష్టపరిహారం ఇప్పిస్తానని రైతులకు తెలిపినట్టు వ్యవసాయ అధికారికి తెలియజేసారు. గత పదిహేను రోజుల నుండి రైతులు ఆందోళన చేస్తూ ఉంటే కంపెనీ ఆర్గనైజర్లు రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వలేదన్నారు. సింజెంట, హైటెక్, మోన్సెంట, సీపీ వంటి విదేశీ విత్తన కంపెనీల ఆర్గనైజర్ల పైన ఇంతవరకు ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ ని నాయకులు నిలదీశారు. ఆర్గనైజర్ల ఎరువుల దుకాణాలను తక్షణమే మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి లక్ష యాభై వేలు, ప్రతి



ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయలు కౌలు కంపెనీ నుండి అందేలా చూడాలని వినతిపత్రం లో పేర్కొన్నట్టు తెలిపారు. రైతులు కంపెనీ మేనేజర్ల తో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. విచారణ పారదర్శకంగా జరిపించాలని కోరినారు. రైతులకు న్యాయం చేయకపోతే పోరుబాట పడతామని హెచ్చరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న రైతుల పైన రాజకీయ పార్టీల వైఖరి ఏమిటని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసే ఆర్గనైజర్లను పార్టీల నుండి బహిస్కరించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు.

## అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ నాగేష్



తెలంగాణ పత్రిక మార్చి 3 మెదక్ జిల్లా ప్రతినిధిప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీ ప్రాంతాలలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ లను క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బృందాలు పరిశీలించి, ఎటువంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. నీటిపారుదల శాఖ ఎఫ్ టి ఎల్, రెవెన్యూ ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాల మొదలైన వాటిని తనిఖీ చేయాలి, డాక్యుమెంటేషన్ తయారీ పరంగా మున్సిపల్ పంచాయతీ సిబ్బంది తనిఖీ చేయాలి. ఉమ్మడి సర్వే బృందం దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారం ఇచ్చి, వివరాలు మరియు వాస్తవాలను తెలుసుకోవడానికి మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.డిఆర్ఓ భుజంగరావు,మెదక్ ఆర్డిఓ రమాదేవి, డిపిఓయాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు ఎంపీఈవోమరియు సంబంధిత సిబ్బంది ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

### దివ్యాంగులకు యూడీఐడీ

# జారీకి అన్ని ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల, మార్చి 03,(తెలంగాణ పత్రిక)ప్రతి దివ్యాంగుడికి యూడీఐడీ జారీకి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ (యూడీఐడీ)పై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్, వారి పూర్తి వివరాలు జనరేట్ పోర్టల్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. దృష్టి, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి, అంగవైకల్యం, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి (యూడీఐడీ) కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నూతనంగా కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడీఐడీ జనరేట్ చేస్తారని వివరించారు.జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులు, పంచాయతీ కార్యదర్శుకు, విఓఏలు , సీసీలు, ఎంపీడీవోలు,ఏడిఎంలకు యూడీఐడీ దరఖాస్తుల నమోదు పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ ప్రక్రియ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా



చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. నూతనంగా యూడీఐడీ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడీఐడీ కార్డు జనరేట్ చేయాలని తెలిపారు.సమావేశంలో డి.ఆర్.డి.ఓ.శేషాద్రి, డి.డబ్ల్యూ.ఓ.లక్ష్మీరాజం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల సూపరిండెంట్ లక్ష్మీనారాయణ, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

### జీతాలు ఇవ్వండి మహా ప్రభో....

# గంభీరావుపేట సఫాయి కార్మికుల ఆవేదన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 3 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సపాయి సిబ్బందికి మూడు నెలల జీతాలు రాక నానా ఇబ్బందులకు గురవుతున్నమని సోమవారం రోజున నిరసన వ్యక్తం చేశారు పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ జీతాలు ఇవ్వండి మహాప్రబో అంటూ గ్రామ కార్యదర్శిని వేడుకుంటున్నారు కార్మికులు మాట్లాడుతూ ఇల్లు గడవడమే కష్టంగా మారిందని, ఈవోను ఎప్పుడు అడిగినా మా సఫాయి కార్మికుల యొక్క లెటర్ చూసుకుంటూ పది రోజులలో పడతాయని చెబుతూ మూడు నెలల నుండి ఆఫీస్ చుట్టు తిరిగిన జీతాలు మాత్రం ఇవ్వడం లేదని సఫాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు ఈవో సిబ్బందిని ఇష్టానుసారంగా తిడుతూ చేస్తే చేయండి లేకపోతే పనిమాయని బెదిరింపులకు గురి చేస్తున్నారని పారిశుద్ధ కార్మికులు తెలుపుతూ మూడు రోజుల క్రితం ఎమ్మెల్సీ ఎలకలలో భాగంగా కలెక్టర్ వచ్చినప్పుడు మా యొక్క సమస్యలను కలెక్టర్ కు విన్నవించడాన్ని చూసిన ఈవో మాపై ఇష్టం వచ్చినట్లు దూషిస్తూ మీరు పని మానేయండి మీరు కలెక్టర్ కు ఎందుకు చెప్పారు అంటూ మమ్మల్ని బెదిరిస్తున్నాడని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు రెండు మూడు రోజులలో జీతాలు ఇవ్వకపోతే సమ్మె చేస్తామని పారిశుద్ధ కార్మికులు హెచ్చరించారు

## బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 3.కోటగిరి మండలంలోని యాద్గర్ పూర్ గ్రామంలోని ఎత్తోండ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఫారూఖ్ , ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ పార్టీ క్యాలండర్లు, డైరీలను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాజీ ఎంపిటిసి సయ్యద్ ఫారూఖ్. మాట్లాడుతూ.....రాబోయే రోజులో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో వస్తుందని ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, సమీర్ యాద్గార్ పూర్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సయ్యద్, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ తిప్పయ్య, కిష్టయ్య ,అసిఫ్ ఖాన్ ,దండు సాయిలు అఖిల్ ,అశోక్ దోమల ఏడికి ఆంజనేయులు ,అనిల్ టాక్లి, సొంపూర్ సాయినాథ్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో మహిళా ఉద్యోగులు అందరూ పాల్గొనాలి:జిల్లా సంక్షేమాధికారి శిరీష



ఏటూరునాగారం(ములుగు) మార్చి3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఈ నెల అనగా మార్చి 8 వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో మన జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5 %డ% 6 వ తేదీల్లో ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 05.00 గం. ల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి శిరీష తెలిపారు. జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్ మరియు ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఇట్టి క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆచార్య మద్దెల శివ కుమార్ ను పరామర్శించిన.కాంగ్రెస్ పార్టీ నాయకులు. కొప్పుల రమేష్. మరియు. పసుపులేటివీరబాబు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 3 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, చుంచుపల్లి మండలం నందు సారయ్య కాలనీలో, నివాసంఉంటున్న, ఆచార్య మద్దెల శివకుమార్ ని పరామర్శించిన, వారి సతీమణి, మద్దెల ఎస్తేరు రాణి అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, కొప్పుల రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ, పసుపులేటి వీరబాబు, పరామర్శించినారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారు ఆ దేవాది దేవుని సన్నిధికి చేరుకున్నారని, నమ్ముతూ ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు,

## బీజేపీ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్ నగర్ బీజేపీ యువ నాయకులు ప్రశాంత్

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో కరీంనగర్‌లో బీజేపీ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం లభించింది. దేశం మరియు రాష్ట్ర రాజకీయాలపై ఆయన అందించిన విలువైన మార్గదర్శకానికి మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. బండి సంజయ్ మద్దతు మాకు ప్రేరణగా నిలిచింది మరియు భవిష్యత్తులో మరింత దృఢంగా ముందుకు సాగేందుకు,ప్రోత్సాహాన్నిస్తుంది. ఆయన సూచనలు, పార్టీ బలోపేతంపై సూచించిన దిశానిర్దేశం మాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి.ఈ సందర్భంగా, పార్టీ బలోపేతం, బీజేపీ ఆవేశాలు, రాబోయే రాజకీయ దిశపై ఆయనతో మేము సుదీర్ఘంగా చర్చించాము. యువతలో జాతీయ భావజాలాన్ని పెంపొందించేందుకు చేస్తున్న ఆయన కృషికి మేము మద్దతు ప్రకటిస్తున్నాము.



# అనుమానాస్పద స్థితిలో యువతి మృతి..!

- శరీరం, కంటి, మెడ భాగాల్లో తీవ్రమైన గాయాలు
-హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న సంధ్య
-పార్సిగుట్ట కమాన్ వద్ద ఘటన
-బాబు నగర్ తండాలో అలుముకున్న విషాద ఛాయలు
-హత్యా... ! ఆత్మహత్యనా..?
-పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



పాలకుర్తి/హైదరాబాద్,మార్చి03(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామ శివారు ఎల్లమ్మ గడ్డ తండా సమీపంలో బాబు నగర్ తండాకు చెందిన సునావత్ సంధ్య ఉదయం అనుమానస్పద స్థితిలో చనిపోయింది. తండాకు చెందిన సునావత్ చలపతికి ముగ్గురు కూతుర్లు చిన్న కూతురు సంధ్య (22) హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పటల్లో నర్సుగా పని చేస్తూ తన తల్లిదండ్రులను పోషిస్తుంది. సికింద్రాబాద్ లోని పార్సిగుట్ట కమాన్ దగ్గరలో ఒక రూమ్ లో అద్దెకు ఉంటుంది. సోమవారం ఉదయం శరీరం, కంటి, మెడ భాగంలో గాయాలతో అనుమానాస్పద స్థితిలో చనిపోయి కనిపించింది. సంధ్య మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న తండావాసులు కన్నీరు మున్నీరవుతున్నారు. సంధ్య అనుమానాస్పద మృతిపై హత్యనా..! లేక ఆత్మహత్యనా..?పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతు భరోసాను వెంటనే అందించాలనీ డిమాండ్

**- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి,వర్కట్పల్లి గ్రామం.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 3. మీడియాతో మాట్లాడుతూపెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు రెండు విడతల్లో ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా,ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి అన్నారు. సోమవారం వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పెల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఎకరానికి రూ.12 వేలు మాత్రమే రెండు విడతల్లో ఇస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ప్రకటించిందని అన్నారు. ఈ మేరకు రైతు భరోసాను గత జనవరి 26 తేదీన మొదటి విడత డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిందన్నారు. జనవరి 26వ తేదీ దాటి మార్చి మూడో తేదీ వచ్చినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. పెట్టుబడి సహాయం కింద అందించే ఈ డబ్బులు అందక ఎంతో మంది నిరుపేద రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన చెన్నూరు చిన్నారులు పెద్ది హర్షిణి,ఉజ్వల్





పాలకుర్తి/హైదరాబాద్ మార్చి 03(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పెద్ది లక్ష్మణ్– గౌతమిల కుమార్తె పెద్ది హర్షిణి, కుమారుడు పెద్ది ఉజ్వల్ కరాటే విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. తమిళనాడు రాజధాని చెన్నై లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నిర్వహించింది. అందులో పాల్గొని తమ ప్రతిభతో గోల్డ్ మెడల్స్,సర్టిఫికెట్స్ సంపాదించారు.ఈ చిన్నారులు హైదరాబాద్ బోడుప్పల్ లో ఓ ప్రైవేట్ స్కూల్లో చదువు తున్నారు.బోడుప్పల్ షోటో కాన్ కరాటే క్లబ్ స్థానిక కరాటే మాస్టర్ నవీన్ కుమార్, లావణ్య, క్లబ్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, బోధి వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్ అందజేశారు. అంతకుముందు విద్యార్థులతో ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక కరాటే మాస్టర్ నవీన్ మాట్లాడుతూ బోడుప్పల్ విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించడానికి ముఖ్యంగా తల్లిదండ్రుల సహాయ సహకారాలు అని అన్నారు.అలాగే చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు చదువుతోపాటు కరాటే లో కూడా రానిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు.కుటుంబ సభ్యుల మరియు స్నేహితుల సహకారంతో పిల్లలు ఈ ఘనత సాధించారన్నారు.గిన్నిస్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులను కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు అభినందించారు.చిన్నారుల తండ్రి లక్ష్మణ్ కూడా టీవీ, సినిమా రంగంలో ఆర్టిస్టుగా రాణిస్తూ తమ పిల్లలను కరాటే విభాగంలో ప్రోత్సహిస్తున్నందుకు గ్రామ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం మార్చి 03 (తెలంగాణ పత్రిక) దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామ శివారులో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో శ్రీ దాసాంజనేయ ఆలయ పూజారి ఆరుట్ల రాజ గోపాలాచార్యులు గాయాలు పాలయ్యారుభద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స జరుతుంటగా మరణించారు. వారి భౌతికకాయాన్ని ఏరియా ఆసుపత్రి పోస్టుమార్టం రూమ్ నందు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సందర్శించి, ప్రమాదం జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఆర్అండ్ బీ ఈఈకి టీఎన్జీవో నేతల సన్మానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-03జిల్లా రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఎం.శ్రీమన్నారాయణ నియమితులయ్యారు. ఆర్అండ్ బీ డీఈఈగా పనిచేసిన ఆయనకు ఈఈగా పదోన్నతి లభించింది తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో ఈఈగా పదోన్నతి పొందిన శ్రీమన్నారాయణను సన్మానించారు. ఆర్ అండ్ బీ ఈఈ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీఎన్జీఓల నాయకులు శేఖర్, నారాయణ రెడ్డి, శ్రీనివాస్, జాకిర్, జాఫర్, ప్రకాష్ పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే అందించాలి

**- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంగం గ్రామం**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 3.మీడియాతో మాట్లాడుతూపెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు రెండు విడతల్లో ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా,ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ అన్నారు. సోమవారం వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఎకరానికి రూ.12 వేలు మాత్రమే రెండు విడతల్లో ఇస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ప్రకటించిందని అన్నారు. ఈ మేరకు రైతు భరోసాను గత జనవరి 26 తేదీన మొదటి విడత డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిందన్నారు. జనవరి 26వ తేదీ దాటి మార్చి మూడో తేదీ వచ్చినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. పెట్టుబడి సహాయం కింద అందించే ఈ డబ్బులు అందక ఎంతో మంది నిరుపేద రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ టౌన్, తెలంగాణ పత్రిక, మార్చి, 3. వేములవాడ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ కల్యాణకట్టలో తల నీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని తరించారు. కోడెమొక్కుల క్యూలైన్‌లో సుమారు రెండు గంటలపాటు నిరీక్షించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు.

# పాలకుర్తి ప్రాంత నిరుద్యోగుల కోసం రాజేష్ నాయిక్ గట్టి కౌంటర్....

**- గోడపై రాతలు వట్టి మాటలేనా...?**



పాలకుర్తి మార్చి 03(తెలంగాణ పత్రిక)పాలకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు నెలకు ?4000 నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చి, చివరికి మాట తప్పిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి, నియోజకవర్గ ఇంచార్జి జన్సి రెడ్డికి గట్టి కౌంటర్ ఇచ్చిన రాజేష్ నాయిక్.ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి మోసం చేసిన అధికార పార్టీ నాయకత్వంపై విమర్శలు గుప్పించిన ఆయన, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకోవడం తగదని హెచ్చరించారు. పాలకుర్తి ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడతానని స్పష్టం చేశారు.

# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో మండల కార్యవర్గం

వేములవాడ రూరల్, తెలంగాణ పత్రిక, మార్చి, 3.వేములవాడ రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.కార్యవర్గ సభ్యులుగా మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్ కుమార్ నాగయపల్లి-పోశెట్టిపల్లి. మండల ఉపాధ్యక్షులు .1.పల్లికొండ నారాయణ హన్మాజీపేట్,2.దానె తిరుపతి అచ్చన్నపల్లి,3.మల్యాల రాజు గౌడ్ చెక్కపల్లి మండల కార్యదర్శిలు.1.గుమ్మడి శ్రీనివాస్ మర్రిపల్లి,2.చిందం కుమార్ ఫాజుల్ నగర్,3.గుంటి వంశీకృష్ణ నమిలి గుండపల్లి. మండల కార్యవర్గ సభ్యులు. 1.గుండెల్లి వేణు మల్లారం,2.గోగోజు అరుణ్ కుమార్ ఫాజుల్ నగర్, 3.మూడారపు మహేందర్ నూకలమర్రి 4.బుర్ర వినోద్ లింగంపల్లి,5.కట్టా శ్రీధర్ చెక్కపల్లి.మండల్ సోషల్ మీడియా ఇన్చార్జ్. పెద్దపల్లి మనోజ్ హన్మాజీపేట్ గార్లను నియమించినట్లు తెలిపారు ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పక పాటించి ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు

# అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-03నిజామాబాద్ జిల్లాలోనివర్ని మండలం కేంద్రంలో నీ సత్యనారాయణపురంలో ప్రార్థనామందిరం పేరుతో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని నిలిపివేయాలని హిందూ సంఘల ఐక్యవేదిక ప్రతినిధులు కోరారు. సోమవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైకోర్టు ఆర్డర్ ను కూడా ఖాతరు చేయకుండా నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఇప్పటికే వర్ని ఎంపీడీవో కార్యాలయంలో హైకోర్టు ఉత్తర్వులను అందజేసినా పట్టించుకోవట్లేదన్నారు. ప్రతినిధులు ప్రసాద్ పటేల్, స్వామి, రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# 9న పద్మశాలి మహాసభలను విజయవంతం చేయండి



తెలంగాణ పత్రిక మార్చి 3 దండేపల్లి హైదరాబాద్ లో మార్చి 9న నిర్వహించే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను పద్మశాలి సోదరులు విజయవంతం చేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం కోరారు. మహాసభలను విజయవంతం చేయడం కోసం దండేపల్లి లోని పద్మశాలి సోదరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దండేపల్లి లో మాట్లాడుతూ హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి లో నిర్వహించే ఈ సభలకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన అఖిలభారత పద్మశాలి సంఘంనాయకులు హాజరవుతారని తెలిపారు. పద్మశాలీల ఐక్యత కోసం నిర్వహించే ఈ సభలకు గ్రామాల నుండి అధిక సంఖ్యలో పద్మశాలి సోదరులు హాజరై సభలను విజయవంతం చేయాలని కోరారు. దండేపల్లి మండలానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పద్మశాలి కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని హాలో పద్మశాలి చలో మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు వడ్డేపల్లి దేవయ్య, అలిశెట్టి లక్ష్మణ్, దండేపల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు వోడ్నాల శంకర్, మండల పద్మశాలి సంఘం నాయకులు ఎనగందుల సత్యం, సంఘం నాయకులు వడ్డేపల్లి జానయ్య, ఎనగందుల చింటూ, కడారి పెద్ద బుచ్చయ్య, అలిశెట్టి శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు,,

## ప్రజావాణికి 62 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-03 ప్రజావాణిఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## డిజె సౌండ్స్ పై పోలీసుల ఆంక్షలు

**-వివాహ,ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు**



పాలకుర్తి మార్చి 03 (తెలంగాణ వత్రిక): ఇంటర్మీడియంట్, పదవతరగతి , ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో, ఇతర వేడుకలలో డీజేసౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డీజే ల యజమానులపై మరియు వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజే లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపబడును. కావున డీజే సౌండ్స్ నిర్వాహకులు మరియు వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని పోలీస్ వారి హెచ్చరిస్తున్నారు.

## ఆస్తి వివాదంలో అన్న పై తమ్ముడు గొడ్డలి తో దాడి

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 3ఆస్తి తగాదా విషయంలో అన్నపై తమ్ముడు దాడికి పాల్పడిన ఘటన ఇప్పపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది పూర్తి వివరాలు లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామానికి చెందిన యాగండ్ల చిన్న రాజం (53) ఆస్తి విషయంలో తన సొంత అన్న యాగండ్ల పెద్దరాజం(55) పై.గొడ్డలి తో దాడికి యత్నించారు ఈ క్రమంలోనే అడ్డుగా వచ్చిన వదిన యాగండ్ల లక్ష్మి (55) వీపు భాగంలో రెండు చోట్ల దాడికి గురైంది కాగా ప్రస్తుతం ఆమె ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది కాగా దాడికి పాల్పడ్డ చిన్న రాజం పోలీస్ అదుపులో ఉన్నట్లు సమాచారం

## బోధన్ రూరల్ సీఐపై ప్రజావాణిలో ఫిర్యాదు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-03 మహిళపై దాడి చేసిన బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబుపై చర్యలు తీసుకోవాలని రెంజల్ మండలం జూపల్లి గ్రామానికి చెందిన భోగి భాగ్య సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్కి ఫిర్యాదు చేశారు. గత నెల 13న లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాల్లో ఆమె పర్సు పోవడంతో పోలీస్ అవుట్ పోస్టులో ఫిర్యాదు చేశానన్నారు. అక్కడే ఉన్న సీఐ విజయ్ బాబు తన మాట వినిపించుకోకుండా లాఠీతో బాదాడని ఆవేదన వ్యక్తం చేశారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్**
**- రాజీపడినప్పుడేగా రాజమర్గం దొరికేది- పంతాలు పట్టింపుల వల్ల నష్టమే తప్ప ఏమైనా లాభం ఉందా..!?**
**- లోక్ అదాలత్ వల్ల ఎన్నో కుటుంబాలు మళ్ళీ కలిసాయి-చాలా మందిలో మార్పు కపిస్తుంది-అంతకి మించి కంటి నిండా నిద్ర దొరుకుతుంది..!?**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 3:- “రాజీమార్గమే రాజమార్గం” అనే సూత్రాన్ని అనుసరించి, వివాదాలను చక్కదిద్దుకోవడానికి “జాతీయ లోక్ అదాలత్” అద్భుతమైన అవకాశం అని జిల్లా ఎస్పీ డా. జి. జానకీ షర్మిల పత్రిక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకి తెలియజేసారు. వివాదాలు ఒకసారి ప్రారంభమైతే, జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయి. కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, ఆత్మశాంతితో పాటు జీవితానికి నిజమైన అర్థం తెలుసునేందుకు ఇది సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో, మార్చి 8వ తేదీ వరకు నిర్మల్ పట్టణం, ఖానాపూర్ మరియు భైంసా కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

**ఎలాంటి కేసులు రాజీ పడవచ్చు?**

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని ఎస్పీ పేర్కొన్న కొన్ని కేసులు..**

**1. యాక్సిడెంట్ కేసులు**
**2. చీటింగ్ (మోసం) కేసులు**
**3. కొట్టుకున్న కేసులు**
**4. వివాహ బంధానికి సంబంధించిన కేసులు**
**5. చిన్న చిన్న దొంగతనం కేసులు**
**6. కరోనా సమయంలో నమోదైన కేసులు**
**7. డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు)**
**8. ఇతర రాజీపడదగిన కేసులు**

**కోర్టుకు ఎలా హాజరు కావాలి?..**

**1. మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు మరియు నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి.**
**2. తమ ఆధార్ కార్డు తీసుకుని, సంబంధిత కోర్ట్ లేదా నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలి.**
**3. కోర్టులో హాజరైన వెంటనే, రాజీ ప్రక్రియను పూర్తి చేసి, కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుంది.**

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు...**



**కేసుల తక్షణ పరిష్కారం సంవత్సరాల తరబడి సాగే న్యాయపరమైన చికాకుల నుంచి విముక్తి**
**సంఖ్యాబద్ధ (ఫార్మల్) కోర్టు ప్రక్రియ అవసరం లేదు**
**1. లీగల్ ఫీజు, కోర్టు ఖర్చుల తగ్గింపు**
**2. సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం**
**3. ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశం**

జాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్పీ తెలియజేసారు. కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనసుకి శాంతి, న్యాయవ్యవస్థ పై నమ్మకం కలిగి ఉంటుందని అందుకోసమే న్యాయం పొందాలని సూచించారు.

# ఆకేరు వాగు ఎండింది అన్నదాత కడుపు మాడింది

**- కానరాని ఎస్ ఆర్ ఎస్ పి నీళ్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న రైతులు**
**- రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**
**- సాగునీరు లేక బోర్లు పడక అరి గోసలు పడుతున్న అన్నదాతకు అండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

వర్ధన్నపేట, మార్చి 3 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోని ఆకేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ఎండిపోయి ఆ గ్రామ రైతులు సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండి పోతుందని చేసేది ఏమి చావే మాకు శరణ్యం అని నీరు కోసం బిక్కు బిక్కు మంటూ ఎదురు చూస్తున్న రైతులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి ఫోన్ చేసి తమ గోడు వెళ్ళబోసుకోగా వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతుల కోసం గ్రామానికి వెళ్లి వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.వర్ధన్నపేట



నియోజకవర్గం లోఎండాకాలం కూడా చెరువులు మెత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు,ఈ ఆకేరు వాగు చెక్ డ్యామ్ ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని ఈ చెక్ డ్యామ్ మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళకల్లు, రావూరు, పర్వతగిరి, కల్లెడ, ధూప తండ,అన్నారం,సోమారం జామస్థాన్ పురం, మడిపల్లి, గుర్తూరు రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు మాజీ మంత్రి ఎర్రబెల్లి తో పాటు మండల పార్టీ



అధ్యక్షులు. ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపీపీ కమలా పంతులు, మాజీ సర్పంచులు చింతపట్ల మారుతి సోమేశ్వరరావు,బండి సంతోష్, ఆమడగాని రాజు యాదవ్, విజయ్, మాడుగుల రాజు ఎంపిటిసి, పర్వతగిరి ఉప సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్లు ఆమ్లా నాయక్. నరేష్, . సొసైటీ డైరెక్టర్ యు లక్ష్మీనారాయణ,పార్టీ గడ్డి యాకయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# తోటకూర పిల్లలూ, పెద్దలూ ఇద్దరూ తినాల్సిందే. దీన్ని తినకపోతే మన ఆరోగ్యానికే నష్టం...

**- వారానికి రెండు మూడు సార్లయినా కచ్చితంగా తినాలి.**
**- తోటకూరను రుచి కోసం కాకుండా ఆరోగ్యం కోసం తినాల్సిన అవసరం.**

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 3 తోటకూర ఉపయోగాలు పూర్వం తోటకూరను అధికంగా తినేవారు. కానీ ఇప్పుడు తోటకూర పేరు చెబితేనే ఎంతో మంది ముఖం మాడిపోతుంది. ఇక పిల్లలైతే తోటకూరను పూర్తిగా తినడానికే ఇష్టపడరు. నిజానికి తోటకూర తినకపోతే మనకే నష్టం. ఎన్నో రకాల రోగాలు రాకుండా అడ్డుకోవడంలో ఇది ముందుంటుంది. ఆకుకూరల్లో అతి ముఖ్యమైనవి పాలకూర, తోటకూర. ఈ రెండింటినీ వారానికి రెండు మూడు సార్లయినా కచ్చితంగా తినాలి. ఇలా తినడం వల్ల శరీరానికి పోషకాహార లోపం రాకుండా ఉంటుంది. తోటకూరను రుచి కోసం కాకుండా ఆరోగ్యం కోసం తినాల్సిన అవసరం. ఐరన్ లోపం ఉన్న వాళ్లు ప్రతిరోజూ తోటకూరను తిన్నా మంచిదే. ఆ లోపం ఎలాంటి సప్లిమెంట్లు వేసుకోకపోయినా తీరిపోతుంది. తోటకూరలో మనకు అవసరమైన విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కెతో పాటూ ముఖ్య పోషకం ఫోలేట్ కూడా ఉంది. ఇవి మన శరీరానికి ఎంతో రక్షణను కల్పిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచి ఎన్నో వ్యాధులు దాడి చేయకుండా కాపాడతాయి. ముఖ్యంగా కంటి చూపును పెంచడానికి , చర్మ సౌందర్యానికి, జుట్టు ఎదుగుదలకు తోటకూర చాలా అవసరం. వారానికి రెండు మూడు సార్లు ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు. క్యాన్సర్ రాకుండా అడ్డుకునే శక్తి తోటకూరకు ఉంది. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో పొటాషియం అధికంగా ఉంటుంది. కాబట్టి అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు తోటకూరను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె సమస్యలు రాకుండా అడ్డుకోవడంలో ఇది ముందుంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కాబట్టి తోటకూర తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బ్యాక్టీరియా, వైరస్ ల నుంచి కాపాడే శక్తి శరీరానికి వస్తుంది.తోటకూరలో బీటాకెరాటిన్ ఉంటుంది. ఇది మనకు కంటి చూపుకు అత్యవసరమైనది. బరువు తగ్గాలనుకుంటున్నవారు తోటకూరను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల అదనపు కేలరీలు శరీరంలో చేరకుండా ఉంటాయి. తోటకూర తినడం వల్ల శరీరానికి చాలా తక్కువ కేలరీలు అందుతాయి. ఇది బరువును అదుపులో ఉంచుతుంది. తోటకూర తినడం వల్ల ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి జీర్ణ సమస్యలు ఏవీ రాకుండా ఉంటాయి. మలబద్ధకం వంటి సమస్యలు కూడా రావు. షుగర్ సమస్య ఉన్నవారు కచ్చితంగా తినాల్సిన ఆహారాలలో తోటకూర



ఒకటి. ఈ తోటకూరలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను, దంతాలను గట్టిగా మారుస్తుంది. తోటకూరను డయాబెటిస్ ఉన్న వారు ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మానసిక ఒత్తిడితో బాధపడుతున్న వారు కూడా తోటకూరను తినడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. గుండె జబ్బులు ఉన్నవారు తోటకూరను తింటే మంచిది. అలాగే బాలింతలు కూడా తోటకూరను తినడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుంది. గర్భిణీ స్త్రీలు కచ్చితంగా తినాల్సినవి తోటకూర వంటకాలు.

# రోజురోజుకు పెరుగుతున్న ఎండిన పంట పొలాలు

**- కరువు మండలంగా ప్రకటించి సాగునీరిందించాలని జేఏసీ డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 03బోర్లపై, వర్షాలపై ఆధారపడ్డ రాజపేట మండలంలోని ఎండిన పంట పొలాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతూ రైతన్నల కుటుంబాల ఆందోళనకు,అన్నిటికీ కారణం అవుతున్నాయని రాజపేట మండల జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్,కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డిలు అన్నారు.సోమవారం రాజపేట మండల కేంద్ర పరిధిలో దార్ల శ్రీనివాస్ అనే రైతు అంకతి శ్రీనివాస కు చెందిన 5 ఎకరాల పొలంను కౌలుకు తీసుకొని మూడు ఎకరాలు వరి నాటు వేయగా రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతూ బోర్ల నుండి నీరు రాకపోవడంతో పొలం ఎండిపోయిందని వివరించారు.పరిస్థితిపై ఆందోళన చెందుతూ రోదిస్తున్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ ప్రకారం 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగునీరందివ్వాలని గొలుసు కట్టు చెరువులన్నీ నీటితో నింపాలని డిమాండ్ చేశారు.పొట్టిమర్రి ద్వారా ముందుకు వెళుతున్న నీటిని రాజపేట మండలంలోని రైతులకు అక్కరకు వచ్చేలా మళ్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మంత్రులు వెంటనే మండలంను సందర్శించి కరువు మండలంగా



ప్రకటించాలని పశువులకు ఉచిత గ్రాసం,నీటి తొట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రాజపేట మండల జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్,కోకన్వీనర్ కాయితీ బాలరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బిజెపి మండల నాయకులు చిగుళ్ల బీరయ్య, చలమల్లపల్లి లక్ష్మణ్, నాగపురి పుల్లయ్య,సందిల భాస్కర్ గౌడ్ తదితరులు రైతు దార్ల శ్రీనివాస్ పంట పొలాన్ని పరిశీలించి రైతును ఓదార్చారు.

## షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 3 కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో పూరిగుడిసె దగ్ధమైన సంఘటన పోతారం గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన గొల్లెం హన్మక్క (62) చెందిన పూరి గుడిసె విద్యుత్ ఘాతం వల్ల నిప్పు అంటుకొని పూర్తిగా కాలిపోయింది స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం గుడిసె కాలిపోయిన సమయంలో హన్మక్క ఇంట్లో లేక పోవడం పెద్ద ప్రమాదమే తప్పింది అయితే ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులతో పాటు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి ప్రస్తుతం హనుమక్క ఒంటరిగా నివసిస్తుంది హన్మక్క ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు


## వివాహ వార్షికోత్సవ సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్న వితరణ



మునగాల – ప్రతినిధి, మార్చి 3, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం ముకుందాపురం గ్రామ పరిధిలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో నరసింహ పురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మా వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ ఇంట్లో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు కనీసం ఒక్క రోజైనా వారి కడుపు నింపటం పరిపాటిగా మారిందని, ఇలాంటి కార్యక్రమాలు ఆశ్రమంలో నిర్వహించుకోవడం మానసిక ప్రశాంతత లభిస్తుందని, గత కొంతకాలంగా ఇలాంటి కార్యక్రమాల సందర్భంగా వారితో కలిసి పంచుకోవడం వారి కళ్ళల్లో ఆనందం చూడటం వారి దీవెనలు ఆశీర్వాదాలు పొందడం చాలా సంతృప్తిగా ఉంటుందన్నారు. నిరాధారణకు గురై ఎవరు లేని అనాథలకు ప్రతి ఒక్కరు స్పందించి వారి కుటుంబాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా కనీసం ఒక్క రోజైనా వారికి మంచి ఆహారాన్ని అందించి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు, నరేష్, గోపి ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హృదయ దాతలు ఆదుకోండి





అశ్వరావుపేట మార్చి 3 . (తెలంగాణ పత్రిక)అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి ను ఆదుకోవాలంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని వేదాంతపురం గ్రామంలో ఓ నిరుపేద కుటుంబ సభ్యులు దాతల కోసం ఎదురుచూస్తున్నారు మండల పరిధిలోని వేదంతపురం గ్రామానికి చెందిన కోలా దేవేంద్ర స్వాతి కుమార్తె జెశాత మూడు సంవత్సరాల పాపకు పొట్ట లోని పెద్ద పేగుకు రంధ్రం పడి అనారోగ్యంగా ఉండటం వైద్యం చేయించలేని స్థితిలో ఉండటం దాతలు కోసం ఎదురు చూడటం జరుగుతుందని తమ స్వగృహంలోని చిన్నచిన్న వైద్యం చేపిస్తూ కాలం గడుపుకోస్తున్నారని దాతలు ఎవరైనా ముందుకొచ్చి తన బిడ్డ ప్రాణాలు కాపాడాలని తల్లి స్వాతి కోరుకుంటుంది వైద్యం కోసం సుమారు లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల రూపాయలు మేరకు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారని చేసేదేమీ లేక దాతల కోసం ఎదురుచూడటం జరుగుతుందని దయచేసి కింది చరవాణి నెంబర్ కు సహాయాన్ని అందించగలరని జెశాత తల్లి స్వాతి కోరుకుంటుంది చరవాణి నెంబర్ 8096029324

# గజ్జి గోకుడుతో వీధి కుక్కలు..



- పరిసరాలకు రానివ్వని జనం..
- పస్తులుంటున్న శునకాలు
- గజ్జికి అపరిశుభ్రత కలుషితాహారమే కారణం.
- నెల్లికుదురు,ఇనుగుర్తి పశు వైద్యాధికారులు.

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు / ఇనుగుర్తి :గజ్జి గోకుడు వంటి చర్మవ్యాధులు సోకి కాళ్లతో గోకుకుంటూ చెవులు లొటా కొడుతూ గ్రామ గ్రామాన కుక్కలు కనిపిస్తున్నాయి. గతంలో ఏదో ఒక కుక్కకు దురద గోకుడుతో కూడిన గజ్జి ఉండేది. ప్రస్తుతం ఊరూ రా వీధి కుక్కలన్నిటికీ ఈ వ్యాధి సోకుతోంది.ఈ ఫంగస్ తో కూడిన ఎలర్జీ మూలంగా కుక్కల చర్మంపై ఉండబడిన వెంట్రుకలన్నీ ఊడిపోతున్నాయి.చర్మం పోలుసులు,బూడిద వర్ణంగా ఉంటూ కాళ్లతో నిరంతరం గోకడం వలన చర్మం గాయాలపాలై రక్తం కారుతోంది.గజ్జి గోకుడు కుక్కలను చూసి ఇంటి ఆవరణలోకి ఎవరు రానివ్వడం లేదు.శునకాలకు గోకుడు వ్యాధి లేనప్పుడు ఆయా కుటుంబాల వారు మిగిలిన ఆహారమైనా వీధి కుక్కలకు పెట్టేవారు.చర్మ వ్యాధిసోకిన కుక్కలను ఇంటి వైపే రానివ్వడం లేదు. దీంతో రోడ్ల వెంట పక్కన పస్తులతో ఉంటున్నాయి. తిండి లేకపోవడంతో శరీరంలో సత్తువలేక బక్క చిక్కి నకనకలాడుతున్నాయి.

### శునకాల బాధ పట్టించుకొనే వారే లేరు...

చర్మ వ్యాధి మూలంగా కుక్కలు అల్లాడిపోతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పుడైతే స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో సర్పంచులు పాలకవర్గాలు లేక పట్టింపు లేదనుకోవచ్చు. ఈ సమస్య గత 3-4 సంవత్సరాల నుంచి ఉన్నప్పటికీ అప్పుడున్న పాలకులు పట్టించుకోలేదు. ఒకటి రెండు కుక్కలకు చర్మ వ్యాధి సోక గానే వాటిని తీసుకువెళ్లి చికిత్స చేయించినట్లయితే ఈ వ్యాధి ఇంత తీవ్రంగా వ్యాప్తి చెందేది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.జంతు ప్రేమికులమని చెప్పుకునే వారైనా వీటి వంక చూడడమే లేదు. సమాజ సేవకులు,యువకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్పందించే గుణం ఉన్న ఎవరైనా సరే సమీపంలోని పశువైద్యశాలలకు గజ్జి సోకిన కుక్కలను తీసుకెళ్లి చికిత్స చేయించాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్మవ్యాధి నివారణ చర్యలు తీసుకునే విధంగా చొరవ చూపాల్సి ఉందనేది పలువురి మనోగతంగా ఉంది.

### గజ్జి చర్మవ్యాధి చికిత్సతో తగ్గించవచ్చు... నెల్లికుదురు,ఇనుగుర్తి వెటర్నరీ ఆఫీసర్స్...



డా.ఎస్.శ్రీనివాస్ డా.ఎం.రవిందర్

చర్మం పై పొరలకు బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్,ఫంగస్ ఇన్ఫెక్షన్,బాహ్యపరాన్న జీవుల వలన చర్మ వ్యాధులు వస్తాయి. అపరిశుభ్రత, వ్యాధి బారిన పడిన జంతువుల కళేబరాలను,కలుషిత ఆహారం మూలంగా కుక్కలకు అలర్జిటెక్ డెర్మటైటిస్(చర్మ వ్యాధుధి) సోకుతోందని నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాల పశు వైద్యాధికారులు డా.సోమ శ్రీనివాస్,డా.మోరపాక రవీందర్ తెలిపారు.కుక్కలకు స్నానం వంటివి లేని కారణంగా అపరిశుభ్రత ప్రదేశాలలో ఉండటం మూలంగా ఫంగస్ చేరి గోకుడు గజ్జి వంటి చర్మవ్యాధులకు గురవుతాయని తెలిపారు.చర్మవ్యాధికి ఒకదాని నుంచి మరో దానికి సోకే గుణం ఉంటుంది.అందుకే కుక్కలన్ని ఈ వ్యాధి బారిన పడుతున్నాయి. పెంపుడు కుక్కలు బయట తిరగకపోవడం వలన వాటికి వ్యాధి చాలా తక్కువగా సోకుతోంది.చికిత్స అందిస్తూ తగు జాగ్రత్తలు పాటిస్తే అలర్జిటిక్ డెర్మటైటిస్ వ్యాధిని తగ్గించవచ్చు.(జర్నలిస్ట్ పంజాల వాసుదేవ)

# నేలకొండపల్లిలో అడ్డగోలుగా మట్టి మాఫియా

- ఈ దందాను ఆపే అధికారులే లేరాయా
- గుట్టలను సైతం పెగల తీస్తున్న మట్టి డాన్లు..?
- సరిహద్దు గుట్టలు అధికారులకు తెలవదంట మైనింగ్ ఏడి సాయినాథ్...?
- ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతుంటే అధికారులు ఏం చేస్తున్నట్టు...?
- ఇప్పటికైనా కలెక్టర్ ఈ విషయంపై స్పందించేనా...?



తెలంగాణ పత్రిక ప్రతినిధి /ఖమంనేలకొండపల్లి మండలం రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న అప్పనసింపురం కట్టు కాసారం లో ఉన్న చిన్న గ్రామాలైన అప్పలనర్సిపురం ప్రాంతంలో విపరీతమైన గుట్టలు ఆ గుట్టల్ని ప్రభుత్వం అధికారులు కాపాడవలసింది పోయి అక్కడ ఉన్న కొంతమంది మట్టి మాఫియా దారులు గుట్టలను పేగల తీస్తుంటే ఏం చేయలేని నిరాశ స్థితిలో అధికారులు ఉన్నట్టు అర్థమవుతుంది ఆదివారం అదునుగా చూసుకున్న ట్లు కట్టుకా సారం అప్పలన ర్సింపురం గుట్టలు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతు న్నట్టు స్పష్టంగా అర్థం మవుతుంది. రాయల్టీ కట్టకుండా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి తీరని నష్టం కలుగుతున్న అధికారులు మాత్రం నిమ్మక నీరు ఎత్తినట్టుగా వ్యవహరి స్తున్నారు కళ్ళ ముందు బండి పోతున్న ఏ అధికారి కూడా ట్రాక్టర్ ఆపి ప్రశ్నించలేక పోతున్నారు. ఇదే విషయం మీడియా ప్రశ్నిస్తే ఈ బండ్లు ఆపే అధికారం ఎవరికి లేదు మా వెనుక మంత్రులు ఉన్నారు అంటున్నారు. అదే కాకుండా నేలకొండపల్లి ప్రాంతం నుంచి ఖమ్మం నుండి కోదాడ వరకు విస్తృతమైన హైవే రోడ్లు కావడం జరిగింది. కానీ ఆ కాంట్రాక్టర్లు ఎవరు కూడా రాయల్టీ లేకుండా ఏజెంట్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా ప్రభుత్వ కాంట్రాక్టర్లే దళారులు ఏజెంట్లు ఇస్టా రాజ్యంగా వ్యవహరి స్తున్నారు .అదేమంటే మీ గ్రామాల అభివృద్ధి కోసం మేము రోడ్డు వేస్తున్నాము. కానీ కాంట్రాక్టు లాబర్జితం పొందుతూనే ఉన్నారు. మట్టి బిల్లులు కాజేస్తూనే ఉన్నారు ఇదేమిటి అని అడుగుతే ఈ బినామీ అని చెప్తున్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇదే తంతు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇదే తంతు ఇప్పటికి బీ. ఆర్.ఎస్. హవా కొనసాగు తోంది. ఉన్నది ప్రభుత్వాలు ఎన్ని మారిన మట్టి తవ్వకాలు మాత్రము ఆగటం లేదు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడా కూడా మట్టి ఇసుక దందాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఒకపక్క హెచ్చరిక చేస్తున్న ఈ అధికారులు పట్టనట్టుగనే వ్యవహరిస్తున్నారు. మరోపక్క నేలకొండపల్లి ప్రాంతంలో అక్రమ వెంచర్లు చేస్తూ గవర్నమెంట్ రోడ్ల పేరుతో ఈ మధ్య దందా కొనసాగిస్తున్నారు. ఇంత హెచ్చరిక చేసిన ఎలాంటి ఫలితం లేదు అధికారులు దీనిపై స్పందించి ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# భద్రత లేని... దుబ్బాక బస్ స్టాండ్..!

- రూ.3 కోట్లతో నిర్మించినా... నిఘా నేత్రాలు ఎందుకు పెట్టలేదు.?
- సదుపాయాలు అంతంతమాత్రమే...
- సమాచారం అడిగితే సంబంధం లేదన్నట్లే వ్యవహరిస్తున్న అధికారులు.

దుబ్బాక ప్రతినిధి, మార్చి02 (తెలంగాణ పత్రిక): గత ప్రభుత్వ హాయంలో సిద్దిపేట జిల్లా దుబ్బాకలో రూ. 3 కోట్లతో బస్టాండును పునర్నిర్మాణం చేశారు.అన్ని సదుపాయాలు అందుబాటు లో ఉన్నాయి అనుకుంటే పొరపాటే... నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే బస్టాండ్ పరిసరాల్లో కనీసం నిఘా నేత్రాలు ఏర్పాటు చేయకపోవడంతో... వివిధ ప్రాంతాల నుండి వచ్చిపోయే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. భద్రత లేని బస్టాండ్ నిర్వహణ తీరుపై ప్రత్యేక కథనం...పూర్తి అద్వాన్నమై శిథిలావస్థలో ఉన్నటువంటి పాత బస్టాండ్ ను తొలగించి గత ప్రభుత్వ పరిపాలనలో 2021జులై 28న బస్ స్టాండ్ రూ.3 కోట్ల నిధులతో నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయి బస్టాండ్ ప్రారంభించి 3 సంవత్సరాలైనా... నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైనారనే చెప్పాలి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటున్నప్పటికీ సమస్యతో స్వాగతం పలుకుతుందని చెప్పాలి. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాలు పెట్టే వారు కనీస భద్రత లేని పరిస్థితి దాపురించింది. అధికారికంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ లో పెట్టిన వాహనాల నుండి తరచూ పెట్రోల్ దోపిడీ జరుగుతుంది.



దీంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్కింగ్ పాయింట్ నిర్వహించే వారిని ప్రశ్నిస్తే తమకు తెలియదని బదులు పలకడం శోచనీయం. పెట్రోల్ పోతేనే తమకు తెలియదు అంటున్న వాళ్లు పెట్టిన వాహనం పోతే ఎలా ఇస్తారనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రయాణికుల వస్తువులు అపహరణకు గురవడం... గమనార్హం. ఏమాత్రం భద్రతలేని దుబ్బాక బస్టాండ్ లో ప్రయాణికుల పాట్లు అంతా ఇంతా కాదు. సంబంధిత ఆర్టీసీ అధికారులకు చెపితే తామేమి కాపలా దారులము కాదు... తమకేం తెలవదు అని సమాధానం చెబుతున్న తీరు చూస్తే బాధ్యతారహితంగా ఉన్నట్టుంది. బస్ స్టాండ్ ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా... ఇవన్ని జరుగుతున్నా కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టి నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూడాలి మరి. ఈ విషయమై



దుబ్బాక బస్ డిపో ఇన్చార్జ్ని వివరణ కోరగా డిపోకు సంబంధించి మా దగ్గర ఎం లేదు. నేను ఇన్చార్జ్ మాత్రమే.. నేను బస్సులు పంపడం.. వస్తున్నయా వెళ్తున్నవా అని చూసుకోవడమే నేను చూసుకుంటాను. ఇంకా ఏదైనా ఉంటే సిద్దిపేట డిపో మేనేజర్ తో మాట్లాడి సమాచారం తెలుసుకొండి తెలిపారు...

### ప్రతిపాదనలు పంపించాము: డిపో మేనేజర్ (సిద్దిపేట)

దుబ్బాక బస్టాండ్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు పై అధికారులకు ప్రతిపాదనలు పంపాము. అనుమతి వచ్చిన వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. అదేవిధంగా ఆథరైజ్డ్ పార్కింగ్ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేశాం. పెట్రోల్ పోయిందని వాహనదారులు తమకు ఫిర్యాదు చేస్తే విచారణ చేసి నిర్వాహకుల నుండి రికవరీ చేయిస్తాం. ఫిర్యాదులు రాసివ్వండి.

# కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పేర్లతో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్నా "సమాన పనికి సమాన వేతనం" అమలు కావడం లేదు. దీనివలన దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగు తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాల పేర్లతో అనేక సౌకర్యాలను తగ్గించి, తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేయించు కొంటున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడంతో పాటుగా ఆర్థిక, సామాజిక భద్రత లేకుండా చేస్తూ బహిరంగంగా శ్రమ దోపిడికి దారితీసింది.రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులకు సంబంధించిన అంశాలను పరిశీలిద్దాం. పౌరుడికి చట్టం ముందు సమాన హక్కును రాజ్యం నిరాకరించకూడదని, ప్రతి ఒక్కరికీ చట్టాల నుంచి సమానమైన రక్షణ కల్పించాలని ఆర్టికల్ 14(ఎ) హామీ ఇస్తున్నదికానీ ఒకే పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు-రెగ్యులర్ ఉద్యోగులకు మధ్య

# కుతంత్రానికి ఐదేళ్లు

తిమ్మిని బమ్మిని చేయడం, వాస్తవాలను తల్లకిందులు చేయడం కమలం పార్టీ పరివారానికి వెన్నతో పెట్టిన విద్య. నేరాలను ప్రేరేపించి, చేయించి%ౌ% అసలు దోషులను వెనకేసుకొచ్చి%ౌ% అమాయకులను అన్యాయంగా జైళ్లలోకి నెట్టిన కుతంత్రాలకు సజీవ సాక్ష్యమే ఢిల్లీ అల్లర్ల కేసు. సిఎఎకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలను అణచివేయడమే లక్ష్యంగా సాగిందీ ఘోరకలి. 2020 ఫిబ్రవరి 23 %-% 26 మధ్య ఈశాన్య ఢిల్లీలో జరిగిన మత ఘర్షణల్లో కేంద్రం లెక్కల ప్రకారం 53 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 200 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. 758 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సుమారు రెండు వేల మంది జైలు పాలయ్యారు. మృతులు, క్షతగాత్రులు, అరెస్టయిన వారిలో అత్యధికులు ముస్లిములే! ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినా క్రూరమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ) కింద అరెస్టయిన 20 మందిలో నేటికీ జైళ్లలో మగ్గుతున్న 12 మందీ ఆ తరగతి వారే. మత సామరస్యానికి బాసటగా నిలిచిన వారు సైతం అనేక అగచాట్లు పడ్డారు. వైరల్ అయిన ఓ వీడియోలో ముస్లిం యువకుడిని ఈడ్చుకెళుతుండగా కాపాడిన సందీప్ భాటియానే నిందితుడిగా చేర్చడం పోలీసుల దర్యాప్తు తీరుకు అద్దం పట్టేదే. హిందూ గ్రూపులు షాపు తగలబెడితే ఆ నేరం షాదాబ్‌పై మోపారు. వీరిని విడిచిపెట్టిన న్యాయస్థానం పోలీసుల దర్యాప్తుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పట్లో పిహెచ్‌డికి ప్రిపేరవుతూ నిరసనల్లో పాల్గొన్న గుల్ఫిషా ఫాతిమా నేటికీ జైలులో మగ్గుతున్నారు. పోలీసులు ఇచ్చిన, ఆర్‌టిఐ ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం 80 శాతానికిపైగా కేసులలో నిందితులు నిర్దోషులుగా తేలడమో, కేసులు రద్దు కావడమో జరిగింది. తమ సాక్ష్యాలు మార్పు చేసి రాశారని సాక్షులు చెప్పడం, చాలా కేసులలో పోలీసులే సాక్షులుగా ఉండటం కూడా కేసుల రద్దుకు కారణం.కేంద్ర ప్రభుత్వం, హోం మంత్రిత్వశాఖ బాధ్యతారాహిత్యం, అలసత్వం, ఢిల్లీ పోలీసుల సహకారం, కొన్ని మీడియా సంస్థల, బిజెపి నేతల విద్వేష ప్రచారమే దేశ రాజధానిలో ఘోరకలికి ప్రధాన కారణమని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకూర్ నేతృత్వంలోని నిజనిర్ధారణ కమిటీ అప్పట్లోనే స్పష్టం చేసింది. అల్లర్లు ప్రారంభమైన ఫిబ్రవరి 23నే రెండు మతాల మధ్య హింస జరగనుందని ఢిల్లీ పోలీసు ఉన్నతాధికారులకు స్పెషల్ బ్రాంచ్, నిఘా విభాగాల నుంచి కనీసం ఆరు అంతర్గత హెచ్చరికలు వచ్చినా, అదనపు బలగాలను మోహరించింది 26వ తేదీనే! ఈ అల్లర్లలో బిజెపి, పరివార్ శక్తుల ప్రమేయంపై ప్రత్యేకంగా విచారణ జరిపించాలని వివిధ రంగాలకు చెందిన 72 మంది ప్రముఖులు రాష్ట్రపతికి 2020 సెప్టెంబర్‌లో లేఖ రాశారు. అల్లరి మూకలు యథేచ్ఛగా హింసకు పాల్పడుతుంటే పలువురు సీనియర్ పోలీసు అధికారులు ప్రేక్షక పాత్ర పోషించారని, మైనారిటీలపై దాడులను ప్రేరేపించిన బిజెపి నేతలను వదిలిపెట్టారన్న వారి లేఖ అక్షర సత్యం. సిఎఎ వ్యతిరేక నిరసనలల్లో పాల్గొన్న వారికి మత ఘర్షణలతో సంబంధమున్నట్టు తప్పుడు కేసులు బనాయించి, ఇంటరాగేషన్ పేరుతో చిత్రహింసలకు గురిచేశారన్న ఢిల్లీ మైనారిటీ కమిషన్ నివేదిక ఈ విషయాన్నే స్పష్టం చేసింది.ఢిల్లీ అలర్లలో ప్రమేయం ఉందంటూ అప్పటి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ అపూర్వానంద్, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ రాహుల్ రాయ్‌లను కేసులో ఇరికించేందుకుసైతం ఢిల్లీ పోలీసులు అప్పట్లో ప్రయత్నించారు. డిల్లీలో రైతుల నిరసనలకు మద్దతుగా కథనాలు ఇచ్చినందుకు స్వతంత్ర వార్తా సంస్థ న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రభీర్ పుర్కాయస్థను చాలాకాలం నిర్బంధించారు. బీమా కొరెగావ్ కేసులలో చాలామంది మేధావులను జైలు పాలు చేశారు. వయో వృద్ధులైన స్టాన్ స్వామిని, వికలాంగులైన ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వారికి కనీస సహాయం అందించకుండా చిత్రహింసలకు గురిచేశారు. కేంద్రంలోని పెద్దల ఒత్తిడితో అసత్యాలను వల్లెవేస్తూ%ౌ% క్రూరమైన చట్టాలతో తప్పుడు అభియోగాలు మోపి అమాయకులను కటకటాల్లోకి నెట్టడం వల్లే ఐదేళ్లుగా అందుకు తగిన సాక్ష్యాలను ఢిల్లీ పోలీసులు చూపలేకపోయారు. అకారణంగా ఏళ్ల తరబడి జైళ్లలో పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి దుర్మార్గాలకు అడ్డుకట్టపడుతుంది.

# రైతు కుటుంబాన్ని పరామర్శించి రెండు లక్షల రూపాయలు అందించిన మాజీ మంత్రి కేటీఆర్

ముస్తాబాద్ మార్చ్ 03 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలంలో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పలు వివాహాలు వెళ్లి గూడెం గ్రామంలో పూసవేర్ల సత్యవ్వ ద్వితీయ కూతురు. అలాగే పెద్దమ్మల రమేష్ యాదవ్ కూతురు వివాహం కు హాజరై నూతన వధ వరులను ఆశీర్వదించి గూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మందాటి రాజలింగం గుండెపోటుతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించిన్నారు . అలాగే గూడూరు గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రభాకర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి కార్యకర్తకు ధైర్యం చెప్పారు. అనంతరం పోతుగల్ గ్రామానికి చెందిన జెల్ల దేవయ్య రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి రైతు బీమా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి అందేలా చూస్తామని ఆ రైతు కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు . అలాగే వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ అగ్రహారం విష్ణు గుండెపోటుతో మృతిచెందగా ఆ







కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు. జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు మాజీ ఎంపీపీ శరత్ రావు సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు. సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి. మాజీ సెస్ డైరెక్టర్ విజయ రామారావు కొమ్ము బాలయ్య. మాజీ గ్రామ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావ్. చాకలి రమేష్. టిఆర్ఎస్ మండల నాయకులు షాడ శ్రీనివాస్. కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

**- 7న, శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల తిరు కళ్యాణ మహోత్సవం**

**- 8న, శ్రీ స్వామివారి పల్లకి సేవ, 9న, మహా పూర్ణాహుతి శ్రీ పుష్పయాగంతో ముగియనున్న ఉత్సవాలు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 03రాజపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ, తేదీ మంగళవారం నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. 4వ, తేదీ నుండి 9వ తేదీ వరకు ఆరు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. 4వ, తేదీ ఉదయం సుప్రభాత సేవతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఆరాధన సేవా కాలము నివేదన తీర్థ ప్రసాద గోష్టి, గోపూజ శ్రీ విశ్వక్సేన స్వామి వారి సన్నిధిలో ఉత్సవ మూర్తులకు స్నపన కార్యక్రమం నివేదన మంగళ శాసనం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, సభా ప్రార్ధన ఉత్సవ అనుజ్ఞ శ్రీ విశ్వక్సేన ఆరాధన, మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు మొదటిరోజు జరుగుతాయని, రెండవ రోజు 5వ,తేదీ బుధవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై ఆరాధన సేవా కాలము నివేదన తీర్థ ప్రసాద గోష్టి విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనము సూర్యకాంత శిలాజాగ్ని ప్రజ్వలన యాగశాల ప్రవేశము శాంతిపాటము చతుష్టానార్చన అగ్ని ప్రతిష్ట వైనతేయ ఇష్టి నిత్య పూర్ణాహుతి ధ్వజారోహణము బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చతుస్థానార్చన మూలమంత్ర మూర్తి మంత్ర హోమాలు నిత్య పూర్ణాహుతి బేరిపూజ, దేవతా ఆహ్వానము బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి,మూడవరోజు 6వ తేదీ గురువారం శాంతి పాఠం చతుస్థానార్చన మూలమంత్రమూర్తి మంత్ర హోమాలు ధన్వంతరి ఇస్తి పూర్ణాహుతి బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిత్యవనము మూలమంత్రమూర్తి మంత్ర హోమాలు పూర్ణాహుతి బలిహరణ ఎదుర్కోలు ఉత్సవము నివేదన మంగళ శాసనము,7వ తేదీ శుక్రవారం శాంతి పాటము చతుస్థానార్చన మూలమంత్రమూర్తి మంత్ర హోమాలు శ్రీ మహాలక్ష్మి ఇష్టి నిత్య పూర్ణాహుతి శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల తిరుకల్యాణోత్సవము అన్న ప్రసాద వితరణ విష్ణు సహస్రనామార్చన సాంఘిక శ్రీ మహాలక్ష్మి కుంకుమార్చనలు, 8వ తేదీ శనివారం శ్రీ లక్ష్మీ నారాయణ ఇష్టి శ్రీ స్వామివారి పల్లకి సేవ తీర్థ ప్రసాద వితరణ, చివరి రోజు 9వ తేదీ ఆదివారము సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలము నివేదన తీర్థప్రసాద గోష్టి శాంతిపాటము చతుస్థానార్చన శ్రీ సుదర్శన నరసింహ ఇస్తి బలిహరణ మహా పూర్ణాహుతి మూర్తి కుంభవిధ్వాసన అష్టోత్తర శత కలశ స్నాపనం మూర్తి కుంభ ప్రోక్షణ చక్రస్నానము నివేదన మంగళ శాసనము తీర్థప్రసాద గోష్టి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం దేవత ద్వాసనము ద్వాదశరాధన శ్రీ పుష్పయాగము సప్తా హరణం ధ్వజా అవరోహణం నివేదన మంగళ శాసనము మహాదానశీర్వచనం రిత్విక్ సన్మానము తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలు జరుగుతాయని ట్రస్ట్ సభ్యులు వివరించారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా విశేష సేవా కార్యక్రమాల రుసుములను వివరించారు. ఔత్సాయిక భక్తులు కైంకర్యా పూజ కార్యక్రమాల్లో



శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం
రేణికుంట గ్రామం, రాజాపేట మండలం ,యాదాద్రి జిల్లా.

పాల్గొనాలని శ్రీగిరి సంకల్ప సిద్ధిశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. వైదిక కార్యక్రమాలు నిర్వహణ మంగళగిరి నవీన్ ఆచార్యులు గారిచే కొనసాగనున్నట్లు ఆ లేటెస్ట్ సభ్యులు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆశీస్సులు పొందాలని వారి కోరారు.

# బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి...

**- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య.**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 3: ఈనెల 16న కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ లోని ఏఐటియుసి కార్యాలయంలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా మంది భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్నారని,వీరందరికీ సమగ్రమైన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా ఏఐటియుసి పోరాటాలు చేసిందని ఆ పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యు.డి.ఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని,అన్ని రాష్ట్రాల్లో నిర్మాణ పనుల్లో ఒక్క శాతం సెస్ వసూల్ చేసి నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని రూపొందించడం జరిగిందని సమ్మయ్య అన్నారు. 2009 లో ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని, రాష్ట్రాల పునర్విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగిందని ఈ బోర్డు లో 18 లక్షల సభ్యత్వం నమోదు అయిందని, సెస్ ద్వారా బోర్డుకు 25 వందల కోట్ల రూపాయలు సమకూర్చబడుతాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో తీసుకురావాలని, గుర్తింపు కార్డుల రెన్యువల్స్, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా, సాధారణ మరణాలకు 5 లక్షల రూపాయలు, పని వేళల్లో అంగవైకల్యం కలిగితే 6 లక్షల రూపాయలు, కార్మికుల కుటుంబాల పిల్లలకు పెళ్లిళ్ల కోసం 50 వేల రూపాయలు, ప్రసవాలకు 50 వేల రూపాయలు



ఇవ్వడంతోపాటు 57 సంవత్సరాల నుండి ప్రతి కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అన్ని రాష్ట్రాల్లో పనిచేసే కార్మికులందరికీ ఒకే విధమైనటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాలను సమ్మయ్య డిమాండ్ చేశారు.బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించాలని, నిరుపేద కార్మిక కుటుంబాలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని, వలస కార్మికుల వల్ల ఇక్కడి కూలీలకు పని దొరకకుండా పోతుందని, ఇక్కడి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా అధికార యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోవాలని బుచ్చన్న యాదవ్ సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 16న కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గన్నవరం రమేష్, మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని బుచ్చన్న యాదవ్,సమ్మయ్య తెలిపారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ నాయకులు కన్నం సదానందం,అనిశెట్టి చంద్రయ్య,జంగం కొమురయ్య, పూదరి ఓదయ్య, ఎండి ఖాజాపాషా,గోదారి లక్ష్మణ్,గడ్డి ఐలయ్య,గుండవేని ప్రవీణ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# పోస్టుమార్టం రిపోర్ట్‌పై పలు అనుమానాలు..?



మొదటి పేజీ తరువాయి

**అశ్వరావుపేట మార్చి 3. (తెలంగాణ పత్రిక)** ఓ ప్రభుత్వ అధికారి నాలుగు నెలల చిన్నారి ఆరోగ్యంపై అశ్రద్ధ వహించి వ్యాధి నిరోధక టీకా బలవంతంగా వేయించడం తదుపరి ఆ చిన్నారి ఫిబ్రవరి 6వ తారీఖున మృత్యువాత పడటం ఫిబ్రవరి 12వ తారీకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు మృతి చెందినబాలిక తల్లిదండ్రులు ప్రభుత్వం ఉద్యోగి సుజాతపై చర్యలు తీసుకోమని తమ కుమార్తె మరణానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేయగా పోలీస్ శాఖ స్పందించకపోగా మరల ఫిబ్రవరి 17వ తారీకు నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా స్పందించిన ఉన్నత అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయమని తెలపగా ఫిబ్రవరి 17వ తారీఖున స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సిఐ కరుణాకర్ స్థానిక ఎస్సై రామ్మూర్తికి కేసు నమోదు చేయమని సూచించడం జరిగింది. తదుపరి మరణించిన నాలుగు నెలల పసికందు కు ఫిబ్రవరి 21వ తారీకు నాడు శవ పరీక్షలను నిర్వహించటం అందరికీ తెలిసిన విషయమే. ఇటువంటి బాలికతల్లితండ్రులు అయినా నరుదుల రామకృష్ణ మరియు వరలక్ష్మి దంపతుల కుమార్తె శ్రావిక పోస్టు మార్టం రిపోర్ట్ తారుమారు చేసే అవకాశం ఉందంటూ దంపతులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కాకుండా జాగ్రత్తపడ్డ ప్రభుత్వ అధికారి సుజాత**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన నారదుల రామకృష్ణ మరియు వరలక్ష్మి దంపతులు కుమార్తె అయిన నాలుగు నెలల వయసుగల పసిపాప ను ఫిబ్రవరి ఐదవ తారీకు నా తమ పాపకి వ్యాధి నిరోధిక టీకా వేయించాలని చెప్పటం జలుబు నిమిత్తం ప్రైవేటు వైద్యశాల నందు వైద్యం తీసుకుంటున్నామని సమాధానం చెప్పినప్పటికీ అశ్వరావుపేట ప్రభుత్వ వైద్య శాలకు చెందిన రెండవ ఏఎన్ఎం సుజాత ఇటువంటి ప్రమాదం పొంచి ఉండదని చెప్పటం ఐదవ తారీకు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తీసుకు వెళ్ళటం వ్యాధినిరోధక టీకా వేయించటం ఆరవ తారీకు ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా ఏడవటంతో కంగారుపడ్డ దంపతులు చరవాణి ద్వారా ఏఎన్ఎంకిద్వారా సమాచారం ఇవ్వడం స్పందించకపోవడం తదుపరి ఆరవ తారీకు ఉదయం 11 గంటలకు ప్రభుత్వ దవాఖాన అయిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తీసుకురావడం డాక్టర్లు వైద్య సేవలు అందించే సమయంలోనే మృత్యువాత పడటం వంటి ఘటనలు జరిగినప్పటికీ స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిబ్రవరి 12వ తారీకు నందు కేసు నమోదు చేయాలని కేవలం అతి బలవంతంగానే వ్యాధి నిరోధక టీకా వేయించిందని ఏఎన్ఎం సుజాత పై చర్యలు చేపట్టాలని దరఖాస్తు చేసినప్పటికీ ఏఎన్ఎం భర్త ఓ పత్రిక విలేఖరి మరియు రాజకీయ నాయకుల తో సంబంధాలు కలిగిన వ్యక్తి కావడంతో సుజాతపై ఎలాంటి కేసు నమోదు కాకుండా ఉండేందుకు సదరు పోలీస్ వారు మృత్యువాత పడిన శ్రావిక తల్లిదండ్రులకు ఎలాంటి సమాధానాలు చెప్పకపోవడం జిల్లా స్థాయి నాయకులతో పోలీస్ శాఖకు చరవాణి ద్వారా రికమండేషన్లు చేయించడం వంటి తదుపరి కార్యక్రమాలు నిర్వహించటం తదుపరి తమ కుమార్తె ను పొట్టను పెట్టుకున్న ఏఎన్ఎం ను చట్ట ప్రకారం శిక్షించాలని ఫిబ్రవరి 17 వ తారీకు మరల ఫిర్యాదు ఇచ్చినప్పటికీ వైద్యశాల ఏఎన్ఎం సుజాత పై చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖ మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉన్నత స్థాయి అధికారులు సైతం వెనకాడటం నియోజకవర్గంలోని ఓ చర్చినియాంశంగా మారింది.

**ప్రభుత్వ ఏఎన్ఎం సుజాత ను కాపాడేందుకు అధికారుల ప్రజా ప్రతినిధులు భారీ స్థాయిలో ప్రయత్నాలు**

నాలుగు నెలల పసికందును చితివేసిన ఏఎన్ఎం సుజాతను కాపాడేందుకు తమ భర్త (ఒక పత్రిక) విలేఖరి జిల్లాస్థాయిలోని కొందరు రాజకీయ నాయకులతో నిత్యం సంభాషణలో కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అలాగే ఓ మీడియాలో అధ్యక్షుడిగా ఉంటూ కథనాలను ప్రచురించకుండా చేసేందుకు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకొని మీడియా ప్రతినిధులను కట్టడి చేసినట్లు తేటతెల్లమయింది అంతేకాకుండా సోషల్ మీడియాలో కూడా ఎలాంటి పోస్టులు రాకుండా అతి జాగ్రత్తలు పడినట్లు పట్టణంలో భారీ స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి

అంతేకాకుండా అశ్వరావుపేట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పటల్ సూపర్నెంట్ అలాగే జిల్లా అధికారులతో సత్య సంబంధాలను కొనసాగిస్తూ తమ భార్య సుజాతను కాపాడేందుకు విష ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలుస్తుంది అంతేకాకుండా ఇటువంటి ప్రయత్నాల్లో కుల రాజకీయాలను సైతం వెంటేసుకుంటూ అధికారులను భయభ్రాంతులను గురిచేసి పోస్టు మార్టం తారుమారు చేసే విధంగా వరంగల్ ప్రభుత్వ ల్యాబ్ లో అధికారులతో రహస్యంగా చరవాణిల ద్వారా ఒప్పందాలను కుదుర్చుకుంటున్నారని దీనికి భారీగా ముడుపులు చేతులు మారినట్లు విశ్వసనీయ సమాచారం ఏది ఏమైనా అశ్వరావుపేట పట్టణంలోని బడా బాబులు కి ఒక న్యాయం కటిక పేదోడికి మరో న్యాయం లాగా అధికార యంత్రాంగం పనిచేస్తున్నాయని డబ్బుంటే పదిమంది యువకులను హత్య చేసి యదేచ్ఛగా రహదారిపై తిరుగుతున్న చట్టాలు మాత్రం వారికి చుట్టాలుగా పని చేస్తాయని మండలంలోని యావత్తు ప్రజానీకం భారీ స్థాయిలో విమర్శలను కొనసాగిస్తున్నారు.

**అధికార యంత్రాంగం ప్రభుత్వం వైపు ఉంటుందా ! కులాల వైపు పనిచేస్తుందా !**

వ్యాధి నిరోధక టీకా వల్ల మృత్యువాత పడిన బాలిక శ్రావిక తల్లిదండ్రులు ఒక కాపు కమ్యూనిటీకి చెందినవారు మీరు కటికి నిరుపేదలు రోజువారి పని నిమిత్తం స్థానిక ప్రైవేట్ కర్మాగారంలో దినసరిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుంటారు. ఇటువంటి వారి కుమార్తెను ప్రభుత్వ అధికారి అయిన ఏఎన్ఎం సుజాత ను కాపాడేందుకు ప్రభుత్వ అధికారులే అష్ట కష్టాలు పడుతున్నారని తేటతెల్లమవుతుంది నిజానికి విధి నిర్వహణలో ఏఎన్ఎం చేసిన తప్పును కాపాడేందుకు ప్రభుత్వం

అధికార యంత్రాంగం పనిచేస్తుందా ! లేక వ్యాధి నిరోధక టీకా వల్ల చనిపోయిందంటే యా వత్తు ప్రభుత్వానికి ఇబ్బంది కలిగి కార్యక్రమం కొనసాగుతుందా ! అన్న సందేహాలు సైతం మండలంలోని ప్రజానీకానికి పలు అనుమానాలకు దారితీస్తుంది ఇటువంటి ఏఎన్ఎం సుజాతను ప్రభుత్వ పరంగా శిక్షిత్తేనే మృత్యువాత పడిన శ్రావిక తల్లిదండ్రులకు న్యాయం జరిగేదని ఏఎన్ఎం సుజాతను కాపాడేందుకు అధికారి యంత్రాంగం ప్రయత్నాలు చేస్తే శ్రావిక తల్లిదండ్రులకు అన్యాయమే జరుగుతుందని మండల ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు రాబోయే పోస్టు మార్టం లో ఎలాంటి తేడాలు ఉంటాయో వేచి చూడాలి మరి !

## సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు

# నలుగురు అరెస్ట్, ఒకరు పరారీ



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడి

సిరిసిల్ల టౌన్ మార్చ్ 3 (తెలంగాణ పత్రిక) సిరిసిల్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలు వెల్లడించారు. ఆన్లైన్ సెంటర్లే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఐదుగురుపై కేసు నమోదు అయినట్టు, ఇందులో నలుగురిని అరెస్టు చేయగా ఒకరు పరారీలో ఉన్నట్టు వెల్లడించారు. ఈ నిందితులపై దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పి లో నమోదైన 54 పిటిషన్లలో 30 లక్షలకు పైగా మోసాలు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి ఆరు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు నిందితులలో దాసరి మురళి (45 )భీమండి మహారాష్ట్ర చెందినవాడని, ఇతనిది రామడుగు మండలం వెదుర గ్రామమని ఇతడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మిగతా వారిలో విలేజ్ పటేల్ (30 )బి వండి, చిరాకు రమేష్ పెథాయ్ (25) భీమండి, జితేంద్ర సోమా భాయ్ (43) భీవండీ, నీలేష్ జై సింగ్ (34) పద్మనగర్ భీమండి లను అరెస్టు చేసినట్లు తెలిపారు. మహారాష్ట్ర భీమండి కి చెందిన దాసరి మురళి అనే వ్యక్తి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహించుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని ఈ నిందితులతో ఒక ముఠాగా ఏర్పడి నట్లు తెలిపారు. ఆన్లైన్ సెంటర్లను లక్ష్యంగా చేసుకొని ముందుగా సెంటర్ వ్యక్తులకు కాల్ చేసి తనకు తాను పరిచయం చేసుకొని లావాదేవీలు నడుపుతూ నమ్మించే ప్రయత్నం చేసేవారన్నారు. వచ్చిన నగదును ఐదుగురు పంచుకుంటూ మోసాలకు పాల్పడ్డారన్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారంలో ఒక ఆన్లైన్ సెంటర్ ను సిరిసిల్లలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను లక్ష్యంగా చేసుకొని దాసరి మురళి అని నిందితుడు చీర్లవంచకు చెందిన వినుకొండ మహేష్ అని వ్యక్తికి ఫోన్ ద్వారా డాక్టర్ గా పరిచయం చేసుకొని మోసాలకు పాల్పడ్డారన్నారు. ఈ ఐదుగురు నిందితులను వెనక ఉండి ప్రధాన పాత్ర పోషించిన గుజరాత్ కు చెందిన కీలక నిందితున్ని పట్టుకోవడానికి స్పెషల్ టీం ఏర్పాటు చేసి నట్లు త్వరలో వారిని పట్టి వేయడం జరుగుతుందన్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, సైబర్ సెల్ టీం జునైద్, గంగిరెడ్డి ,మహేష్, వేములవాడ పట్టణ ఎస్సై ప్రేమానందం, సంపత్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. మీడియా సమావేశంలో వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఎస్ఐ ప్రేమానందం, సైబర్ ఎస్సై జునైద్ లు పాల్గొన్నారు.

## ఇదేమి స్నేహం

# ఎస్సై రామ్మూర్తి సారు..!?




మొదటి పేజీ తరువాయి

అశ్వరావుపేట మార్చి 3 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణ స్థానిక పోలీస్ స్టేషన్ నందు అమాయక దళిత బిడ్డను ఎస్ ఐ రామ్మూర్తి ఓ కోడిపుంజు చోరీ కేసు అని చెప్పి ఎంక్వయిరీ పేరుతో గత 10 రోజుల నుండి స్టేషన్ కి పిలిపించి నరక యాతన చూపిస్తూ తమ స్నేహితుడు కోసం బాధితుడును టార్చర్ పెట్టడం విద్యుత్ షాకులు ఇచ్చి నరకం చూపించడం తమ పరిధి కాని వ్యవహారంలో తలదూర్చి స్నేహం కోసం అమాయకుడ్ని నడవలేని పరిస్థితికి తీసుకు రావటం చేయటం స్టేషన్ నందు థర్డ్ డిగ్రీ స్పెషలిస్టు అన్న భావంతో చిత్రహింసను గురిచేస్తున్న ఘటన గత రెండు రోజుల నుంచి మండలంలో సంచలనం సృష్టిస్తుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారవారిగూడెం గ్రామానికి చెందిన దాసరి అప్పారావు అనే వ్యక్తి తమ ఎంతో ప్రేమగా పెంచుకున్న కోడిపుంజును అదే గ్రామానికి చెందిన కలపాల నాగరాజు తండ్రి పోలయ్య ను అనుమానితుడిగా భావించి గత పది రోజుల క్రితం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది ఇటువంటి ఫిర్యాదుతో స్టేషన్ ఇన్చార్జి అధికారి అయిన రామ్మూర్తి దర్యాప్తు పేరుతో కలపాల నాగరాజును రెండు రోజులుగా కేసును ఒప్పుకోవాలని ఒత్తులు తెస్తూ ఒప్పుకొని ఎడల కలపాల నాగరాజు కు విద్యుత్ షాకు ను ఇచ్చి నడవలేని పరిస్థితికి తీసుకువచ్చి తమ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఇంటికి తీసుకెళ్లవలసిందిగా చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ గురి అయ్యి స్థానిక పోలీస్ స్టేషన్ నందు రావటం తదుపరి బాధితుడైన కలపాల నాగరాజును స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తరలించడం అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు భార్య మమత తెలపడం జరిగింది

**పాత కక్షలలో స్నేహితుడు కోసం విద్యుత్ షాకు ఇచ్చిన ఎస్ఐ రామ్మూర్తి**

గత అసెంబ్లీ ఎన్నికల్లో నారవారి గూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎమ్మెల్యేగా పోటీ చేయటం జరిగింది ఇటువంటి సందర్భంలో ఎన్నికల సమయం నందు కలపాల మంగరాజు అనే వ్యక్తి ఎన్నికల లో గ్రామంలోని ఓ స్కూలు నందు ఓటు వినియోగించుకొని తిరిగి ప్రయాణం చేసే సమయంలో పోలింగ్ కేంద్రం ఆరుబయట ఉన్న పోలీస్ వ్యక్తితో సంభాషణ కొనసాగిస్తున్న సందర్భంలో అదే గ్రామానికి చెందిన అసెంబ్లీకి పోటీ చేసిన వ్యక్తి స్కూల్ గేటు ను తమ కాలు తో అమాంతం తనతో నాగరాజు చేతి వేళ్ళు గేట్లో ఉండటం తదుపరి చేతి వేళ్ళు



ఇరగటం ఇటు ఘర్షణ సమయంలో అప్పట స్థానిక ఎస్ ఐ రాజేషు సంఘటనా స్థలానికి చేరుకొని అట్టి తగాదాలను శాంతింప చేయడం జరిగింది ఇటువంటి ఘటనలో అసెంబ్లీకి పోటీ చేసిన వ్యక్తి ప్రస్తుతం స్టేషన్ ఇన్చార్జి అధికారి అయిన రామ్మూర్తికి మంచి స్నేహబంధం కలిగి ఉండటం అప్పటికక్షే ప్రస్తుతం కేసు ఒప్పుకోవాలంటే అమాయక నాగరాజును చిత్రహింసలు గురి చేయటం జరిగిందని కుటుంబ సభ్యులు తెలపడం జరిగింది

**జిల్లా ఎస్పీ ఆఫీసులో ఫిర్యాదు చేసిన భార్య మమత :** ఒక స్నేహితుడు కోసం రాజ్యాంగం విరోధంగా ట్రాక్చర్ పెట్టటం విద్యుత్ షాక్ ఇచ్చి నరకం చూపించడం పరిధి కాని వ్యవహారంలో చిత్రహింసలు గురి చేయటం స్టేషన్ నందు థర్డ్ డిగ్రీ స్పెషలిస్ట్ అనే భావనతో అహంకారంతో నడుచుకున్న ఎస్ఐ రామ్మూర్తి పై భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో భార్య మమత రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపిన తెలిపినారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాజ్యాంగం విరోధంగా నడుచుకుంటున్న ఫ్రెండ్లీ పోలీస్ ఎస్ఐ రామ్మూర్తిని వెంటనే విధులు నుండి తొలగించాలని శాశ్వతంగా ఉద్యోగాన్ని దూరం చేయాలని అవసరమైతే మానవ హక్కులను కలిసేందుకైనా సిద్ధపడతామని కుటుంబ సభ్యులు మీడియా ముఖంగా తెలపడం జరిగింది

# ప్రజలు అభిమానించిన మనిషి "ఆది"

## వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మక కథనం



మొదటి పేజీ తరువాయి

రాజన్న సిరిసిల్లజిల్లా బ్యూరో. మార్చ్1. ( తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు నియోజకవర్గాలు సిరిసిల్ల, వేములవాడ, రెండు నియోజకవర్గాలు. ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న విషయం తెలిసిందే .వస్త్ర పరిశ్రమ కేంద్రంగా సిరిసిల్ల అభివృద్ధిలోకి వస్తే. వేములవాడ దక్షిణ కాశీగా ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రాచుర్యంలో ఉన్నది. వేములవాడ, కొనరావుపేట్, చందుర్తి, రుద్రంగి మండలాలతోపాటు జగిత్యాల జిల్లా పరిధిలోని కథలాపూర్ మండలాన్ని విస్తరించి వేములవాడ నియోజకవర్గం ఉంటుంది. నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుంచి వేములవాడ నియోజకవర్గాన్ని ఓ అపవాదు వెంటాడుతూ వస్తున్న విషయం తెలిసిందే.

వేములవాడ శాసనసభకు ప్రాతినిధ్యం వహించేవారు ఎవరు స్థానికంగా ఉండకపోవడం చూస్తూ వచ్చిన స్థానికులకు స్థానికుడే అందుబాటులో ఉండి ప్రజాసేవలో ముందు వరుసలో ఉన్న పరిస్థితిని ఇప్పుడు వేములవాడ నియోజకవర్గ ప్రజలు చూస్తున్నారు. గతంలో ప్రజలు ఎవరు స్థానిక శాసనసభ్యులను కలవాలన్న కలకల గానే మిగిలిపోయిన పరిస్థితి ఉంది.

**ఆది నుంచి ప్రజల పక్షమే.**

వేములవాడ నియోజ వర్గం నుండి పలుసార్లు పోటీలో ఉండి ఓటమిపాలైన ఎప్పుడు ప్రజల వెంటే ఉంటూ వచ్చారు ఆది శ్రీనివాస్. శాసనసభ్యులు ప్రస్తుతం ఆది శ్రీనివాస్ కొనసాగుతున్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలను సందర్శిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి పునాదులు వేస్తున్నారు. అభివృద్ధిలో అట్టడుగున పడిపోతుందన్న ప్రజల భయాలను తొలగిస్తూ రాష్ట్రంలోని వేములవాడ సిరిసిల్ల, నియోజకవర్గలను అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడుతున్న పరిస్థితి చూడవచ్చు. వేములవాడ ఆలయ అభివృద్ధి పనులతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో నడుస్తున్న పరిస్థితి ఉంది. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఎన్నో పనులు తిరిగి కొనసాగుతున్నాయి.

బిఆర్ఎస్ ఆధిపత్యం నుంచి కాంగ్రెస్ సంక్షేమం దిశగా...

వేములవాడ నియోజకవర్గం నుంచి వరుసగా ప్రాతినిధ్యం వహించిన చిన్నమనేని రమేష్ బాబు, బిఆర్ఎఫ్ నుంచి శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన పరిస్థితి ఉంది. ఇప్పటివరకు ఒక ఉపఎన్నికతో పాటు మూడు సాధారణ ఎన్నికలు జరిగాయి. 2023 సాధారణ ఎన్నికల్లో వేములవాడ పట్టణానికి చెందిన ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నుంచి విజయ బావుటాను ఎగురవేశారు. బహుశా స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న శాసనసభ్యుడిగా ఆది శ్రీనివాస్ ప్రజల అభిమానాన్ని చురగొన్నారు. నియోజకవర్గం లోని ప్రజలు ఆది శ్రీనివాసును సొంత కుటుంబ సభ్యులు వరుసలు పెట్టి ఇప్పటికి పిలుస్తారు అంటే ఆయన ఎంతగా ప్రజలతో మమేకం అయ్యారు అర్థం చేసుకోవచ్చు.

వేములవాడ, సిరిసిల్ల, నియోజకవర్గలో లో విక్రుతంగా పర్యటిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని నేత కార్మికుల వృత్తి భద్రత కోసం ఏర్పాటు చేసిన నూలు డిపో విషయంలో ఆది శ్రీనివాస్ తీసుకున్న ప్రత్యేక ఇటు సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలోఎప్పుడు రుణపడి ఉంటామని తెలుపుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన బతుకమ్మ చీరల ఆర్డర్ల ఉత్పత్తులకు సంబంధించి బకాయిలు విడుదల కావడం కోసం ఆది ప్రత్యేక తీసుకున్నారు. ఫలితంగా బకాయిలు వీడియోలు కావడం నేతన్నాల్లో హర్షం నింపింది.

వేములవాడ నియోజకవర్గ పరిధిలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించడంలో ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. గతంలో తమ సమస్యలు చెప్పుకుందామంటే జెమినీలో ఉన్న రమేష్ బాబు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నుంచి కూతబెట్టి దూరంలో అందుబాటులో ఉన్న "ఆది"తమకు అందుబాటులో నే ఉన్నాడన్న భావన నియోజకవర్గం ప్రజలు కనిపిస్తోంది. ఎంతైనా స్థానికుడు స్థానికుడి అన్న భావన ప్రజలలో విస్తృతంగా కనిపిస్తుంది.ప్రజలు అభిమానించిన మనిషి "ఆది"



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# "బాబోయ్ బాసరనా"..?!

## పరీక్షలు సమీపిస్తున్న వేళ దర్శనానికై వెళ్తే జేబులు గుల్ల..?"



మొదటి పేజీ తరువాయి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–(బాసర)–మార్చి 3:–** దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆశీస్సులు ఉంటే తప్పకుండా తమపిల్లలు చదువుల్లో రానిస్తారని నమ్మకం ప్రజల్లో తరతరాల నుండి నాటుకుపోయిందని అందరికి తెలిసిన విషయమే. అందుకు అమ్మవారు ఆమె కృపాకటాక్షాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నా..అక్రమార్కుల వల్ల ఆతల్లి సైతం తన బిడ్డలకి చదువును ప్రసాదించలేకపోతున్నని అమ్మవారు సైతం బాధపడుతున్నట్టు అనిపిస్తోందని పలువురు నమ్ముకున్న జ్ఞానసరస్వతి అమ్మవారిని తలుచుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అలా ఆచదువుల తల్లి చెంతకు వచ్చి అక్షరాభ్యాసం, ఈ నెలలో పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పరీక్షల హాల్ టికెట్లు ఆ దేవత మూర్తి ముందు ఉంచిఆశీర్వాదాలు తీసుకుంటే మంచి మార్కులు వస్తాయనే ఆశతో మరికొంతమంది తమ పిల్లలను తీసుకుని అమ్మవారి ఆలయానికి సమయం ఇది. అలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, పలు రాష్ట్రాల నుండి వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి సీసీ కెమెరాలు సైతం అడుగడుగున ఉంచినప్పటికీ బయట ఉన్న దొంగలు ఏవైనా వస్తువులను దొంగలిస్తారేమో అనే కోణంలో నిఘా ఉంచినప్పటికీ.. "గుడిలో లింగాలను మింగే బడా భక్తులు" ఉన్నారనే సంగతి మరిచారని ఆదివారం కనిపించిన దృశ్యాలు చూస్తే అర్థమవుతుంది. భక్తుల జేబులు ఖాళీ చేస్తూ కొంత మంది నిర్దాక్షిణ్యంగా దోచుకుంటుంటే మరి కొంతమంది ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ చేతివాటాన్ని చూపిస్తున్నారు. పదవ తరగతి, మరియు ఇంటర్ పరీక్షలు ఈ నెలలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుండి ఆయా పాఠశాలల మరియు కళాశాలల యాజమా న్యాలు మరి కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలనుతీసుకువచ్చి ఆచదువుల తల్లి ఆశీస్సులు పొందాలని కోరుకునే వారికి "బాబోయ్ బాసర" అనేలా భయాన్ని కల్పిస్తూ భక్తుల జేబులు ఖాళీ చేసేస్తున్నారు. శ్రీజ్ఞాన సరస్వతి ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులసౌలభ్యం కొరకు అక్షరాభ్యాసానికి ఉపయోగపడే పలక మండపం నుండి అమ్మవారికి అందించే పూల వరకు అమ్ముకునేందుకు ఆలయ అధికారులు టెండర్లు వేసి మరి కొన్ని దుకాణాలను నెలకొల్పారు. అలా అనిఆలయ నియమ నిబంధనలను ఉల్లంఘించి భక్తుల నుండి ఎలాంటిఅదనపు వసూలు చేయరాదని చెప్పుకొచ్చారు.

ఆనియమాలు అధికారులు చెప్పిన నిబంధనలు తుంగలో తొక్కుతూ ఎవరు అలాంటి ప్రయత్నాలు చేయకపోవడం సరి కదా అసలు ఎవరు ఎంత వసూలు చేస్తున్నారనేది ఇప్పటివరకు బయటకి రాకపోవడం (రానికవ్వకపోవడం) ఎవరి వల్ల ఇది సాధ్యమవుతుందో ఎవరికి అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోతోంది.

**భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత తో ఉన్నారా.. లేక రాబందుల్లా పీక్కుతున్నదానికా....!?**

ఇంత జరుగుతున్నప్పటికీ ఆలయ అధికారులకి తెలియదా అనే అనుమానం రాకపోదు. అయినప్పటికీ ఆలయ అధికారులు అటువైపుగా కన్నెత్తి చూడడం లేదు అనడానికి నిలువెత్తు నిదర్శనంగా "తెలంగాణ పత్రిక" సంపాదించిన ఆధారాలు మీరు ఈ వార్తలో చూడవచ్చు.




భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఉండేందుకు నిత్యం ఆలయ సిబ్బంది హెూంగార్డులు ఆలయ పరిసరాల్లో విధులు నిర్వహిస్తుంటారు. కానీ ఆ విధుల మాటున దాగి ఉన్న అక్రమాల చిట్టా విప్పితే మాత్రం నెలకి సరిపడా జీతాన్ని ఒక రోజులో సంపాదిస్తున్నారనే విషయం ఎంత మందికి తెలుసు..!? ఎందుకంటే ఇలాంటి సందర్భాలలో ముఖ్యంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో సంవత్సరంలో దాదాపుగా శ్రీ వ్యాస పౌర్ణమి, దసరా నవరాత్రి ఉత్సవాలు, వసంత పంచమి వేడుకలు, మహాశివరాత్రి ఉ



త్సవాలు,ఇలాసంవత్సరంలో ముఖ్యమైన పండుగలువస్తూనే ఉం టాయి. అలాంటి సందర్భంలో వేల జనంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడుతూ ఉంటుంది. అలా వస్తున్న భక్తుల రద్దీయే అక్రమార్కుల పాలిట వరంలా మారుతోందని చెప్పక తప్పడం లేదు. ఇందులో ప్రస్తావించాల్సిన ముఖ్య పండుగలు సంవత్సరంలో నాలుగు పెద్ద మొత్తంలో నిర్వహిస్తుంటారు. కానీ సంవత్సరం మొత్తం మీద చాలామంది భక్తులు అమ్మవారి దర్శనానికై గోదావరి నది తీరాన వెలసిన శివాలయం వద్ద నుండి, వేదవాసమహర్షి ఆలయం, దత్తాత్రేయ స్వామి ఆలయం, వ్యాస గుహ, మహంకాళి దేవాలయము, జ్ఞాన సరస్వతిదేవాలయానికి కాస్త దూరంలో ఉన్న శ్రీవేదవతి శిల ఇలా పలుచోట్ల చూడదగిన ప్రాంతాలలో భక్తులు చూసేందుకు సంవత్సరం అంతా వస్తూనే ఉంటారు. కానీ ఆ భక్తులకు బాసర అమ్మవారి ఆలయానికి చేరుకొని ఇంటికి వెళ్లే వరకు తెలియదు వారి జేబు ఎంత గుల్లయిపోయిందో అని..

**ఇదంతా ఎలా జరుగుతోంది–ఇలాంటివాటిపై అధికారులు,దేవాదాయశాఖ పట్టింపు అంతంత మాత్రమేనా..!?**

భక్తుల రద్దీ కనిపించితే చాలు అప్పటికప్పుడు రేట్లు పెరిగిపోతాయి కారణం అరిగేవారు కరువైపోయారు. పర్యవేక్షించే అధికారులు వారి పనుల్లో నిమాగ్నమైపోతారు. అందుకే ఆలయానికి వచ్చేభక్తుల వస్తువులతో పాటు చివరికి చెప్పుల స్టాండ్ సైతం అందుబాటులో ఉంచారు ఇంతవరకు బాగానే ఉన్నా సెల్ ఫోన్ షాపులో భక్తులు దర్శనానికి లోపలికి వెళ్లే ముందు ఒక సెల్ ఫోన్ కి 20 రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. అందుకు ఆ దుకాణ యజమాని సైతం ఒక రసీదును



డబ్బులిచ్చానుగా మరి ఎందుకు ఆలస్యం అవుతోంది.?

అందిస్తాడు. దర్శనం అనంతరం తిరిగి వచ్చి ఆ రసీదును చూయించినట్లయితే తిరిగి ఆసెల్ ఫోన్ భక్తులకి అందజేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అలా జరగడం లేదు దర్శనం చేసుకుని వచ్చి రసీదును చూయించిన ముందు ఎంత చెల్లించామో తర్వాత కూడా అంతే చెల్లించాలి లేదంటే మన సెల్ ఫోన్ మన చేతికి రాదు. అలా పెట్టేటప్పుడు 20 రూపాయలు తీసుకునేటప్పుడు మరో 20 రూపాయ లు ఒకభక్తుని వద్దనుండి తీసుకుంటుంటే వేలల్లో భక్తులు దైవ దర్శనానికి వస్తుంటారు. అలాఒక్కొక్కరి సెల్‌ఫోన్ డబ్బులు 40రూపాయల చొప్పున తీసుకుంటే సంవత్సరం పొడవునా లక్షల భక్తులు వస్తుంటారు. మరి ఒక్కరి 40రూపాయలను చూస్తేనే ఇలా ఉంటే ఉదా:– కేవలం 5000 వేల భక్తులకి సంబంధించిన రూపాయల ఎంతవ్వాలి.

అలాంటప్పుడు వారి వస్తువులకి ఖరీదు కట్టి టెండర్ వేసిన యజమాని అమ్మవారి సాక్షిగా నిజాయితీగా వ్యవహరించాల్సింది పోయి అదనంగా వసూలు చేయడానికి చూస్తుంటే ఎంతలా దోచుకుంటున్నారో స్వయంగా వెళ్లి చూస్తే తప్ప ఎవరికీ తెలియదు. శ్రీ వేద వ్యాస మహర్షి నెలకొల్పిన శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకి ఆలయంలో దేవి దర్శనం అనంతరం కనీసం ఆ మహర్షి కొలువై ఉన్న గుహలోకి వెళ్లి దర్శనం చేసుకోవాలన్న కూడా 5 రూపాయలు చెల్లిస్తే తప్ప ఆ మహర్షి దర్శనం జరగడం లేదు.

**క్యూలైన్లైన్లో నిలబడి ఉన్నవారే అక్రమర్కులపాలిట వరమైపోతోంది..**

సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎక్కడ ఎంత చెల్లించాలో తెలియక భారీ క్యూలైన్ లో నిలబడలేక అవస్థలు పడుతుంటే హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కొంతమంది వేరే వారి చేత కొన్ని డబ్బులు ఇప్పిస్తే ప్రత్యేకంగా లోనికి పంపిస్తాం అనేలా ఆశ చూపుతారు దాంతో చాలామంది క్యూలైన్లలో నిలబడలేని పరిస్థితుల మధ్య ఎంతో కొంత చెప్పి అమ్మవారి దర్శనానికై వెళుతున్నారు. ఆలయ ప్రాంగణం అంతా సీసీ కెమెరాలతో నిండిపోయి ఉన్నప్పటికీ ఎవరు ఎక్కడ భక్తుల దగ్గర నుండి డబ్బులు తీసుకుని లోనికి పంపిస్తున్నారు తెలియదా అధికారులకి అంటే ఏమో..! అనేలా ఒక మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయే పరిస్థితి ఇది. తూర్పు ద్వారం వద్ద ఉన్నటువంటి హెూంగార్డులు లోనికిపంపిస్తారు. ఆలా అని ఆ ఒక్కచోటే కాదుఅన్నింటి అదే తంతులా ఉంటుంది. ఆలా ద్వారం దగ్గర కానీ ఆలయం లోపల ఉన్నటువంటి మరికొంతమంది హెూంగార్డులు కనీసం వారి పేరును తెలుపబడే బ్యాడ్జీలు లేకుండానే హెూంగార్డు వేషం వేసుకొని అక్రమంగా మూడో కంటికి (సీసీ కెమెరాకి) చిక్కకుండా 300 నుండి 1500 రూపాయల వరకు వసూలు చేస్తూ కొంతమంది భక్తుల కుటుంబాలను 5నిమిషాల్లో దర్శనమయ్యేలా చూస్తున్నారు. ఎంత దొంగ చాటుగా భక్తుల వద్ద నుండి డబ్బులు తీసుకుని లోనికి పంపించే ప్రయత్నం చేసినప్పటికీ అదంతా సీసీ కెమెరాలు రికార్డు అవ్వక ఉంటుందా..!! నిఘా కెమెరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు మరి అందులో ఏం చూస్తున్నట్లు..! అనే అనుమానం రాకపోదు. 300 ఇస్తే కాస్త లేట్ అవుతుంది. అదే ఇంకాస్త పెంచి 1000 వరకు ఇస్తే 5గంటల పాటు క్యూ లైన్‌లో ఉన్న భక్తుల కంటే అర నిమిషంలో అమ్మవారి దర్శనం అయ్యేలా దగ్గరుండి మరి తీసుకెళ్తున్న సందర్భాలు అమ్మవారి ఆలయంలో కనిపిస్తున్నాయి. అలాంటి చిత్రాలనే "తెలంగాణ పత్రిక" సంపాదించింది. ఒకానొక సమయంలో భక్తులు డబ్బులు ఇచ్చిన తర్వాత వారికి దర్శనం ఏ కాస్త ఆలస్యంగా జరిగినప్పటికీ స్థానికంగా పనిచేసే హెూంగార్డులకి తిట్ల పురాణంతో సరి పెట్టేస్తున్నారు. అందుకు "హెూంగార్డులు సైతం ఏమనుకోకండి తొందరగా పంపించే ప్రయత్నం చేసాము కానీ కాస్త ఆలస్యం అయింది అనేలా భక్తుల వద్ద క్షమాపణలు కోరుకోవాల్సిన దుస్థితి" ఏర్పడుతోంది.

ఇలాంటి వార్తలు బాగానే చూసాము మమ్మల్ని అనేవారెవరు మరియు అధికారులు కూడా ఇలా సర్వసాదా రనం అనుకుని చంకలు గుద్దుకుంటే పప్పులో కాలేసినట్లే.. పక్కా సమాచారంతోనే ఈ వార్త ప్రచురణ అవుతోంది. కాదు అనుకుంటే మీరు బిగించిన మూడోకన్ను (సీసీ) సాక్ష్యం. ఒకవేళ అందులోను లేకపోతే మరి ఎన్ని సీసీ లను ఎటువైపు మళ్ళించారో పురాలోచించుకోవాలి. అయినా ఏమి కాదులె అనుకుంటే **"తెలంగాణ పత్రిక"** సంపాదించిన వీడియోలు, భక్తుల మాటలు, మరికొన్ని చిత్రాలు ఇలా వివరాలైతే ఉంటాయిగా..

**ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటారా..లేకా..!?**

వందల కిలోమీటర్ల దూరం నుండి అమ్మవారి దర్శనానికై వస్తున్న భక్తులకి ఇలాంటి అసౌకర్యాలు కలిగినప్పుడు తప్పకుండా భక్తులు ప్రశ్నిస్తారు. కానీ ఇక్కడ అలాంటి పరిస్థితి కనిపించదు. ఎందుకంటే ఎవరిని ప్రశ్నించాలో అర్థం కాని పరిస్థితి. ఇలా ఎందుకు అని అడిగితే అక్కడ సమాధానం చెప్పే వ్యక్తి ఒక అధికారిలా వ్యవహరిస్తుంటాడు. అందుకే మహాశివరాత్రి సందర్భంగా "తెలంగాణ పత్రిక" ద్వారా "పేద మధ్యతరగతి కుటుంబాలకు దేవుడు దూరం అవుతున్నాడా..!?" అనే శీర్షికన కొన్ని విషయాలను ప్రస్తావిస్తూ దేవాలయాలలో ఆలయ అభివృద్ధి పేరిట ఇష్టారీతిన పలు పూజలకి సంబంధించిన రుసుములు పెంచేస్తూ భక్తులు రావాలంటేనే భయపడేలా చేస్తున్నారని రాసుకొచ్చింది. ఒకవేళ అదే జరిగితే రానున్న రోజుల్లో దేవాలయాలకి భక్తుల రాక తగ్గిపోతే 100కి 100శాతం దేవాదాయ శాఖ అధికారుల ఆసత్వమే ఇందుకు కారణం అవుతుంది. అందుకే బాసర నుండి వెళ్లే భక్తులు "జిల్లాకలెక్టర్ అయినా దృష్టి పెడితే" బాగుంటుందని అంటూ "తెలంగాణ పత్రిక"తో "బాబోయ్ బాసర" అంటూ వెళ్ళిపోతుంటే.. ఈవార్త రాయడానికి ఎంతలా ఆలోచించి రాయాల్సి వచ్చిందో ఒకసారి ఆలోచిస్తే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు ఆత్మ పరిశీలన చేసుకుని "హిందూ" దేవాలయాలకు వచ్చే భక్తులను దూరం చేసుకోకుండా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని "తెలంగాణ పత్రిక" తో పాటు భక్తులు వేడుకుంటున్నారు.




డబ్బులు ఇచ్చాక లోపల ఎందుకంత లేట్ చేసారు. అని ప్రశ్నిస్తున్న వ్యక్తి

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు...

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి - రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి - ఎత్తిపోతల పథకాలకు,వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు - రిజర్వాయర్‌ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి. - యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 03:**చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా,నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లాకలెక్టర్ లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ..యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని,పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరుచివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు.సిద్దిపేట,జనగామ, నల్గొండ,సూర్యాపేట,యాదాద్రి, వనపర్తిమొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టునుంచివిడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2,నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కిందనిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు.రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు.ఎత్తిపోతల పథకాలకు,వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయ, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వైద్య, ఉపాధి సౌకర్యాలను వినియోగించుకోవాలి

## - సెక్స్ వర్కర్ ల హక్కుల దినోత్సవం సందర్బంగా వివరాలు తెలిపిన-ఎం.ఎస్.ఈ.ఈ. అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి3: నిజామాబాదు లో ఏర్పాటు చేసిన సమావేశంలో సెక్స్ వర్కర్లు కారణాలేవైనా ఈ వృత్తిని ఎంచుకోని కుటుంబ పోషణ చేసుకోవడం జరుగుతుందని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. కుటుంబ పోషణతో పాటు తమ ఆరోగ్య రీత్యా, కుటుంబ పోషణ కోసం ఆర్థిక సహాయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వైద్య, ఉపాధి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే భవిష్యత్ తరాలు ఈ వృత్తిలోకి రాకుండా చూసుకునే బాధ్యత మీపై ఉందని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలోని న్యూ అంబేద్కర్ భవన్ లో అంతర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏం.ఎస్.ఈ.ఈ. అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ యాదవ్ ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, డి. పి. ఏం., డి. ఏ. సి.పి యు. సుధాకర్, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇతర కారణాలతోనైనా ఈ వృత్తిలోకి రావడం జరిగిందన్నారు. ఈ వృత్తి ద్వారా మీ కుటుంబ బాధ్యత పోషణ చేస్తున్నప్పటికీ మీ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని సూచించారు. ఎయిడ్స్ బారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరియు వైద్య శాఖ డీ.హెచ్. ఈవెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ఎయిడ్స్ పరీక్షల అంబులెన్స్ జిల్లా కలెక్టర్ జిల్లా ఆధ్వర్యంలో తీసుకు రావడం జరిగిందన్నారు. అయితే ఈ అంబులెన్స్ ద్వారా పరీక్షలతో పాటు లైంగిక సమస్యలు మరియు కౌన్సిలింగ్ అలాగే ఇతర సమస్యలు ఓ ప్రణాళికాబద్ధంగా పరీక్షించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్న వారి ఆరోగ్యల దృష్ట్యా జీవనోపాధి కోసం ఆర్థిక సహాయం కొన్ని లక్షల్లో వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల వారు ఈ వృత్తిలోకి రాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎంత కృషి చేసిన మీపై ఆధారపడి ఉంటుందన్నారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య మాట్లాడుతూ చిన్న మధ్య తరహా వ్యాపారాలు నడిపించుకునేందుకు కూడా ప్రత్యేక పథకం ద్వారా 50 వేల రూపాయలనుండి 5లక్షల వరకు కూడా ఆర్థిక సహాయం అందించేం దుకు కృషి చేస్తుందన్నారు. సమాజంలో అందరితోపాటు మీకు సమానమైన హక్కులు ఉన్నాయని మీ హక్కులను హరించే హక్కు లేదని ఇటీవలే సుప్రీంకోర్టు సైతం తెలియపరచడం జరిగిందన్నారు.

ఏం.ఎస్.ఈ.ఈ. ఇందులో భాగంగాపథకం ద్వారా నిజామాబాద్ అదిలాబాద్ జిల్లాల నోడల్ అధికారి రాజేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ 5 లక్షల వరకు మైక్రో బిజినెస్ పథకం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అలాగే ముద్ర పథకం ద్వారా 50000 వరకు 10 లక్షల వరకు స్టేట్ ఆఫ్ ఇండియా ఉమెన్ కోటి రూపాయల వరకు వరకు, మ్యానుఫ్యాక్చరింగ్ పథకం కింద 50 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో ఇండస్ట్రీ విభాగం అనేది ఉంటుందని ఆ విభాగం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆర్థిక సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

అలాగేఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారి సుధాకర్, మరియు నిజామాబాద్ అదిలాబాద్ క్లస్టర్ ప్రివెన్షన్ అధికారి మోయిజ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ 95 గురించి తెలియజేశారు. ఈ మిషన్ 95 అనేది హెచ్ఐవి ఉందా లేదా అనేది పరీక్షలు చేయడం అలాగే ఉన్నవారు ఎప్పటికప్పుడు మెడిసిన్ తీసుకోవడం జాగ్రత్తలు పాటించడం మరొకరికి సోకకుండా భవిష్యత్ తరాలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక డ్రైవ్‌నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు జి ఎన్ ఎం బాలరాజ్, జి ఎన్ ఎం మౌనిక, కౌన్సిలర్ అన్విత అకౌంట్స్ అధికారి విజయ్ కుమార్, పారా లీగల్ వాలంటరీ జీవన్ రావు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిని వరలక్ష్మికి ఉపాధ్యాయులు ఆమోస్ సైకిల్ అందజేత



**వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 03 తెలంగాణ దినపత్రిక**వెల్దుర్తి మండలం మానేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని వరలక్ష్మికి పాఠశాల ఉపాధ్యాయులు ఆమోస్ సోమవారం సైకిల్ బహుకరించారు. వరలక్ష్మి అనే బాలిక పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతూ ప్రతిరోజు మూడు కిలోమీటర్ల మేర అందుగులపల్లి నుండి కాలి నడకన వస్తుండడంతో విషయం తెలుసుకున్న ఉపాధ్యాయుడు తన వంతుగా సైకిల్ బహుకరించారు. అనంతరం వాలీబాల్ లో ప్రతిభ కనబరిచిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని నందినికి సర్టిఫికెట్ అందజేసి ఎంఈఓ యాదగిరి అభినందించారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతారాం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య తదితరులు పాల్గొన్నారు



# నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని ఢీ కొట్టిన కారు

## - అక్కడికక్కడే యువకుడి మృతి

**రాజేంద్రనగర్ ప్రతినిధి, మార్చి 03, తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి లో ఘోరం చోటు చేసుకుంది రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న యువకుడిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగ్ వివేకానంద నగర్ కాలనీ లో చోటుచేసుకుంది. నార్సింగి పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం శ్రీనివాస్ (30) అనే వ్యక్తి ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్ గా చేస్తూ జీవనం కొనసాగిస్తుండగా సోమవారం నాడు రాత్రి 10:30 గంటల సమయంలో కిరాణా షాప్ నుండి ఇంటికి వెళుతుండగా వివేకానంద నగర్ కాలనీలో వద్ద టాటా హరియస్ అనే కారు వెనుక వైపు నుండి శ్రీనివాస్ ను ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.అది



చూసిన స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పరిశీలించి చూడగా అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు నిర్ధారించారు. చనిపోయిన వ్యక్తి ఫోన్ ఆధారంగా తన భార్య శిరీష కు జరిగిన విషయం తెలుపగా సంఘటన స్థలానికి కుటుంబ సభ్యులతో అక్కడికి చేరుకుని కన్నీటి పర్యంతరమయ్యారు. ఇట్టి విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. చనిపోయిన శ్రీనివాస్ మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు.

# మెదక్ జిల్లా పోలీస్ సిబ్బందికి నేనున్నా.శబాష్ మెదక్ జిల్లా ఎస్పీ పోలీస్

## -పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వీరప్పఅనారోగ్య సమస్య బాధపడుతూ మరణించడంతో వారి కుటుంబానికి బాసటగా నిలిచిన మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**తెలంగాణ పత్రిక మార్చ్ 3** మెదక్ జిల్లా ప్రతినిధి మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వీరప్ప గారు హెచ్ సి- 1160 అనారోగ్యం కారణంగా 27-11-2024 నాడు మరణించారు. దివంగత హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భార్య శ్రీమతి నాగప్పగారి బుజ్జమ్మ గారికి భద్రత ద్వారా విడుదలైన 8 లక్షల రూపాయల ఎక్సగ్రేషియాను మరియు విడో ఫండ్ 10 వేలు మరియు కార్పస్ ఫండ్ 50 వేల రూపాయలను చెక్ రూపంగా జిల్లా ఎస్పీ .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దివంగత పోలీస్ అధికారి కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబనికి పోలీస్ శాఖ అండ ఎల్లప్పుడు ఉంటుంది అని అన్నారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతరా బెనిఫిట్లను తక్షణమే అందేవిదంగా ఏర్పాట్లు చేస్తున్నామని మాట్లాడారు ఈ కార్యక్రమం లో జిల్లా ఆదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ గారు మరియు ఏవో..జి.మణి సూపరిడెంట్ శ్రీమతి అనురాధ మరియు జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు

# మాల ధారణ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

మల్లాపూర్ ఫిబ్రవరి 03 2025 (తెలంగాణ పత్రిక )మల్లాపూర్ మండలంలోని వాలుగొండ శ్రీ హనుమాన్ దీక్ష పీఠంలో ఈరోజు మండల అనగా 41 రోజుల హనుమాన్ దీక్ష మాల ధారణ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది ఈ కార్యక్రమంలో 100కు పైచిలుకు స్వాములు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా రామకోటి పత్రాలు వితరణ చేయడం జరిగింది, హనుమాన్ మాల ధారణ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని దీక్షలో ఉండేటువంటి పద్ధతులన్నీ కూడా మన సంపూర్ణ ఆరోగ్యం కోసమే అని గురుస్వామి డాక్టర్ బల్లేపల్లి శశికాంత్ శర్మ తెలపడం జరిగింది,



# అనుమతి లేని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలి

## - ఇచ్చిన గడువు లోపు ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ

## - మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక ప్రతినిధి, మార్చి03(తెలంగాణ పత్రిక)**:దుబ్బాక మున్సిపల్ పరిధిలో ని 2020 సంవత్సరంలో 1000 రూపాయలు చెల్లించి అనధికారా లే ఔట్లు, ప్లాట్ల రెగ్యులరైజ్ కు ఎల్ఆర్ఎస్ స్కీమ్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్లు, యజమానులు అనుమతి లేని లేఔట్ లోని కాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 మార్చి 31 వరకు అవకాశాన్ని కల్పించిందని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఓ పత్రిక ప్రకటనలో



తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతి లేని లేఔట్ల లో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాగా మిగిలిన వాటిని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్అర్ఎస్ రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశం మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీ ప్రకటించినది. ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# బాధ్యతలు తీసుకున్న జాతీయ పసుపు బోర్డు సెక్రెటరీ భవానీ.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-03: జాతీయ పసుపు బోర్డు సెక్రటరీగా నియమించబడ్డ భవాని ఐఏఎస్ సోమవారం నిజామాబాద్ లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బాధ్యతలు తీసుకున్న వెంటనే జక్రాన్ పల్లి మండలంలోని మనోహరాబాద్ లో గల జేఎంకేపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన పసుపు ఆధారిత పరిశ్రమను బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి తో కలిసి సందర్శించారు. మూడు కోట్ల వ్యయంతో ఆత్మ నిర్భర్ భారత్ పథకంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 600 కు పైగా రైతులు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పరిశ్రమలో తయారుచేసిన పసుపు పౌడర్ ని ఆసక్తిగా పరిశీలించారు. ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల పసుపు రైతులకు మేలు కలగడమే గాక, స్థానిక యువతకి పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించే ఆస్కారం ఉందన్నారు. అనంతరం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో గల పసుపు పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను శాస్త్రవేత్త మహేందర్ రెడ్డి వివరించారు. వీరి వెంట స్పైసెస్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ సుందరేశన్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన నిజామాబాద్ సబ్ రిజిస్ట్రార్ శ్రీ రామ రాజు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి:-3 నిజామాబాద్ అర్బన్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెండో సబ్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీ రామ రాజు ఏసీబీకి చిక్కారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కవిత కాంప్లెక్స్ లో విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్టర్ ఒక వ్యక్తి నుంచి పది వేలు లంచం తీసుకుంటుండగా నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గతంలో సబ్ రిజిస్టర్ కు డాక్యుమెంట్ రైటర్లకు మధ్య సఖ్యత కుదరకపోవడంతో నిరసన తెలుపడం అందరికీ తెలిసింది. కాగా ఈ సబ్ రిజిస్టర్ కొన్ని రోజులు సెలవు పై కూడా



వెళ్లడం జరిగింది. అనంతరం విధులకు హాజరైన సబ్ రిజిస్టర్ ను కావాలని ఇరికించా? లేదా అని తెలియాల్సి ఉంది. గత కొంత కాలంగా రెగ్యులర్ సబ్ రిజిస్రార్ లపై అవినీతి ఆరోపణలు రావడం అందరికీ తెలిసిందే. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్ల కేంద్రంగా ఆర్థిక లావాదేవీలు జరుగుతుండేవి. రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్లు వచ్చిన తరువాత దస్తావేజు లేఖరులను పట్టించుకోకుండా నేరుగా లంచాలు తీసుకుంటూ శ్రీరామరాజును వారే ప్లాన్ ప్రకారం పట్టించారని ఆరోపణలున్నాయి. ఏసీబీ అధికారులు పూర్తి వివరాలు వెల్లడిస్తే తప్ప అసలు విషయం ఏంటనేది తెలియదు.

# సంజీవిని ఆశ్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ పెళ్లి రోజు వేడుకలు

నర్సంపేట మార్చి 03 (తెలంగాణ పత్రిక): నర్సంపేట లోని సంజీవిని ఆశ్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన సుభద్రా రవి పెళ్లిరోజును జరుపుకున్నారు ఆశ్రమంలోని విద్యార్థిని విద్యార్థులకు పండ్లు మరియు రైస్ బ్యాగులతో పాటు ఫ్యాను లను అందజేశారు శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి విద్యార్థిని విద్యార్థులతో నా పెళ్లి రోజు వేడుకలు ఆశ్రమంలోని విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు నా చిన్ననాటి కాలం నుండి నేను కూడా ఒక పేదింటి నుండి వచ్చిన వాడినని అని స్వయంకృషితో చాలా కష్టపడి ఈ స్థాయిలో ఉన్నానని మీరు కూడా బాగా చదివి తల్లిదండ్రులకు గురువుల కు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులతో ముచ్చటించారు అలాగే విద్యార్థులు బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను



ఆదర్శంగా తీసుకోవాలని దేశ విదేశాలలో మహనీయులుగా పేరుపొందిన ప్రతి ఒక్కరు నిరుపేద కుటుంబం నుంచే వచ్చారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కవిత బిక్షపతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో కౌలు మహిళ రైతు మృతి

నర్సంపేట మార్చి 03 (తెలంగాణ పత్రిక): దుగ్గొండి మండలం మహమ్మాదాపురం గ్రామంలోని గాదం లక్ష్మి భర్త మొగిలి వయస్సు 52 సంవత్సరాలు, కులం :వడ్డెర వృత్తి :వ్యవసాయం భర్త మొగిలి గొర్ల వ్యాపారం,బర్ల వ్యాపారం చేయడం వల్ల జరిగిన నష్టం తో చేసిన అప్పులు వ్యవసాయ భూమి కౌలుకు తీసుకొని చేయగా కొన్ని అప్పులు కాగా ఆర్థిక ఇబ్బందుల వలన గాదం లక్ష్మి జీవితం పై విరక్తి చెంది అట్టి అప్పులను కట్టలేక లక్ష్మి దీవి 27.02.2025 నాడు సాయంత్రం 6 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఇంట్లో పడుకోని ఉండగా తన భర్త చూసి ఆసుపత్రికి తీసుకుపోయి, ఎంజీఎం, వరంగల్ నందు చికిత్స చేయిస్తుండగా సోమవారం రోజు 02.15 నిమిషాలకు మృతి చెందిందని . ఆమె భర్త గాదం మొగిలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు.ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి..

**- ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి.. - వైద్యులు సమయపాలన పాటించాలి.. -ఆసుపత్రులలో మందులు లేవంటే ఫార్మసిస్ట్ లదే బాధ్యత**



**భద్రాద్రి కొత్తగూడెం 03 మార్చ్ ( తెలంగాణ పత్రిక)**జిల్లాస్థాయి ఆసుపత్రుల ప్రగతి పై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య విధాన పరిషత్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లాలోని ఆసుపత్రుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిల లో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్, స్కానింగ్, రక్త పరీక్షలు, సర్జరీలు డయాలసిస్ మరియు డెలివరీ లపై ఆస్పత్రులు వారీగా ప్రగతిపై ఆసుపత్రుల సూపర్డెంట్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో పారిశుధ్యం కొరకు అధునాతన యంత్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఆసుపత్రులలో ఈ ఎన్ టీ వైద్యం కోసం కావలసిన యంత్ర పరికరాలకు సంబంధించి నివేదికలు అందించాలన్నారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలంలో ఆసుపత్రుల్లో ఎక్కడైనా లీకేజీ, త్రాగునీటి సమస్య వంటి వాటిని గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో అవసరమైన వైద్యులు మరియు సిబ్బందిని నియామకానికి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అభివృద్ధి కొరకు సింగరేణి, ఐ టి సి, కేటీపీఎస్ యు నవభారత్ వంటి పరిశ్రమలు ముందుకొస్తున్నాయని, దానికి తగిన విధంగా సరైన ప్రణాళికలు రూపొందించాలని సూపర్డెంట్ లను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు .సిబ్బంది హాజరు పై ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు . నర్సింగ్ సూపర్డెంట్లు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా సిబ్బందికి డ్యూటీలు



వేయాలని అన్నారు. ఆసుపత్రులలో సరిపడా మందులు లేవంటే ఆసుపత్రి ఫార్మసిస్టులు దే బాధ్యత అని అన్నారు. అవసరమైన మందులకు ఎప్పటికప్పుడు ఇండెంట్లు పంపించాలని సూచించారు. ఇండెంట్లు పెట్టిన మందులు రాకపోతే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచి డెలివరీ ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆసుపత్రి కివచ్చే పేద రోగుల కు అందించే వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అన్ని విభాగలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల సూపడెంట్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కెసిఆర్ ను కలిసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుర్రపు ప్రవీణ్



**ధర్మసాగర్ మార్చ్ 3 (తెలంగాణ పత్రిక):**ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుర్రపు ప్రవీణ్ ఆదివారం కలిశారు. నిన్న జరిగిన ఈ భేటీ లో స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదినం సందర్భంగా ఆయన కేసీఆర్ గారిని కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య గుర్రపు ప్రవీణ్‌ను కేసీఆర్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రంగంలో మరింత బలోపేతం కావాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా ఎదుర్కోవాలని అన్నారు.

# ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



**రంగారెడ్డి మార్చ్ 03 (తెలంగాణ పత్రిక):**-ఎల్.అర్.ఎస్.కు దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31లోగా క్రమబద్దీకరణ రుసుం చెల్లించి క్రమబద్దీకరణ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఎల్.అర్.ఎస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ లేఔట్ లోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకుతీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల స్థాయి మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు అక్రమ లేఅవుట్లుచేసిన లేఅవుట్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రతి ఫ్లాట్ దారున్ని ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకునేలా చేయాలని అన్నారు. ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుట ఆడియో రికార్డింగ్ చేసే స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ అప్లై చేసిన లబ్ధిదారులకు ఎల్ఆర్ఎస్ రుసుము మార్చి 31,2025 సంవత్సరంలోపు రుసుం చెల్లించినట్లయితే 25% తగ్గింపు ఉంటుందని లబ్ధిదారులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున చదివి వినియోగం చేసుకునేలా చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులు లే అవుట్లకు సంబంధించి మండల స్థాయిలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ వారు ఎప్పటికప్పుడు పరిశీలించి దరఖాస్తులను డిస్పోస్ చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు తదిరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన 14 మంది మావోయిస్టులు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 3 ((తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం:** ఛత్తీస్గఢ్ కు చెందిన 14 మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ పి. రోహిత్ రాజు వివరాలు వెల్లడించారు. 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమం ద్వారా అమాయక గిరిజన మావోయిస్టులను జనజీవన స్రవంతి లో కలిపేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలుసుకుని అడవులను వదిలిపెట్టి మావోయిస్ట్రులు వస్తున్నట్లు చెప్పారు. ఛత్తీస్గఢ్లోని బీజాపూర్, సుక్మా జిల్లాలకు చెందిన వారీగా గుర్తించారు. లొంగిపోయిన మావోయిస్టులు వీరే..మడివి భీమా, సోడి ఉంగా, మడివి అడుమ, కుంజాం కోసా, కోవాసి నంద, మడివి భీమా, మడివి మాసా, కుంజాం లక్మా, పెట్టి లక్కీ, మడవి చుక్కయ్య, వెట్టి కోసా, మడవిభీమా,రంగ, సోడి రాధికా,పాల్, కుహ్రామ్ కాజల్,పాలే

# ప్రజావాణి దరఖాస్తులనుహౌ వెంటనేహౌ పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా మార్చి 03 (తెలంగాణ పత్రిక)**జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగినహౌహౌ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదన కలెక్టర్ జి సంధ్యారాణి, తో పాటు పాల్గొని ప్రజలహౌ సమస్యల పైన వచ్చినహౌ ఫిర్యాదులనుహౌ స్వీకరించి సత్వరమే పరిష్కరించాలనిహౌ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లోహౌ మొత్తంహౌ దరఖాస్తులు (88)హౌ రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలనిహౌ సంబంధితహౌ అధికారులను ఆదేశించారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 23 దరఖాస్తులుహౌకలెక్టరేట్ సూపర్డెంట్ 15, జిల్లా వ్యవసాయ శాఖ 11, జిడబ్ల్యూ ఎం 2, డిసి ఎస్ఓ 5 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైనహౌ దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేదో దరఖాస్తుదారునికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లేని ఎడల వచ్చిన దరఖాస్తు మళ్లీ మళ్లీ వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు గ్రీవెన్స్ పోర్టల్ లో ఉన్న వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి హౌవరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో ప్రముఖ్యతపై డిగ్రీ విద్యార్థినులతో ముఖాముఖి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**- గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్తు ప్రణాళిక, తదితర అంశాలపై చర్చ**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 3:-** బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఆవశ్యకత తెలీయజేసేందుకై జిల్లాలోని పలువురు డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినులతో సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థినులను వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు అన్ని రంగాలలో రాణించాలని, జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్తు ప్రణాళిక, మహిళా సాధికారత, బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యత, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి, సవిత, మిషన్ శక్తి బృంద సభ్యులు, విద్యార్థినులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు సమయం లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సమయానికి బస్సులు నడపాలని డిపో మేనేజర్ కి వినతి పత్రం అందించిన భారత రాష్ట్ర సమితి

**- విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**



**సిరిసిల్ల , మార్చి03,(తెలంగాణ పత్రిక )**విద్యార్థులకు ఎగ్జామ్స్ వున్నందున వారి కోసం ప్రత్యేక బస్సులు నడుపాలని ఇంటర్ విద్యార్థులకు ఎగ్జామ్స్ వున్నందున వారి కోసం ఉదయం పూట మరియు ఎగ్జామ్ అయ్యాక విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్ళడానికి వారి కోసం సమయానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయవలసిందిగా మిమ్మల్ని కోరడం జరుగుతుంది. అంతేకాకుండా మన జిల్లా వ్యాప్తంగా వున్న ప్రతి గ్రామాల్లో విద్యార్థులు కనపడితే బస్సును అపే విధంగా ప్రతి ఒక్క బస్సు డ్రైవర్ కి ఆపమని మి ద్వారా తెలియ చేయడం జరుగుతుంది ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల బంగారు భవష్యత్తుకు కృషి చేయాలని వారి బంగారు బాటకు సహకరించాలని ఎగ్జామ్స్ వున్నన్ని రోజులు ప్రత్యేక బస్సులు వేయాలి అని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున మిమ్మల్ని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది . ఈ కార్యక్రమం లో ముస్కామ్ అనిల్ కాసార్ల వినయ్ లక్ష్మణ్ తిరుపతి శ్రీకాంత్ అక్షయ్ రాజు తదితరులు పాల్గొన్నారు .

# చేనేత కార్మిక నూతన కార్యవర్గ సభ్యులు



గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 3) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో చేనేత కార్మికుల సంఘం ఎన్నికలు జరిగిన సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ జిల్లా జౌలి శాఖ ఏడి విద్యా సాగర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు అన్నల్దాస్ లక్ష్మీరాజ్యం ఉపాధ్యక్షులు గుండా రాజేశం నల్ల శ్రీనివాస్ దూస సురేందర్, జనరల్ సెక్రెటరీ అలువాల రాజేశం కోశాధికారి చిందం చంద్రశేఖర్ వీరిని చేనేత కార్మిక నూతన కార్యవర్గం అధ్యక్షుడు అలువాల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు రేణికుంట దయానంద్ ,జనరల్ సెక్రెటరీ శ్యామల శంకర్ కోశాధికారి బూర్ల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి బుధారావు గంగాధర్ ప్రచార కార్యదర్శి వావిలాల శ్రీనివాస్ డైరెక్టర్ మిట్టపల్లి కరుణాకర్ దూస వెంకటేశం అలవాల నరేష్ భోగ రాజేశం ప్రధాన సలహాదారుడు దూస గంగారం వీరందరూ కలిసి చేనేత కార్మిక సంఘం కొత్త బాడీకి మాకు మీ అందరి సహాయ సహకారాలు కావాలి మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే, ఏడి, పద్మశాలి సంఘం కమిటీ, కి సన్మానం చేశారు

# ఆర్డిఓ ఎమ్మార్వోకు పలుమార్లు వినతులు

**ాగాలికి వదిలేసిన అధికారులు.**

**డిబిఅర్ పి నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం**



**నర్సంపేట మార్చి 03 (తెలంగాణ పత్రిక)**నర్సంపేటలో అన్యకాంతం అవుతున్న 111 ప్రభుత్వ భూమి గురించి దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం గతంలో నర్సంపేట ఎమ్మార్వో ఆర్డిఓలకు డి బిఆర్ పి సంఘము నుండి పలుమార్లు వినతిపత్రం అందచేయడం జరిగింది..అయినా గాని అధికారులు దానిని గాలికి వదిలేసినారు ఇప్పుడు ఆ 111 ప్రభుత్వ భూమిలో కొంతమంది రియల్ ఎస్టేట్ వారు, బిజినెస్ జరుగుతుంటే ఇంతవరకు అధికారులు స్పందించడం లేదు. గతంలో నర్సంపేట లోని ప్రభుత్వ భూములలో కొంతమంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. వారిని పరిశీలన చేసి ఆ ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లలో స్థలము ఇచ్చుకుంటూ ఇల్లు నిర్మించి ఇవ్వాలని నర్సంపేట డిబిఆర్పి నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో కోడెపాక మొగిలి రాపోలు వెంకన్న అల్లం రాజక్క గండికోట సమ్మక్క భాగవత సక్రు మొద్దు కోమల ఎదురవైన నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కొత్తగూడ మండలం పొగుళ్లపల్లిలో, గంగాదేవి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసి, పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుంజ కుసుమాంజలి సూర్య, ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, లావణ్య వెంకన్న, రూప్ సింగ్, కర్ర జనార్ధన్ రెడ్డి, కాడబోయిన జంపయ్య, హాలవాత్ సాలుకి సురేష్, కాయితోజు ఉపేంద్ర చారి, ప్రశాంత్ యాదవ్, ఈర్ప రాజేశ్వర్, ప్రశాంత్ రెడ్డి, చొప్పరి కుమార్, వెలుదండి వేణు, గుంటుక శ్రీను, ఐలయ్య, దేగాల భద్రయ్య, బొజ్జ నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జామ్ సెంటర్ ఆఫీసర్స్ పరిశీలన..

**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 3:** ఇంటర్ మీడియట్ పరీక్షలు రేపటి(బుధవారం) నుంచి జరగనున్న దృష్ట్యా నెల్లికుదురు పరీక్ష కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ కోని చింతల రాజు,ఎస్సై చిర్ర రమేష్ బాబు సోమవారం సందర్శించి పరిశీలించారు. గదులను చూశారు. వసతులపై ఆరా తీశారు. పరీక్ష నిర్వహణ బాధ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు కందికొండ బాబు. దేశెట్టి ఆకన్న,కక్కర్ల రామ్మూర్తి,సతీష్ పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు

**-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి-రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి-ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు-రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి-యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాలా సందర్శనహో పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్‌హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**







**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 03,(తెలంగాణ పత్రిక)**హో రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని , మండలంలోని చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారంహో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారిహోహో యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు, సంక్షేమ హాస్టళ్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రణ, పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాహో సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాహో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆయా శాఖ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,హోహో యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.హో భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైనహోహో పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు.హోహో సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తిహో మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కాగా పర్యవేక్షిస్తూహో పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు.హో ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు.హో రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూహో రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికిహో విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.హో రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధకలెక్టర్ సందీప్ కుమార్ ఝాజిల్లాలోని 43 రెసిడెన్సి హాస్టల్లోని విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ అలాగే ఇతర శాఖల జిల్లా అధికారులతో కమిటీ వేసి నిత్యం తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ అలాగే ఇతర విద్యాలయాలను నిత్యం ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రెసిడెన్షియల్ హాస్టల్లో ఎలాంటి ఇబ్బంది లేవని స్పష్టం చేశారు. విద్యుత్ కోతలు లేవని, నీటి సరఫరా లో ఇబ్బందులు లేవని వివరించారు. జిల్లాలో గతేడాది రబీ సీజన్లో 1,74,000 ఎకరాల్లో పంటలు సాగు చేశారని, ఈ ఏడాది రబీ సీజన్లో 1,79,000 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు.వీడియో కాన్ఫరెన్స్ తో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి, సెస్ అధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగిలో పంటలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**-సి.ఎస్ జిల్లాలోని 57 ప్రభుత్వ వసతి గృహాలలో ఇప్పటికే అదనపు కలెక్టర్ తో కలిసి పలు వసతి గృహాలను తనిఖీ చేసాం- నీటి వనరులను శుభ్రంగా ఉంచడం, నీటి వృథాను నివారించడం, ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నాం- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 3:-** సోమవారం సాయంత్రం హైదరాబాదు సచివాలయం నుంచి యాసంగిలో సాగు నీరు, వసతి గృహాల తనిఖీ, సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధం, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, యాసంగిలో సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాల వారీగా సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి సంబంధించి వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ వసతి గృహాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయి కార్యాలయాలలో మొదలుకొని, జిల్లాస్థాయి కార్యాలయాలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వేసవిలో పంటలకు సాగు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బోరు బావుల ఆధారిత పంట పొలాల రైతులకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసే విధంగా ఇప్పటికే అధికారులతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 57 ప్రభుత్వ వసతి గృహాలలో ఇప్పటికే అదనపు కలెక్టర్ తో కలిసి పలు వసతి గృహాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా ప్రభుత్వ వసతి గృహాల్లో గుర్తించిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. వసతిగృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి రెండుసార్లు విద్యార్థుల తో కలిసి భోజనం చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వసతిగృహాలలో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ పలు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు చేపట్టామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి వనరులను శుభ్రంగా ఉంచడం, నీటి వృథాను నివారించడం, ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. వేసవి కాలంలో సాగు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి జిల్లాప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6305646600 సంప్రదించాలని, అలాగే మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయాలలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పి సి ఈ ఓ గోవింద్, డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త పిరప్ప నాయకులు



**తెలంగాణ పత్రిక మార్చ్ 03** రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన పి దత్తు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ ప్రజలు ప్రముఖ వ్యాపారవేత్త పిరప్ప , పి తుకారాం పి శ్రీకాంత్ పాల్గొన్నారు

## వినికిడి దినోత్సవం భాగంగా విద్యార్థులకు అవగాహన

**వాజేడు తెలంగాణ పత్రికమార్చి 3.**వాజేడు మండల కేంద్రంలో ప్రపంచ వినికిడి దినోత్సవంలో భాగంగా జగన్నాధపురం సబ్ సెంటర్ లోవాజేడు వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో స్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించారు.వైద్య అధికారితో వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు గ్రామస్తులతో ర్యాలీ నిర్వర్తించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మధుకర్ హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరమణ, కోటిరెడ్డి,ఏఎన్ఎం సత్య నాగవేణి,ఛాయాదేవి, ఆశా కార్యకర్తలు పద్మ,సరిత,రమణ,నాగలక్ష్మి, కళావతి, చిలకమ్మ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ

**- లైంగిక వేదింపులకు గురైన బాధిత మహిళలకు అండగా ఉంటూ - తీసుకోవాల్సిన తక్షణ సహాయక చర్యలపై భరోసా అధికారులతో సమీక్ష సమావేశం**
**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**






**తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 03:**నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయం నందు లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు తీసుకోవాల్సిన తక్షణ సహాయక చర్యలపై లీగల్,మెడికల్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో భరోసా కన్వర్జెన్ మీటింగ్''ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ కులకర్ణి ,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (డి.ఎల్.ఎస్.ఎ) చైర్‌పర్సన్ దీప్తి హాజయ్యారు.ఈ కార్యక్రమం మహిళల భద్రత, పిల్లల రక్షణ, బాధితులకు న్యాయ పరిరక్షణ అందించడంలో సంబంధిత విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కేంద్రం ద్వారా లైంగిక వేధింపులు, గృహహింస, బాలలపై హింసకు గురైన బాధితులకు న్యాయ, వైద్య, మానసిక మద్దతు అందించబడుతుంది. మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో భరోసా కేంద్రం చేసిన కృషి, ప్రస్తుతం అందిస్తున్న సేవల సమీక్ష, రాబోయే రోజుల కార్యాచరణ ప్రణాళికలను సమీక్షించారు.బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై హింసను అరికట్టడంలో తీసుకోవాల్సిన చర్యలు, బాలలతో సంబంధం కలిగిన కేసులపై దృష్టి సారించడం. అన్ని శాఖ మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం. ప్రతి బాధితులకి తక్షణ సేవలు అందేలా కృషి చేయడంపై చర్చించారు. బాధితులకు సత్వర న్యాయం అందించడం శారీరక, మానసిక, మరియు న్యాయ సేవలు సమగ్రంగా అందించడం అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం కల్పించడం. కేసుల విచారణ వేగవంతం చేయడం. బాధితుల పునరావాసం కోసం ప్రత్యేక శ్రద్ధ. భరోసా సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించడం. ఈ మీటింగ్ ద్వారా విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచి బాధితుల జీవన ప్రమాణాలను పెంచడంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎఎస్పీ మౌనిక ఐపీఎస్, డిఎంహెచ్ఓ హరికృష్ణ ,సిడబ్ల్యూసి.చెర్మెన్ కృష్ణ, జేజేబి బోర్డు మెంబర్ మోహన్ రావు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ హరిత, శ్రీధర్ డీఎస్పీ ఉమెన్ సేఫ్టీ వింగ్, చైల్డ్ ప్రొటెక్షన్ గణేష్, భరోసా ఎస్సై అంజలి, భరోసా కోఆర్డినేటర్ నలిని , ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**వనపర్తి జిల్లా మర్చి 03 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):** వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సదస్సులో మాట్లాడుతున్న వి.రజని మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు సోమవారం కొత్తకోటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రాష్ట్రపతి ద్రౌపతి మురుముగారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు అత్యున్నతమైన స్థాయికి ఎదగాలి అని సూచించారు సమాజంలో ఎదురయ్యే ఎటువంటి






సమస్యలను అయినా ఎదుర్కొని మహిళలు వారి జీవిత ఆశలను నెరవేర్చుకోవాలని కోరారు అన్ని వర్గాల బాలికలకు మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుంది అని తెలియజేశారు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం ఫోక్సో యాక్ట్ బాల కార్మికుల చట్టం మోటారు వెహికల్ చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాలు కొరకు15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య డిప్యూటీ లార్డ్స్ జీ ఉత్తరయ్య ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## పంటలు ఎండుతున్నయ్ నీళ్లు ఇయ్యండి సారో

**- పొట్ట దశలో వరి మొక్కజొన్న చేన్లు**
**- నీళ్లు లేక అయోమయంలో ఆందోళనలో రైతులు**



**ధర్మసాగర్ మార్చి 3 (తెలంగాణ పత్రిక):** ఎండాకాలం ప్రారంభం కావడంతో ముదిరిన ఎండల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బావులు బోరు బావులు ఎండి పంటకు నీళ్లందని పరిస్థితి నెలకొంది.ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాలలో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి డి1 కెనాల్ ద్వారా ధర్మసాగర్ ఎల్కుర్తి టేకులగూడెం ఉనికిచెర్ల మడిపల్లి అనంతసాగర్ గ్రామాలకు ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి నీళ్లు వచ్చిన సందర్భం ఉంది. గతంలో పది రోజుల పాటు ఇచ్చారు మళ్లీ 15 రోజుల తర్వాత వచ్చే సందర్భం ఉండేది. ఇప్పుడు మాత్రం నీళ్లు రాని పరిస్థితి ఏర్పడింది.ఎండలు ఎక్కువ అవడంతో వరి మొక్కజొన్న చేన్లు పొట్ట దశలో ఉండడంతో వాటికి నీరు సరిగా అందకా ఎండిపోతున్నాయి. వేల రూపాయలతో పెట్టుబడి పెట్టి చేతికి వచ్చే సమయంలో ఎండిపోవడంతో రైతుల తీవ్ర మనస్థాపానికి ఆందోళనకు గురవుతున్నారు.ధర్మసాగర్ రిజర్వాయర్లో నీళ్లు ఉన్న వదలని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిని విడుదల చేసి కష్టకాలంలో ఉన్న రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## తల్లి తండ్రి జ్ఞాపకార్థం శీతల శివపేటిగా బహుకరణ

**కొడిమ్యాల మార్చి 03.తెలంగాణ పత్రిక.** .కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన చిలివేరి నర్సింహారెడ్డి రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ పదవి విరమణ పొందిన సందర్భంగా వారి. తల్లిదండ్రులు .కీ"శే".చిలువేరి మల్లారెడ్డి- రాజవ్వ జ్ఞాపకార్థంగా సోమవారం రోజున పూడూరు గ్రామ ప్రజలకు మరియు అనుబంధ వివిధ పరిసర గ్రామాల వారి బంధుమిత్రులు చనిపోయినప్పుడు రెండు మూడు రోజుల పాటు శవాలను భద్రపరచడానికి అందుబాటులో శీతల శవపేటిక లేనందున బంధువులు గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అది గమనించిన వారు శీతల శవపేటికను తల్లి తండ్రి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే విధంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ విరాళా ధాతను గ్రామ పెద్దలు వివిధ సంఘాల అధ్యక్షులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు వివిధ సంఘాల అధ్యక్షులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిపి



పాలకుర్తి,మార్చి 03 (తెలంగాణ పత్రిక ):సోమవారం రోజు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సర్ పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ వచ్చిన ఫిర్యాదు దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది అలాగే ఇంటర్మీడియట్ పరీక్షల సంబంధించి పాలకుర్తిలోని ఎగ్జామ్ సెంటర్ ను విజిట్ చేసి ప్రిన్సిపాల్ మేడం తో ఎగ్జామ్ కు సంబంధించి భద్రతాపరమైన చర్యలు అన్ని తీసుకోవాలని సూచనలు చేసి అక్కడి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్నా భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ పాలకుర్తి ఎస్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



మల్లాపూర్ ఫిబ్రవరి 03 2025 (తెలనగానా పత్రిక)మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయ ఆవరణలో మల్లాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, రేకుర్తి కంటి దావకాన సహకారంతో సోమవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరము నిర్వహించారు. ఈ శిబిరమును స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట రాజరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలను అందిస్తామని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 86 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 48 మంది రోగులను కంటి శాస్త్ర చికిత్స నిమిత్తం ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దావకానకు తరలించినట్లు పేర్కొన్నారు. అలాగే శిబిరంకు వచ్చిన రోగులకు మెట్పల్లి పట్టణముకు చెందిన అమ్మ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అరటి పండ్లు, మంచి నీటిని అందజేశారు.ఇక్కడ మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్, కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, సాదుల వెంకటస్వామి, కనుక సంజీవ్, కంటి వైద్యుడు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం శంకుస్థాపన కార్యక్రమంలో పూజారిగా డివిఆర్ శర్మ






పాలకుర్తి,మార్చి03 (తెలంగాణ పత్రిక):వనపర్తి బాయ్స్ జూనియర్ కాలేజి ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రేవంత్ రెడ్డి తను విద్యను అభ్యసించిన ప్రభుత్వ పాఠశాల,కళాశాలను అధునాతన వసతులతో నిర్మించుటకు భూమి పూజ చెయ్యడం జరిగింది.వనపర్తి పట్టణం లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కి 25 కోట్లు,పాఠశాల మరియు కళాశాల నిర్మాణానికి 75 కోట్లు మొత్తం 721 కోట్ల విలువైన 9 అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చెయ్యడం జరిగింది. సీఎంఓ ఆహ్వానం మేరకు అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంత కుమారి.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఎంఎల్ఏ లు జిల్లా అధికారులు,జోగులాంబ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ,రాజీవ్ శర్మ,శ్రీకాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# ఎయిమ్స్ ఐఐటీలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు, నేషనల్ స్థాయికి ఎంపిక

## -సత్తా చాటిన శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు



ఊరుకొండ మార్చి 03 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు ఎయిమ్స్ ఐఐటీలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి నేషనల్ స్థాయికి ఎంపిక కావడం జరిగింది .అందులో విద్యార్థి సామల శివాని తండ్రి శ్రీకాంత్ 6వ తరగతి (రాష్ట్ర మొదటి ర్యాంక్ ) సాధించడం జరిగింది. అలాగే సామల ప్రణవి తండ్రి శ్రీకాంత్ (జోనల్ 5వ ర్యాంక్) ,దొంత మణికంఠ తండ్రి రవికాంత్ 8వ,తరగతి (జోనల్ 7వ ర్యాంక్ ) సాధించారు.అందుకు గాను పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య విద్యార్థులను సత్కరించి అభినందించారు.జాతీయ స్థాయిలో మరిన్ని ఉన్నతమైన విజయాలు సాధించి గొప్పగా ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాల్ రాజు ,ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ ,వైస్ ప్రిన్సిపాల్ రామ్ మరియు ఐఐటీ ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ దత్తాత్రేయ స్వామి పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 03)సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు మందిర ఆలయ ప్రాంగణంలో ఉన్నటివంటి. శ్రీ దాత్తాత్రేయ స్వామికి ఉదయాన్నే వేద మంత్రాలతో, మంగళ వాయి ద్యాలతో స్వామివారికి మేలుకొలుపు, సుప్రభాత సేవ, తదుపరి పళ్ళు ఫలాలతో, నారికేల, పంచామృతాలతో ప్రతేకంగా రాకేష్ పంతులు మరియు బాలాజీ పంతులు ఆధ్వర్యంలో శ్రీమతి శ్రీ. బల్లెం భారతమ్మ లక్ష్మయ్యలు స్వామివారికి ప్రతేక అభిషేకము మరియు గణపతి పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి మహిళలు పెద్ద సంఖ్యలో కళశాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అమ్రాది మల్లన్న సమక్షంలో గీతా పారాయణం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం మందిర ఆలయ ప్రాంగణం నుండి గాంధీ చౌక్ మరియు పురవీధుల గుండా దాత్తాత్రేయ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. వెంకటాపూర్ భజన బృందంచే తెల్లవార్లు భజన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రజావాణికి 108 దరఖాస్తుల రాక..





## -అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## -త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలు
## -కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు పరికరాల అందజేత

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 03,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 108 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 45, మున్సిపల్ సిరిసిల్ల 14, జిల్లా సంక్షేమ శాఖ, ఉపాధి కల్పన శాఖ, ఎస్ డి సికి ఆరు చొప్పున,విద్యాశాఖకు 5 , ఎస్పీ ఆఫీస్ కు 4, నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ, ఎంపీడీవో తంగళ్ళపల్లికి మూడు చొప్పున,డి ఆర్ డి ఓ, రిజిస్టర్, సెస్ కు 2 చొప్పున, సర్వేశాఖ, ఆర్ అండ్ బి, జిల్లా పౌరసరఫరాల శాఖ, సిపిఓ డిపిఓ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ , ఎస్సీ కార్పొరేషన్ కు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు పరికరాల అందజేత కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఇద్దరు దివ్యాంగులకు పరికరాలు అందజేశారు. ఎల్లారెడ్డి పేట మండలం గొల్లపల్లికి చెందిన దాసరి పవన్ అనే బాలుడు పుట్టుక తోనే నడవలేని స్థితిలో ఉన్నాడు. తనకు వీల్ చైర్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు విన్నవించాడు. తనకు మ్యానువల్ ట్రై సైకిల్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వేములవాడ లోని సాయి నగర్ కు చెందిన లేదేళ్ల రమేష్ విన్నవించాడు. కలెక్టర్ ఆదేశాల మేరకు దాసరి పవన్ కు వీల్ చైర్, లేదేళ్ల రమేష్ కు మ్యానువల్ ట్రై సైకిల్, సంక కర్ర (%ఖఇఅశ్రీశ్రీఖ ఎతీబ్ఎష్ట్రవం%) జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అందజేశారు. తమకు వీల్ చైర్, ట్రై సైకిల్ అందించి, ఆదుకున్న కలెక్టర్ కు వారు ఇద్దరు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏసీపీ పై చర్యలు తీసుకోవాలని

## -కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ కి వినతి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 3:గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయం లో మంచిర్యాల జిల్లా నస్పూర్ లో బీజేపీ కార్యకర్తలపై అకారణంగా దాడి చేయడమే కాకుండా మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ,బిజెపి కార్యకర్తలు నాయకులు లపై నాలుగు కేసులు నమోదు చేసిన ఎస్సై సుగుణాకర్ పై,ఏకపక్షంగా తన గన్ మెన్ తో కేసు వేయింఛి కాంగ్రెస్ పార్టీకి కొమ్ముకాస్తున్నఏసీపీ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ బాధితులు కరీంనగర్ లో కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నూరు అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, నస్పూర్ పట్టణ నాయకులు కమలాకర్ రావు,చక్రవర్తి, పిట్టల రవి సామ్రాజ్ రమేష్,, రాజేష్,,రాజబాబు తదితరులు పాల్గొన్నారు

# అత్యవసర పరిస్థితిలో రోగికి రక్తదానం చేసిన వైద్యుడు

## - రక్తధానం చేసి ఆదర్శంగా నిలిచిన భైంసా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ముత్యంరెడ్డి




నిర్మల్ జిల్లా భైంసా (లోకేశ్వరం) మార్చి 03 (తెలంగాణ పత్రిక): అత్యవసర పరిస్థితుల్లో వైద్యుడే రోగికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన ఘటన సోమవారం భైంసాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భైంసాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహారాష్ట్ర కు చెందిన ఒక రోగికి అత్యవసరంగా 'ఓ'పాజిటివ్ రక్తం కావాలని ఆసుపత్రి వైద్యులు తెలపటంతో రోగి తాలూకు బంధువులు ఆందోళనగా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ ను సంప్రదించటంతో ఆయన ఈ విషయాన్నీ సందేశం రూపంలో బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూపులో పంపటంతో తక్షణమే స్పందించిన భైంసా లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ముత్యం రెడ్డి స్వయంగా జీవన్ దాన్ బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేసి రోగి ప్రాణాలను కాపాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసి ఎన్నో ప్రాణాలను కాపాడొచ్చని ఆరోగ్యావంతులైన 18 నుంచి 60 సంవత్సరాల వయసు కలిగిన ప్రతీ ఒక్కరూ ఎటువంటి అపోహ లేకుండా రక్తదానం చేయవచ్చని సూచించారు. ఈ సందర్భంగా స్వయంగా రక్తధానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన డాక్టర్ ముత్యంరెడ్డికి రోగి బంధువులు మరియు బ్లడ్ డోనర్స్ గ్రూప్ నిర్వాహకుడు సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.

## -ఘనంగా స్వయం పాలన దినోత్సవం




పాలకుర్తి,మార్చి03 (తెలంగాణ పత్రిక ):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వావిలాల యందు సోమవారం రోజు స్వయం పరిపాలన దినోత్సవం పోతుగంటి నరసయ్య ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైబల్ వెల్ఫేర్ హై స్కూల్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్- గూడూరు రేణు రాథోడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో, ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మంచి విలువలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈనాటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా కుమారి షీలా వైష్ణవి, కలెక్టర్గా పాము శృతి, డీఈఓ గా వివేక్, ఎంఈఓ గా రావుల చరణ్ ,ఏపిపిసి చైర్మన్ గా శీల రేష్మ, ఉపాధ్యాయులుగా సోమారపు వైష్ణవి, వెంకటేష్, శ్రీనిధి, అక్షయ, రాహుల్ ,మేనక ,సాత్విక్ ,శిరీష ,రాజశేఖర్ ,చరణ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇది ప్రభుత్వ భూమి...

## -కబ్జా చేస్తే కఠిన చర్యలు.



కొల్చారం/తెలంగాణ పత్రిక/ రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 373 సర్వేనెంబర్లో కొల్చారం మండల రెవెన్యూ అధికారులు సోమవారం కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలించి అట్టి భూమిలో ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు పాతారు. రాంపూర్ గ్రామంలోని తేనెల కుంట 4- 20 గుంటలు,కప్పలకుంట 4 ఎకరాలు,ప్రభుత్వ స్థలం 4 ఎకరాలు,మొత్తం 12 ఎకరాలు 20 గుంటల భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది కానిస్టేబుల్ కిరణ్ కుమార్ రాంపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

### -ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 3 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం లోని ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నేషనల్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ( న్యాక్ ) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, గట్టితనం ఉండేలా, వ్యయాన్ని తగ్గించేలా, ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు.పేదలకు తక్కువ ఖర్చుతో పటిష్ఠంగా, పూర్తి భద్రతతో ఇండ్లు ఎలా నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిని 400 చదరపు అడుగుల లోపు నిర్మించాలని సూచించారు.ప్రభుత్వం అందజేసే రూ.5లక్షలతో క్వాలిటీతో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నాలుగు దశల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు, రెండవ విడతగా గోడల నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష 25 వేల రూపాయలు, మూడవ విడత స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు మరియు నాల్గవ విడతగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేదలకు నిర్మించే ఇండ్లను నాణ్యంగా మరియు దృఢంగా నిర్మించాలన్నారు. ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేస్త్రీలకు టీ షర్ట్ లు, హెల్మెట్, బ్యాగు పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది మేస్త్రీల కు శిక్షణ ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మెప్మా పి డి రాజేష్, న్యాక్ అధికారిని హెప్సిబా , ఇన్స్పెక్టర్ కరుణాకర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు.

### - టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, మార్చి 3 (తెలంగాణ పత్రిక):అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో పైలట్ గ్రామం నాగరాజుపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా దేవులపల్లి యాదగిరి విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో ఇండ్లు లేని వారికి వంద శాతం ఇండ్లు మంజూరు చేసి పేదవారి సొంతింటి కలను నిజం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భరోసా ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని పేర్కొన్నారు. నాలుగు పథకాలలో మూడు పథకాలు వంద శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. నాలుగో పథకమైన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారందరికీ మంజూరు చేసి తొందరగా లక్ష్యం చేరే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన వారికి ఇండ్లు మంజూరు కాకుంటే ఇందిరమ్మ కమిటీకి గానీ, ఎంపీడీఓ, లేదా కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకు రావాలని కోరారు.ఇండ్లు మంజూరు చేయడానికి వారు లబ్ధిదారులకు పూర్తిగా సకరిస్తారని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, ముక్కెర లింగం, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మహిపాల్ రెడ్డి, రాములు, కరెడ్ల వెంకట్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు పాకాల భాస్కర్, శంకర్, జంగిటి సంపత్, ఆడెపు శ్రీనివాస్, మంద ఐలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణాల్లో ధ్వజ స్తంభానికే విశేష ప్రాముఖ్యత





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 03(తెలంగాణ పత్రిక): దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్టించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతన జీవద్వజ పునర్ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుదేశించి అనుగ్రహ భాషణ ము చేశారు. మనం ఒక్కరమే భగవాన్ నామ స్మరణ ఏకమే కాకుండా పదిమందితో నామస్మరణ చేయించిన రోజునే హిందూ ధర్మాన్ని కాపాడుకోగలుగుతామని తెలిపారు. భగవంతుడు తన శక్తినంత ధ్వజంలో లీనం చేస్తాడని అందుకే ధ్వజస్తంబాన్ని పూజించన తరువాతనే భగవంతుని దర్శించుకోవాలన్నారు. భగవంతుడు మానవ రూపంలో అవతరించిన మొదటి అవతారం వరాహ అవతారం అని, వరాహుడు భూమి నుంచి చీల్చుకొని వచ్చినందున ధ్వజస్తంభమును భూమిలో నిలబెడతామన్నారు. నరసింహస్వామి తన భక్తునికి స్తంభాన్ని చీల్చుకొని వచ్చి దర్శనమిచ్చాడని అందుకే ధ్వజస్తంభం విష్ణుమూర్తితో సమానమన్నారు. రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఉదయం 10 గంటల ఐదు నిమిషములకు స్వామి యంత్ర ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ పునర ప్రతిష్ట సందర్భంగా బింబస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజలు కళాన్యాసం, కళా హెూమం, దృష్టి దేని దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహాధాశిర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతి కళ్యాణ ము నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభన ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా , స్వామి జిపిఏ మాజీ పోలీసు అధికారి పానుగంటి చంద్రమౌళి,దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా నెమ్మాది ఉపేందర్



మునగాల – ప్రతినిధి , మార్చి 3, (తెలంగాణ పత్రిక)మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) అనుబంధ ఉద్యోగ సంఘం అయిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య (మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ – ఎంఇఎఫ్ ) జిల్లా ఉపాధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా మునగాల మండలం, తాడ్వాయి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తాడ్వాయి తండా ప్రధానోపాధ్యాయులు డాక్టర్ నెమ్మాది ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐబిఎస్ సెమినార్ హాల్ నందు జిల్లా నూతన కమిటీ ఎన్నిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, రాష్ట్ర నాయకత్వం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు ఇతర జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్. నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ మాన్యులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించటంతో పాటు దళిత, గిరిజన, బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల, బహుజన సమాజ శ్రేయస్సుకై జరిగే ఉద్యమాలు, పోరాటాలలో తన మేధస్సు, కలము, గళముతో తన వంతు పాత్రను పోషిస్తానని అన్నారు.

# వేసవిలో త్రాగు నీటికొరత లేకుండా చర్యలు తీసుకోండి

### – హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్..



హుజురాబాద్మార్చి03(తెలంగాణపత్రిక)రానున్నవేసవికాలందృష్టిలోఉంచుకొనిగ్రామాల్లో,మండలాల్లో,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎలాంటి త్రాగు నీటికొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.గ్రామాల్లో బోర్లు చెడిపోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని,వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిన తగ్గట్టుగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పాటించాలని కోరారు.

# పాఠశాల విద్యార్థిని సమగ్రంగా తీర్చిదిద్దే దేవాలయం



ఎల్లారెడ్డి, మార్చ్3,(తెలంగాణ పత్రిక ):పాఠశాల పిల్లలకు చదువు నేర్పే స్థలం.అంతే కాదు.విద్యార్థిని సమగ్రంగా తీర్చిదిద్దే దేవాలయంమంచి పౌరుడిగా సమాజానికి అందించే శిక్షణాకేంద్రం.అలాంటి పాఠశాలల్లో ఆ బడి ముందు వరుసలో నిలుస్తోంది.ఈ చదువులమ్మ చెట్టు నీడలో వేల మంది విద్య నేర్చుకుని దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాలు అధిరోహించారు.60 ఏళ్లు పూర్తిచేసుకున్న విద్యాలయం ఇప్పుడు వజ్రోత్సవాన్ని జరుపుకొంటోంది.ఇంతకీ అది ఏ పాఠాశాలో తెలుసుకుందామా...సమాజం నుంచి మనం తీసుకోవడమే కాదు...సమాజానికి ఎంతో కొంత తిరిగివ్వాలనే లక్ష్యంతో 60 ఏళ్ల క్రితం ఏర్పాటైంది సదాశివనగర్ మండలం కల్వరాల్ పాఠశాల.సామాజిక బాధ్యతతో ఏర్పడిన ఈ ప్రతిష్టాత్మక పాఠశాల తొలినాళ్లలో ఎన్నో ఇబ్బందులు అధిగమించి అస్థిత్వాన్ని నిలుపుకుని ప్రత్యేకత సాధించింది.విద్యార్థి సమగ్ర వికాసానికి అనువైన వాతావరణం,విద్యాభిలాష కలిగించేలా తరగతులు ఈ పాఠశాల సొంతం.విశాలమైన క్రీడామైదానం కూడిన కల్వరాల్ పాఠశాలను మిగిలిన పాఠశాలల కంటే భిన్నంగా నిలుపుతున్నాయి.60 ఏళ్లలో వేల మంది విద్యార్థులు ఇక్కడ విద్య అభ్యసించారు.ఇక్కడ వేసుకున్న జ్ఞాన పునాదులతో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు.ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారు.ఏ ఆశయంతో ఈ పాఠశాల స్థాపించారో 60 ఏళ్ల తర్వాత అదే స్ఫూర్తితో కొనసాగుతోంది.మార్కులే పరమావధిగా ప్రస్తుత విద్యావిధానం కొనసాగుతున్న తరుణంలో..విద్యార్థుల సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు అనుగుణంగా ఈ పాఠశాల కార్యాచరణ ఉంటోంది.చదువుతోపాటు క్రమశిక్షణ,నైతిక విలువలు ఈ పాఠశాల ప్రత్యేకతను సజీవంగా ఉండటంతో 2025 నాటికీ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్తులు,వీడిసి సభ్యులు, పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# కియోలో కరాటే బ్లాక్ బెల్ట్ 7వ డాన్ డిప్లొమా అందుకున్న డాక్టర్ బోల్లి ఐలయ్య

### -రాష్టంలోని 30జిల్లాల నుండి పాల్గొన్న కేడిఎ కియో కార్యదర్శులు..



చిగురుమామిడి,మార్చ్ 03(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ డాక్టర్ బోల్లి ఐలయ్య ముదిరాజ్ కియోలో కరాటే బ్లాక్ బెల్ట్ 7వ డాన్ డిప్లమాను అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ కేడిఎ కియో తెలంగాణ 30జిల్లాల సెక్రటరీల సర్వసభ్య సమావేశం 3న సోమవారం హైదరాబాద్ లోని నాంపల్లి గాంధీభవన్లో టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు డాక్టర్ బొల్లి ఐలయ్య తెలిపారు.ఈ సమావేశంలో 30జిల్లాల నుండి ప్రధాన కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లుపేర్కొన్నారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అబ్జర్వర్గా ఓంకారనాథ్ యాదవ్ రావడం జరిగిందని,టీఎస్ కేడిఏ నేషనల్ క్యూ టోర్నమెంట్ నిర్వహణ విషయాలు,కరాటే క్రమశిక్షణ గురించి మాట్లాడటం జరిగినదన్నారు.ఇందుగాను తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా నుండి డాక్టర్ బోల్లి ఐలయ్య ముదిరాజ్ రికగ్నేషన్ కియో కరాటే బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ డిప్లమా తెలంగాణ రాష్ట్ర సీనియర్ గ్రాండ్ మాస్టర్ సిహాన్ రాపోల్ సుదర్శన్, మల్యాల రామస్వామికి స్టేట్ ట్రెజరర్,ఎల్బీ స్టేడియం కోచ్ గౌడ్ జహంగీర్ గాంధీభవన్లో ఘనంగా డాక్టర్ బోల్లి ఐలయ్య ముదిరాజ్ కి అఫీషియల్ బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ డిప్లమాను డాక్టర్ బోల్లి ఐలయ్య డిప్లమా అందుకున్నందుకు పలువురు జిల్లాలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మానుకోటకు సాగు నీరందించాలి...

### -నెల్లికుదురుకు ఎఇ లను కేటాయించాలి

### - రాష్ట్ర ఇరిగేషన్ అధికారికి బిజెపి వినతి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 3: మానుకోటకు సాగునీరందించాలని నెల్లికుదురు మండలానికి ముగ్గురు ఇరిగేషన్ ఏఈలను కేటాయించాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు,బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు మదన్ లాల్ రాష్ట్ర ఇరిగేషన్ డిప్యూటీ ఇఎన్ సి శ్రీనివాస్ కు హైదరాబాద్ లో సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ.. నెల్లికుదురులో కేవలం ఒకే ఒక ఏ ఈ ఉండడంతో సరైన సేవలు అందించ లేకపోతున్నారన్నారు. విస్తీర్ణం పరిధి ఎక్కువగా ఉండడంతో మరో ముగ్గురు ఏఈలను వెంటనే నియమించాలని కోరారు. జిల్లా కేంద్రం మానుకోట తో పాటు జిల్లాలో సాగునీరు అందించే ఎస్సారెస్పీ డిపిఎం 48,10 ఆర్ 1కాలువలలో పిచ్చి మొక్కలు పూడిక ఉండడంతో సాగు నీరందడం లేదని వెంటనే పిచ్చి మొక్కలు పూడిక తొలగించి నీటితో చెరువులు నింపి నీరందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వారితో పాటు నాయకులు సింగారపు సతీష్,చీకటి మహేష్,సందీప్,సాయి,నవీన్ పాల్గొన్నారు.

# మహిళల పై హత్యాచారాలను ఖండించండి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 3పని ప్రదేశం లో మహిళలకు రక్షణ కల్పించాలి మార్చ్ 1 నుండి 8వరకు అన్ని గ్రామాలలో శ్రామిక వర్గ మహిళా దినోత్సవాలు జరుపండి మహిళలకు హుజుర్నగర్ నియోజకవర్గం ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు ) పిలుపు. నేరేడుచర్ల లో జరిగిన పి ఓ డబ్ల్యూ నియోజకవర్గం కమిటీ మీటింగ్ లో నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మి మాట్లాడుతూ, దేశం లో రోజు రోజు కు పాలకవర్గాలు అవలంబిస్తున్న హిందూ ఫాసిస్ట్ విధానాల వలన మహిళల పై హత్యాచారాలు పెరుగుతున్నాయి అన్నారు. మహిళలకు రక్షణ అనేది కనుచూపు మేరలో కనిపించడం లేదన్నారు. పెట్టుబడి దారి సంస్కృతి, శ్రామిక వర్గ మహిళలను కించపరిచే విదంగా ప్రకటనలు ఇస్తుంది అన్నారు. మహిళా శరీరాన్ని వస్తువుగా చేస్తూ సాంస్కృతిక దాడికి పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రక్షణ చట్టాలను పాలక వర్గాలు ఏనాడో మట్టిపాలు చేసారని ఆమె ఆవేదన చెందారు. భారత పాలకులు అవలంబిస్తున్న దివాళాకోరు విధానాలకు, పెట్టుబడిదారి వర్గం చేస్తున్న సాంస్కృతిక విధ్వంసం కు వ్యతిరేకంగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వాడ వాడల ప్రదర్శనలు, మీటింగ్ లు నిర్వహించాలని ఆమె మహిళలకు పిలునిచ్చారు ఈ కార్యక్రమం లో పి ఓ డబ్ల్యూ కార్యదర్శి పావని, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, శ్యామల, సట్టు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్



మార్చి 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన మెడికల్ కాలేజీల పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించగా ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఫేస్-1 లో మంజూరైన జగిత్యాల మెడికల్ కాలేజీ ఆసుపత్రితో పాటు రాష్ట్రంలో ఇతర కాలేజీల పనుల పురోగతి ఏ దశలో ఉందని అధికారులను సమీక్ష సమావేశంలో అడిగి తెలుసుకున్న మంత్రి జగిత్యాల ఆస్పత్రిలో 650 పడకలకు గాను 330 పడకల ఆసుపత్రి గా ఉందని, మిగిలిన 320 పడగల ఆసుపత్రి పనుల కోసం ప్రభుత్వం గత నవంబర్లో జీవో జారీ చేయడం జరిగిందని అట్టి పనుల నిమిత్తం టెండర్లు పిలవాలని టిఎస్ఎంఐడిసిసిఇ ని మంత్రిఆదేశించారు. జగిత్యాల జిల్లా కేంద్రం లో నిర్మాణ పనులు పూర్తయిన మెడికల్ కాలేజి పనులకు బిల్లుల చెల్లింపుల విషయంలో కొంత ఆలస్యం జరుగుతుందని అట్టి బిల్లులను చెల్లించడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థులకు వసతి గృహం,హాస్టల్ మరియు తరగతి గదుల పనులు త్వరితగతిన పూర్తి కావడానికి అవకాశం ఉందని విద్యార్థులను చాలా ఉపయోగం గా ఉంటుంది అని మంత్రి దామోదర రాజనర్సింహాని కోరగా స్పందించిన మంత్రి పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు జగిత్యాల శాసనసభ్యులు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టినా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ





కొడిమ్యాల మార్చి 03.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ లో చేస్తున్న పరీక్షల గురించి,రిజిస్టర్స్ రికార్డులు పరిశీలించారు,ప్రజలకు అవసరమైన అన్ని రకాల పరీక్షలను చేయించాలని సూచించారు.తర్వాత ఫార్మసీ రూమ్ ని పరిశీలించారు, స్టాక్ రిజిస్టర్ ని తనిఖీ చేశారు. అన్ని రకాల మందులు ఉన్నాయో లేవో అడిగి తెలుసుకున్నారు.అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వచ్చేది ఎండాకాలం కాబట్టి ఎండ తీవ్రత ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి సిబ్బంది అందరూ అలర్ట్ గా ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.ఎండ దెబ్బ మరియు వడదెబ్బల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎండలో ఎక్కువగా ప్రయాణించకూడదని నీరు ఎక్కువగా తాగాలని మొదలైన జాగ్రత్తలు చెప్పాలని సూచించారు.తర్వాత అక్కడి నుండి తిప్పాయపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి రిజిస్టర్స్ రికార్డులు పరిశీలించారు. సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని. ఇబ్బంది పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.తర్వాత నమిలకొండలో నిర్మిస్తున్న నూతన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి పిల్లలందరికీ సరైన సమయంలో టీకాలను వేయించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్.జిల్లా ఇమేజెస్ అధికారి డాక్టర్ శ్రీనివాస్. మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి డాక్టర్ నరేష్, డిపిఓ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో అలరించిన ఫుడ్ ఫెస్టివల్.




హుజురాబాద్ మార్చి 03 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ మండలం సింగపురంలోని వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ అందరిని అలరించింది. విద్యార్థులే స్వయంగా ఘుమఘుమలాడే రుచికరమైన వివిధ రకాల వంటలను వండి వడ్డించారు. పలు రకాల సాంప్రదాయ వంటకాలు ఆకట్టుకున్నాయి. వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి. ఎన్ హనుమకుమార్ మాట్లాడుతూ.. ఆహారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మానవుల మనుగడకు ఆహారం ముఖ్యమని అన్నారు. ఆహారాన్ని వృధా చేయవద్దని,మంచి ఆహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని అన్నారు. అందరికీ మంచి పోషకాహారం అందినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందిన జాబితాలో చేరుతుందని అన్నారు. మంచి ఆహారం ద్వారా రోగాలు దూరం అవుతాయని అన్నారు,ఆహారంలో అన్ని రకాల ప్రోటీన్లు తీసుకోవాలని సూచించారు,ఎలాంటి ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ లేకుండా సేంద్రీయ ఎరువులతో సాగు చేస్తున్న ఆర్గానిక్ పంటలకు ప్రస్తుతం ఎంత ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. మన దేశం అభివృద్ధి బాటలో ఉన్నప్పటికీ.. ఇప్పటికీ నిరుపేద వర్గాలకు ఆహారం అందరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోషకాహారానికి, సిరిధాన్యాలకు పూర్వవైభవం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చరీ క్రీడాలో మరోసారి బంగారు పతకం సాధించిన రశ్మితరెడ్డి

## - ఈనెల 20 నుండి 29 వరకు గుంటూరులో జరుగే 'జాతీయ స్థాయి ' పోటీలకు ఎంపికయ్యారు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక): ఆర్చరీ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ 2025 పోటీలలో రశ్మిత రెడ్డి రెండవసారి బంగారు పతకం సాధించారు. మార్చి 2న సంగారెడ్డిలోని కొల్లాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లోజూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 నిర్వహించగా... సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మిత రెడ్డి పోటీలో పాల్గొని రెండవసారి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుండి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి, ఆర్చరీ చాంపియన్షిప్లో రెండవసారి మొదటి స్థానంలో నిలిచింది. బంగారు పతకాన్ని సాధించి ఈనెల 20 నుండి 29 వరకు ఆంధ్రప్రదేశ్ గుంటూరులో జరుగు నేషనల్ లెవెల్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది.రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ డాక్టర్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మిత రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. రశ్మిత రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని రెండవసారి బంగారు పతకం సాధించింది.

# చిన్న గొల్లగూడెం గ్రామంలో భూ వివాదం





## -కత్తులతో దాడి చేసుకున్న ఇరు వర్గాలు ఐదుగురికి తీవ్ర గాయాలు

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 3భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం చిన్నగొల్లగూడెం గ్రామంలో భూవివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణకు కారణమైంది. ఇరు వర్గాలు తెలిపిన వివరాలు ప్రకారం చిన్నగొల్లగూడెం గ్రామానికి చెందిన కౌలురి ముత్తారావు, దుర్గయ్య, వెంకన్న, సంజీవరావు, పుల్లారావు అనే అన్నదమ్ములకు చిన్నగొల్లగూడెం గ్రామంలో సుమారు 6 ఎకరాలు భూమి ఉంది, అన్నదమ్ముల భూమి పంపకాల నేపథ్యంలో చెలరేగిన గొడవ తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో ఇరువర్గాలు కత్తులతో దాడి చేసుకోగా ఐదుగురుకు తీవ్ర గాయాలు అయ్యాయి, అందులో ఒకరి పరిస్థితి తీవ్ర విషమంగా ఉంది. అక్కడే ఉన్న మరికొందరు తీవ్ర గాయాలైన వారిని అంబులెన్సుకు సమాచారం ఇచ్చి దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాల సేకరిస్తున్నారు.

# అయ్యోరిపల్లిలో బావిలో పడిన మహిళను ప్రాణాలతో రక్షించిన అగ్నిమాపక సిబ్బంది.

## -ప్రాణాలకు తెగించి మహిళా ప్రాణాలు కాపాడిన ఎస్ఎఫ్ఓ అనిల్ కుమార్ బృందం



వేములవాడ, మార్చి,3, తెలంగాణ పత్రిక.వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరుపల్లి గ్రామానికి చెందిన నేదూరి భారత అనే మహిళ ప్రమాదవశాత్తు బావిలో పడటంతో వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు స్థానికులు సమాచారం అందించారు. వేములవాడ ఎస్ ఎఫ్ ఓ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘటన స్థానిక చేరుకుని ప్రాణాలకు తెగించి మహిళను మంచం సహాయంతో బావిలో నుంచి బయటకు తీసి వెంటనే అంబులెన్స్ లో అస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్ ఎఫ్ ఓ అనీల్ కుమార్, లీడింగ్ ఫైర్ మన్ రాజేంద్రప్రసాద్, ఫైర్ మ్యాన్ శంకర్, ప్రేమ్ చంద్, ఉపేందర్, చంద్రశేఖర్ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరలక్ష్మీ మృతి పార్టీ, ప్రజా సంఘాలకు తీరని లోటు



మునగాల - ప్రతినిధి, మార్చి 3, (తెలంగాణ పత్రిక)మండల కేంద్రానికి చెందిన సిపిఐ (ఎం) సానుభూతి పరురాలు అలు గూరి వరలక్ష్మి (78) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. పార్టీ నాయకులు దేవరం వెంకట రెడ్డి ఆమె భౌతికాయాన్ని సందర్శించి పార్టీ జండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వరలక్ష్మి కుటుంబానికి పోరాటాల చరిత్ర కలిగి వుందని కొనియాడారు. ఆమె మామ అలుగూరి వీరనారాయణ పేదల పక్షాన నిరంతరం పనిచేశారని తెలిపారు. నాటి జమిం దారి వ్యతిరేక పోరాటంలో పాల్గొని అనేక నిర్బంధాలకు గురైయ్యా రని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు వారి కుటుంబం పార్టీకి అంకితమై పని చేస్తున్నారని తెలి పారు. అలుగూరి కుటుంబం చివరి వరకు కరుడు కట్టిన కమ్యూనీ ష్టులుగా నిలిచి మంచి పేరు ను సంపాదించుకున్నారని గుర్తు చేశారు. వరలక్ష్మీ మృతి పార్టీ ప్రజా సంఘాల కు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు కిన్నెర వెంకన్న, గడ్డం వినోద్, మహిళా సంఘం నాయకురాలు వుప్పుల పిచ్చమ్మ, మృతురాలి కుమారులు అలుగూరి నారాయణ, అలుగూరి హరినాద్ బాబు, అలుగూరి గిరిబాబు, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

# పోరాటాలతోనే గిరిజన ఆవాసాల్లో సౌకర్యాలు

అనకాపల్లి జిల్లా నాన్ షెడ్యూల్ గిరిజన ప్రాంతాల్లో అనేక గ్రామాల్లో పాఠశాలలు లేవు. మంచినీటి సౌకర్యం లేదు. అంగన్‌వాడీ కేంద్రాల్లేవు, వైద్య సౌకర్యం లేక డోలీలే గతి. విద్యుత్ సౌకర్యం లేదు. నివాసిత సమూహాలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వాలది. కానీ పట్టలేదు. ఈ గ్రామాలకు కనీస సౌకర్యాలు కల్పించే వరకు ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తేవాలని సిపిఎం నాయకత్వం భావించింది. వినతిపత్రాలు, విజ్ఞాపనలతో సమస్య పరిష్కారమయ్యేలా లేదు. దీంతో గిరిజనుల దైనందిన సమస్యలపై పోరాటాల కారణంగా వెలుగులోకి రావడంతో మీడియా ప్రాధాన్యత ఇచ్చి రాసింది. ఇవన్నీ అధికారులను ఆలోచింపజేశాయి. కదిలించాయి. పూరెక్కడుందో తెలీని ప్రజాప్రతినిధులు, అధికారులు నడుచుకొని గిరిజన గ్రామాలకు వచ్చారు. సమస్యలను దగ్గరుండి చూశారు. నీళ్లబంద. జీలుగులావా. సోంపురం, పశువులు బందు పివిటిజి గ్రామాలకు

# కొండాపూర్ లో హైనా దాడిలో లేగదూడ మృతి

ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలన్న బాధిత రైతు రాజు యాదవ్చిగురుమామిడి,మార్చ్ 03(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన చీకుట్ల రాజు అనే రైతుకు చెందిన లేగ దూడపై హైనా దాడి చేయగా మృతి చెందినట్లు బాధిత రైతు చీకుట్ల రాజు యాదవ్ తెలిపారు.రోజువారి లాగే తన వ్యవసాయ పొలం వద్ద లేగదుడను కట్టివేసి ఇంటికి వెల్లి తిరిగి సోమవారం తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లేసరికి లేగ దూడను హైనా చంపిన ఆనవాళ్లను గుర్తించామని రైతు కుటుంబం బోరున విలపించారు.బాధిత రైతు రాజు వెంటనే ఫారెస్ట్ అధికారులతో పాటు,పశువైద్యాధికారి సాంబరావుకు సమాచారం అందజేసినట్లు చెప్పారు.రెండు సంవత్సరాల లేగ దూడ దాదాపు 25వేల రూపాయల విలువ ఉంటుందని బాధిత రైతు రాజును ప్రభుత్వం తప్పకుండా ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు

# యూఎస్ ఎయిడ్ అసలు కథ

భారత ఎన్నికలలో ఓటర్లు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సాహక చర్యలు తీసుకొనేందుకు అమెరికా ప్రభుత్వ ఆధ్వర్యాన నడిచే ఏజన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్‌ఎయిడ్) సంస్థ 21 మిలియన్ డాలర్లు (రు.182 కోట్లు) మంజూరు చేసింది. దీన్ని జో బైడెన్ సర్కార్ కేటాయిస్తే డోనాల్డ్ ట్రంప్ సర్కార్ ఆ నిర్ణయాన్ని 90 రోజుల పాటు స్థంభింపచేస్తూ జనవరి 20న ఆదేశాలు జారీ చేశారు. నిజానికి ఈ మొత్తాన్నే కాదు, ప్రపంచమంతటా వివిధ దేశాలకు ఇస్తున్న మొత్తాలపై ఈ నిర్ణయం జరిగింది. ఈ సొమ్మును గతంలో ఇచ్చారా, రాబోయే రోజుల్లో ఖర్చుచేసేందుకు మంజూరు చేశారా, విడుదల చేశారా లేదా అన్నది స్పష్టం కావాల్సి ఉంది. బిజెపి నేతలు అమిత్ మాలవీయ, రాజీవ్ చంద్రశేఖర్‌ల స్పందన చూస్తే ఈ మొత్తం ఖర్చు చేసినట్లుగా అర్ధం అవుతున్నది. " ఓటర్లు బారులు తీరేందుకు 21 మిలియన్ డాలర్లా ? ఇది కచ్చితంగా భారత్ ఎన్నికల ప్రక్రియలో విదేశీ జోక్యమే. దీన్నుంచి ఎవరు లబ్ది పొందారు ? అధికారపక్షమైతే కచ్చితంగా కాదు " అని అమిత్ మాలవీయ చెప్పారు. ఆయన పరోక్షంగా కాంగ్రెస్ లబ్దిపొందినట్లు ఆరోపించారు. ఈ మాత్రం అర్ధం చేసుకోలేనంత అమాయకంగా మన జనాలు ఉన్నారా ?ప్రజాస్వామ్యాలను బలహీనపరచటం, జోక్యం చేసుకోవటానికి ఇది నిదర్శనం అని మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ప్రకటించారు. ఒక వైపు ప్రజాస్వామిక విలువల గురించి చర్చ చేస్తూ మరోవైపు నిర్లజ్జగా ప్రజాస్వామిక దేశాలను బలహీనపరిచేందుకు పూనుకోవడం దిగ్భ్రాంతి కలిగిస్తున్నదన్నారు. దీని మీద కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వలేదు. శుక్రవారం నాడు విదేశాంగశాఖ ప్రతినిధి మాట్లాడుతూ తామీ సమాచారాన్ని చూశామని, సహజంగానే ఇది ఎంతో ఆందోళన కలిగిస్తుందని, భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం గురించి ఆందోళనకు దారి తీసిందని చెప్పారు. సంబంధిత శాఖలు, ఏజన్సీలు దీని గురించి చూస్తున్నాయి, ఈ దశలో బహిరంగంగా ప్రకటించటం తొందరపాటు అవుతుంది, తరువాత చెబుతాం ఆయన అన్నారు.నిజానికి ఇంత స్వల్ప మొత్తంతో ప్రభావితమై ఒక రాష్ట్రం లేదా దేశంలో ఓటర్లు కుప్పలు తెప్పలుగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేస్తారా ? ఒక్కో ఎంపీ అభ్యర్థి వంద కోట్లు, ఎంఎల్‌ఏ అభ్యర్థి పాతిక కోట్ల రూపాయల వరకు ఖర్చు పెడుతున్న భారతావనిలో%ు%.ఏ మూలన చీమ చిటుక్కుమన్నా పసిగట్టే అమెరికన్లకు ఇంత చిన్న విషయం తెలియదా ? తామిచ్చే 182 కోట్లతో ఓటర్లు బారులు తీరతారా ? సాక్షాత్తూ అమెరికా ప్రభుత్వం వెల్లడించిన ఈ అంశం మీడియాలో చర్చకు దారితీసింది. వాస్తవాలను వెల్లడించేవరకు ఇది చర్చలో ఉంటుంది. సూది కోసం సోదికి పోతే పాత భాగోతాలన్నీ బయటపడినట్లు ఈ వ్యవహారంలో ఎంత పాత్ర ఉందో తెలియదు గానీ అమెరికాలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వీణారెడ్డి అనే ఆమె 2021 ఆగస్టు నుంచి 2024 జూలై వరకు అమెరికా సాయ ఏజన్సీ భారత డైరెక్టర్‌గా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఎవరినో గెలిపించేందుకు ప్రయత్నించారని తాను ఊహిస్తున్నట్లు ట్రంప్ ఒక సాధారణ వ్యాఖ్య చేశాడు. 2014కు ముందు పెద్ద మొత్తంలో అమెరికా సాయం వచ్చిందని, తాము అధికారంలోకి వచ్చాక నామమాత్రమని బిజెపి పెద్దలు చెబుతున్నారు. అదే నిజమైతే ఆ సొమ్మును మోడీ గెలుపుకోసం వినియోగించినట్లు ఎందుకు భావించకూడదు ? ఒక వేళ కాంగ్రెస్ కోసం ఖర్చు చేసి ఉంటే పదేండ్ల నుంచి బిజెపి పాలకులు నిజాల నిగ్గుతేల్చకుండా ఎందుకు మిన్నకున్నారు? బిజెపి మాజీ ఎంపీ మహేష్ జత్మలానీ%ు% వీణారెడ్డి గురించి ఒక ట్వీట్ చేశారు. ఎన్నికలు ముగిసిన తరువాత ఆమె అమెరికా వెళ్లారని, ఇక్కడ ఉంటే దర్యాప్తు సంస్థలు ఈ సొమ్ము గురించి ప్రశ్నించి ఉండేవారని చెప్పారు. తప్పించుకుపోయారన్న అర్ధం దీని వెనుక ఉంది. అమెరికాలో ఉంటే మాత్రం మన కేంద్ర ప్రభుత్వానికి అడిగే అవకాశం లేదా ? యూఎస్‌ఎయిడ్ ప్రభుత్వ సంస్థ, అందువల్ల వివరాలు ఇవ్వాలని నేరుగా మన ప్రభుత్వమే ఈ పాటికే ఎందుకు అడగలేదు ? జనానికి చెవుల్లో పూలు పెడుతున్నట్లుగా ఉంది. అమెరికా ప్రభుత్వ సమాచారాన్ని ఉటంకించిన ఇండియా టుడే వార్త ప్రకారం వీణా రెడ్డి హయాంలో మన దేశానికి అమెరికా సాయం రు.720 కోట్ల నుంచి 2022లో రు.2,500 కోట్లకు పెరిగినట్లు, 2023లో రు.1,515 కోట్లు, 2024లో రు.1,304 కోట్లు వచ్చాయి. ఈ సొమ్మును దేనికి ఖర్చు చేశారో నిగ్గుతేల్చాల్సింది పోయి, కాంగ్రెస్ మీద, మరొక పార్టీ మీద నిందలు వేస్తే కుదురుతుందా ? ఓటర్లను పెద్ద ఎత్తున రప్పించేందుకు ఇచ్చినట్లు చెబుతున్న 21మిలియన్ డాలర్లు(రూ.182 కోట్లు) అమెరికా కేంద్రంగా పని చేస్తున్న కన్సార్టియం ఫర్ ఎలక్షన్స్ అండ్ పొలిటికల్ ప్రోసెస్ స్ట్రెంతనింగ్–సిఇపిపిఎస్( ఎన్నికలు, రాజకీయ క్రమాన్ని పటిష్ట పరిచేందుకు ఏర్పడిన సహవ్యవస్థ)కు కేటాయించారు. ఇది అమెరికాలో ఉన్న ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టొరల్ సిస్టమ్స్, ఇంటర్నేషనల్ రిపబ్లికన్ ఇనిస్టిట్యూట్, నేషనల్ డెమోక్రటిక్ ఇనిస్టిట్యూట్ అనే సంస్థలతో కూడిన కూటమి. ఎలన్ మస్క్ నిర్వహిస్తున్న ప్రభుత్వ సామర్ధ్య శాఖ(డోజె) వెల్లడించిన సమాచారమే ఇది.సాయం పేరుతో ఎంత ఖర్చు చేస్తే అంతగా ఆర్థికంగా, రాజకీయంగా అమెరికా లబ్ది పొందింది తప్ప ఊరికే ఒక్క డాలరు కూడా వెచ్చించలేదు.అమెరికా సాయ సంస్థ 1949లో అధ్యక్షుడు ట్రూమన్ హయాం నుంచి తరువాత కాలంలో అనేక మార్పులు, చేర్పులతో సహా అనేక దేశాలకు నిధులు కేటాయిస్తున్నది. వాటిని కమ్యూనిస్టు వ్యతిరేక, తనను వ్యతిరేకించే దేశాలకు వ్యతిరేకంగా ప్రచారం, కుట్రలు, పాలకులు, ప్రభుత్వాలను కూలదోయటం, అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను ఆకట్టుకొనేందుకు, ఉగ్రవాదులతో సహా ఎన్‌జిఓలు, మరొక పేరుతో ప్రపంచ మంతటా తన తొత్తులను, విద్రోహులను సమకూర్చుకోవటం దానిపని. అందుకోసం ప్రపంచమంతటా పదివేల మంది సిబ్బంది, ఏటా వందబిలియన్ డాలర్ల వరకు బడ్జెట్‌తో నడుస్తున్నది. గూఢచార సంస్థ సిఐఏతో అనుసంధానించుకొని ప్రజాస్వామిక సంస్కరణలు, అభివృద్ధి పేరుతో కథ నడిపిస్తున్నది. మన దేశం, చైనాకు వ్యతిరేకంగా కుట్రలు చేసేందుకు 2004లో మిలీనియం ఛాలెంజ్ కార్పొరేషన్ (ఎంసిసి) ఏర్పాటు చేసి శ్రీలంక, నేపాల్ దేశాలను దానిలో చేరాలని వత్తిడి చేసింది. మొత్తం 29 దేశాలతో 2019 నాటికి 37 ఒప్పందాలు చేసుకుంది. 1990కి ముందు సోవియట్ యూనియన్‌తో ప్రచ్చన్న యుద్ధం సాగించిన కాలంలో దాని పనితీరు ఒక విధంగా ఉంటే తరువాత కొన్ని మార్పులు చేసుకుంది. చెప్పినప్పటికీ అది మన దేశానికీ ముప్పు తలపెట్టేదే.

# మానేరు కాల్వ నీళ్ల కోసం అధికారులను ప్రాధేయపడుతున్న రైతులు

**- అవహేళనగా మాట్లాడిన మండల పార్టీ కాంగ్రెస్ నాయకుల తీరుపట్ల నిరసన.**

**- రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు...**

**- కాల్వ ద్వారా నీళ్లు అందించకుంటే ఉద్యమిస్తామని అన్నారు...**

ముస్తాబాద్ మార్చ్ 03 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ పట్టణంలోని మానేరు కెనాల్ పారకం,19, 20, 20/1 నెంబర్ డిస్ట్రిబ్యూటర్ ల దగ్గర మానేరు కాల్వపారకం రైతులు కాళీ కాల్వలో నిరసన తెలియజేశారు.ఆదివారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రైతులు ఎవరు లేని సమయంలో మిట్ట మధ్యాహ్నం వచ్చి పొలాల దగ్గర ఫోటోలు దిగి, మొన్నటి రోజు ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయానికి వెళ్లి నీళ్ల కోసం అడిగిన రైతులను అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్తాబాద్ పట్టణంలో కెనాల్ పారకం కింద ఉన్న భూములకు 30 శాతం వరకే నీళ్లు అందుతున్నాయని, ఇంకా 70 శాతం పొలాలకు సక్రమంగా నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఇకనైనా కాంగ్రెస్ నాయకులు రైతులపై అబద్దాలు, అసత్య ప్రచారాలు చేయడం జంజేసి, బాధ్యత కలిగిన ప్రభుత్వ పార్టీగా రోడ్డుకెక్కకుండా అవగాహనతో మెదులుకోవాలని రోడ్డెక్కి మరొక్కసారి రైతులపై అసత్య ప్రచారం చేసి, రైతులను అవహేళన చేస్తే, హేయమైన మాటలు మాట్లాడితే రానున్న రోజులలో ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చివరి ఆయకట్టు వరకు నీటినందిస్తానని గతంలో చెప్పారని వారు సక్రమంగా నీళ్లు ఇవ్వకుండా ఇచ్చిన మాటను తప్పారని అన్నారు. ఇకనైనా మాటలు కాకుండా నీళ్లు ఇచ్చి పంటపొలాలను ఎండకుండా చూడాలని ఈ కాల్వ ద్వారా ఈరసముద్రం దాకా నీటిని విడవాలని లేని పక్షంలో రైతులము ఉద్యమించైనా మా పంట పొలాలు రక్షించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనాల్ పారకం రైతులు బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన అధ్యక్షుడు మెంగని మనోహర్, మిడిదొడ్డి బాలరాజు, చెవుల బాలేల్లు, సుంచు దేవయ్య, ఎడ్ల రాజు, జంగం శంకరయ్య, సుంచు రాజు, చింతల ఎల్లయ్య, చింతల రాజు, పెద్దులు, ఎల్లయ్య, లోకం శీను, పర్శరాములు, బండారి శ్రీను, సాకలి చంద్రం, చంద్రయ్య, ఎల్లం, ఎడ్ల రాజయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.







# కసాయి కొడుకులు.. కర్కశ కోడళ్లు.. జర నన్ను కనికరించండి సారూ..!

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-03

ఆ తల్లి ఐదుగురినికడుపు నిండా కన్నది.. పెంచి పెద్ద చేసింది. పెళ్లిళ్లు చేసి వాళ్ళకంటూ ఓ సంసారాన్ని నిలబెట్టింది. తోడుగా ఉంటాడునుకున్న భర్త ఆరేళ్ల క్రితం చనిపోతే అక్కున చేర్చుకుని కడుపు నింపాల్సిన కొడుకులు, కోడళ్లు ఆమెను పట్టించుకోవడం లేదు.. ఫలితంగా దేవాలయం ఎదుట కూర్చుని యాచించుకుంటూ కడుపు నింపు కుంటుంది. బువ్వ దొరికిన రోజు తినడం, లేదంటే ఓ ముసలి తల్లికి పస్తులుండటం అలవాటైపోయింది. దాదాపు మూడు నాలుగేళ్లుగా మౌనంగా భరిస్తూ ఉన్న ఆ తల్లికి కోపం వచ్చింది. తాను కట్టుకున్న ఇంట్లోకే తనను రానివ్వకుండా, కనీసం కడుపుకింత తిండి కూడా పెట్టకుండా అవస్థలు పెడుతున్న కొడుకులు, కోడళ్ల వేధింపులపై ఫిర్యాదు చేయడానికి సోమవారంజిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి నిజామాబాద్ కలెక్టరేట్ కు ఆయాస పడుతూ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె దీన స్థితిని గమనించిన దిశ ప్రతినిధి ఆమెను కలిసి మాట్లాడగా, తను పడుతున్న అవస్థల గురించి రోదిస్తూ వివరించింది.. ఆమె తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం కోస్లి ఫకీరాబాద్ గ్రామానికి చెందిన గుడ్డి ముత్తెమ్మ అనే 65 ఏళ్ల వృద్ధురాలు కొడుకులు, కోడళ్లు పట్టించుకోకపోవడంతో నిజామాబాద్ కలెక్టరేట్ కు వచ్చింది. తన ఆలనా, పాలనా పట్టించుకోని తన కొడుకులు, కోడళ్లపై ఫిర్యాదు చేయడానికి సోమవారం కలెక్టరేట్ కు వచ్చింది. ఆమెకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు. అందరికీ పెళ్లిళ్లయ్యాయి. ఎవరికి వారు వారి వారి సంసారాలతో సౌఖ్యంగా ఉన్నారు. ముత్తెమ్మ పెద్ద కొడుకు పోశెట్టి ఆరేళ్ల క్రితం చనిపోయాడు. కొడుకు చనిపోయిన ఏడాదికే ముత్తెమ్మ భర్త పోశెట్టి కూడా అనారోగ్యంతో చనిపోయాడని ముత్తెమ్మ తెలిపింది. నడిపి కొడుకు శ్రీనివాస్, చిన్న కొడుకు రమేష్ లు ఉన్నారు. తన ఇద్దరు కూతుళ్లకు పెళ్లిళ్లయి ఎవరి కుటుంబాలతో వారు వారి అత్తారి ఊళ్లలో సంతోషంగా ఉంటున్నట్లు ముత్తెమ్మ తెలిపారు.ఇకపోతే నాలుగేళ్లుగా తన ఇద్దరు కొడుకులు, తన పెద్ద కోడలు వారి పిల్లలు తనను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తన పెద్ద కోడలు, వారి పిల్లలు కూడా తనను ఇంట్లోకి రానివ్వడం లేదని, వాకిట్లోనే ఉంచుతున్నారని ముత్తెమ్మ వాపోయింది. తను బీడీలు చుట్టి సంపాదించిన డబ్బులతో నిర్మించుకున్న రెండు గదుల ఇంటిని కూడా వారే వాడుకుంటున్నారని, నన్ను ఆ ఇంట్లోకే రానివ్వడం లేదని వారు వాపోయారు. తమకున్న రెండెకరాల పొలాన్ని కూడా తన కొడుకులు నా సంతకం లేకుండానే వారి పేరున పట్టాలు చేయించుకుని నాకు మాత్రం తిండి పెట్టకుండా చంపుతున్నారని వాపోయింది.ఆకలేస్తోంది అన్నం పెట్టండని అడిగితే వీధిలో కుక్కకైనా తిండి పెడతాం కానీ, నీకు మాత్రం తిండి పెట్టేదే లేదని తెగేసి చెపుతున్నట్లు బాధిత వృద్ధురాలు తెలిపారు. తన ఇద్దరు కొడుకులు, ముగ్గురు కోడళ్ల పై నవీపేట్ పోలీసులకు మూడు సార్లు కంప్లైంట్ ఇచ్చానన్నారు. అయినప్పటికీ పోలీసులు తన గోడును పట్టించుకోవడం లేదని, నేరుగా కలెక్టర్ సారును కలిసి తన గోడును వెళ్లబోసుకుందామని వచ్చినట్లు దిశ ప్రతినిధి కి రోదిస్తూ తెలిపింది.కలెక్టర్ ను కలవనివ్వని బాధిత వృద్ధురాలి తోబుట్టువులు..కాటికి కాలుజాపిన వయసులో తిండి పెట్టకుండా, కనీసం తల దాచుకోడానికి కూడా నీడ కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న తన కొడుకులపై కలెక్టర్ ఫిర్యాదు చేయడానికి ఊరినుండి బయలుదేరిందన్న సమాచారాన్ని తెలుసుకున్న కొడుకులు కలెక్టర్ కు వృద్ధురాలు కలవకుండా అడ్డుకున్నారు. తమ తల్లి కలెక్టర్ ను కలిసేందుకు వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న కొడుకులు నిర్మల్ పట్టణంలో ఉన్న బాధిత వృద్ధురాలు ముత్తెమ్మ ను కలెక్టర్ గేటు దాటకుండానే అడ్డుకున్నారు. నిర్మల్ పట్టణంలో ఉంటున్న వృద్ధురాలు ముత్తెమ్మ తోబుట్టువు చెల్లెలు ఫోన్ చేసి ఎలాగైనా తమ తల్లి కలెక్టర్ ను కలుసుకోకుండా అడ్డుకోవాలని, మెప్పించి ఇంటికి తీసుకురావాలని కోరడంతో ఆశా వర్కర్ గా పని చేస్తున్న తన కూతురుతో కలిసి ముత్తెమ్మ చెల్లెలు నిజామాబాద్ కు వచ్చింది. కలెక్టరేట్ మెయిన్ గేటు వద్ద ముత్తెమ్మతో మాట్లాడి సముదాయించి ఆమెను కలెక్టర్ ను కలవనీయకుండా తమతో పాటు నిర్మల్ కు తీసుకెళ్లారు.



# కమ్యూనిస్టులపై రెండు సార్లు కుట్ర...

అంతర్జాతీయ అభివృద్ధికి సహాయం అందించేందుకు సంబంధించిన తమ సంస్థ (యు.ఎస్.ఎయిడ్)ను మూసేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రెండు ప్రధాన పాలక పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య ఇది ఒక ముష్టి యుద్ధానికి దారితీసింది. ఈ మూసివేత నిర్ణయంతో పాటు యు.ఎస్.ఎయిడ్ నిధుల గ్రహీతలుగా వున్న వారి జాబితా కూడా ప్రకటితమైంది. ఈ జాబితా ఆధారంగా భారతదేశంలో ఓటింగ్ శాతం పెంపుదల కోసం 2.1 కోట్ల డాలర్ల నిధులు అందినట్టు ట్రంప్ చెబుతున్నారు. ఆయన ఎవరో ఒకరిని ఎన్నికయ్యేలా చేసేందుకోసం ఈ నిధులు ఉద్దేశించాయంటూ ట్రంప్ ఈ వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లారు. దీని కొనసాగింపుగా మరో ముఖాముఖిలో 'ఓటింగ్ శాతం పెంపుదల కోసం ఈ నిధి భారతదేశంలోని తన స్నేహితుడు మోడీకి చేరింద'ని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనలను తీవ్రంగా పరిశీలించవలసిన అవసరముంది. వీటిపై లోతుగా దర్యాప్తు చేయాలి. నిజమని తేలేట్టయితే గనక ఇది మన దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో విదేశీ శక్తుల ప్రత్యక్ష జోక్యం తప్ప మరొకటి కాబోదు. కనుక ఈ డబ్బు నిజంగా ఏ ప్రయోజనాల కోసం ఎవరికి చేరింది, తెలుసుకునే హక్కు మనకుంది. యు.ఎస్.ఎయిడ్ అనేది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా అవసరమైన దేశాలకు, సమాజాలకు సహాయం అందజేసే అమాయకమైన సంస్థ ఏమీ కాదు. అమెరికా విదేశాంగ శాఖ వ్యవహారాల కొనసాగింపుగానే అది పనిచేస్తుంది. దాని దుందుడుకు విదేశాంగ విధాన ప్రయోజనాలను ముందుకు తీసుకుపోవడానికే పనిచేస్తుంది. ప్రచ్చన్న యుద్ధ కాలంలో నాటి సోవియట్ యూనియన్ ప్రభావాన్ని వెనక్కు కొట్టడానికే జాన్ ఎఫ్ కెనడీ యు.ఎస్.ఎయిడ్ నెలకొల్పారు. అప్పటి నుంచి ఆ యా దేశాలలో ప్రభుత్వాల మార్పులోనూ అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడి సోషలిస్టు ఉద్యమాలను అణచివేయడంలోనూ అది ముఖ్య పాత్ర వహించింది.ఇటీవల అంటే 2023లో కూడా మెక్సికో మాజీ అధ్యక్షుడు ఆండ్రూ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ తన దేశ అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని ఖండించారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకమై గ్రూపులకు యు.ఎస్.ఎయిడ్ నిధులు నిలిపేయాలని డిమాండ్ చేశారు. 2014లో యు.ఎస్.ఎయిడ్ క్యూబన్ ట్విటర్ వేదికగా జున్‌జునే అన్న ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి సోషలిస్టు క్యూబాలో అశాంతి, అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నించింది. అమెరికా ప్రయోజనలకు ముప్పుగా పరిగణించే ప్రభుత్వాలను మార్చివేయడానికి తామిచ్చే సహాయాన్ని సాధనంగా వాడటమనేది కొత్త లక్షణమేమీ కాదు. భారత దేశానికి ఈ విషయంలో మినహాయింపు కూడా లేదు. కేరళలో ఎన్నికైన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ సహాయాన్ని ఎలా వినియోగించిందో సాక్ష్యాధారాలతో సహా బయటపడింది.1957-59 మధ్య అంటే కేరళలో ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ నాయకత్వాన కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన సమయంలో భారతదేశంలో పనిచేసిన అమెరికా మాజీ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఒక ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు. "మేము కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయం చేశామన్నది వాస్తవం' అని ఆయన చెప్పారు. ఆ ప్రభుత్వాన్ని తర్వాత రద్దు చేసిన సంగతి కూడా తెలిసిందే. బంకర్ వాస్తవాలు బయటపెట్టిన సంచలన ఈ ఇంటర్వ్యూ పాఠం రికార్డులు కొలంబియా విశ్వవిద్యాలయం మౌఖిక చరిత్ర విభాగం ఆర్కైవ్స్‌లో అందుబాటులో వున్నాయి.అదే విధంగా 1973-75 మధ్య భారత దేశంలో పనిచేసిన అమెరికా రాయబారి డేనియల్ పాట్రిక్ మొయిన్‌హాన్ ఇలాంటి మరో ఒప్పుకోలు ప్రకటన చేశారు. ప్రమాదకర శాంతి (డేంజరస్ పీస్) అనే తన పుస్తకంలో మొయిన్‌హాన్ కమ్యూనిస్టుల పట్టును ఎదుర్కోవడం కోసం కాంగ్రెస్ పార్టీకి అమెరికా రెండు సందర్భాల్లో ఒకసారి కేరళలో మరోసారి పశ్చిమ బెంగాల్‌లో నిధులు సమకూర్చిందని వెల్లడించారు. భారత దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో అమెరికా చాలా చురుకైన పాత్ర పోషించిందనీ, గట్టిగా జోక్యం చేసుకుందనీ అమెరికా రాయబారులు స్వయంగా ఒప్పుకున్న ఈ రెండు సందర్భాలు సుస్పష్టం చేస్తున్నాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోసేందుకు ఆ విధంగా అమెరికా జోక్యం చేసుకుందని అర్థమవుతుంది.కనుక కాంగ్రెస్, బిజెపి (లేదా దాని పూర్వ రూపమైన జనసంఘ్)లకు విదేశీ జోక్యాన్ని ఆహ్వానించే విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదనే వాస్తవాన్ని బట్టి చూస్తే దేశ సార్వభౌమత్వం పట్ల ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల వారి నిబద్ధత ఏపాటిదో లేక నిబద్ధతా లేమి ఎంతటిదో కళ్లకు కడుతుంది.ఈ నేపథ్యంలో చూసినప్పుడు భారత దేశంలో ఓటింగు శాతం పెంపు కోసం 2.1 కోట్ల డాలర్ల చెల్లింపులు చేసినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించిన అంశం చాలా తీవ్రంగా తీసుకోవలసి వుంటుంది. దీన్ని విస్మరించడం లేదా తోసిపారేయడం కుదిరేది కాదు. అసలు అది దేనిగురించోనన్నట్లు మాట్లాడుతూ బిజెపి లేదా కాంగ్రెస్‌లు దాన్ని కప్పిపుచ్చడం జరగనివ్వకూడదు.ట్రంప్ ప్రభుత్వ వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయనీ ప్రభుత్వం దానిపై పరిశీలన జరుపుతున్నదనీ విదేశాంగ మంత్రి ప్రకటించారు. అంతకు మించి అసలు ఈ చెబుతున్న వాటిలో ఏమైనా నిజముందా లేదా అనేదానిపై మంత్రి పూర్తి మౌనమే వహించారు. కొన్ని మీడియా సంస్థలైతే ఈ నిధులు ఇండియా కోసం కాదనీ బంగ్లాదేశ్ కోసం ఉద్దేశించినవనీ వార్తలు ఇచ్చాయి. ట్రంప్ ఢాకాను ఢిల్లీ అని పొరబడి వుండొచ్చని చెప్పాయి. ఈ రకమైన వివరణ ఆశ్చర్యకరంగా వుండొచ్చు. ఏమైనా భారత దేశ వ్యవహారాల్లో యు.ఎస్.ఎయిడ్ జోక్యందారీ కార్యకలాపాలేమిటన్న దానిపై స్పష్టమైన పారదర్శకమైన వివరాలు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంటుంది.

## కరాటే కుంగు-ఫు వీర బాలికలు..
## శ్రీలక్ష్మి,అంజనీ దేవి,ఐశ్వర్యలకు గోల్డ్ మెడల్స్.





(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 3: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం జడ్పీహెచ్ఎస్ 9వ,తరగతి బాలిక అంజనీదేవి, 8వ,తరగతి విద్యార్థినిలు శ్రీ లక్ష్మీ,ఐశ్వర్యలు కాజీపేట లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే కుంగ్-ఫు పోటీలలో ప్రత్యర్థులను మట్టి కరిపించి గోల్డ్ మెడల్స్ సాధించి పథకాలు పొందారు.సోమవారం విజేతలను హెచ్ఎం రూపా రాణి అభినందించారు.వీరికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చి బంగారు పతకాలు సాధించేలా చేసిన కోచ్ రాజును ఎంఇఒ రూపరాణి ప్రశంసించారు. కార్య క్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్ పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థినీల ప్రతిభకు నగదు ప్రోత్సాహ బహుమతి
### ప్రిన్సిపాల్ కు చెక్కును అందజేసిన ఎం ప్రభాకర్



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి,మార్చ్ 3 (తెలంగాణ పత్రిక) మఠంపల్లి మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీలకు మార్చి నెలలో జరిగే వార్షిక పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినికి ప్రోత్సాహం కింద 5,000 రూపాయల నగదు బహుమతిని యం. ప్రభాకర్ ప్రకటించారు. దానికి సంబంధించిన చెక్కును బి అర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెండిపోలు రామచంద్రయ్య సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ప్రేండిపోలు రామచంద్రయ్య బహుమతి ప్రకటించిన ప్రభాకర్ ను అభినందించారు.

## ఓట్ల అవకతవకలపై సర్వే నిర్వహించిన జిల్లా పంచాయతీ రాజ్ అధికారి



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 03 (తెలంగాణ పత్రిక)మఠంపల్లి మండలం చెన్నై పాలెం, క్రింది తండ గ్రామపంచాయతీల ఓట్ల అవకతవకలపై జిల్లా పంచాయతీరాజ్ అధికారి నారాయణ రెడ్డి మరియు ఎంపీడీవో జగదీష్ కుమార్ కలిసి పంచాయతీరాజ్ కార్యాలయంకు సంబంధించిన అధికారులతో క్రింది తండా గ్రామపంచాయతీలో డోర్ టు డోర్ తిరిగి సర్వే చేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం

మునగాల – ప్రతినిధి, మార్చి 3, (తెలంగాణ పత్రిక)విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు తాడువాయి, వెంకటరాంపురం గ్రామాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడునని మండల విద్యుత్ అధికారి వికాస్ తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి, పొలం వద్ద పనులు ఉన్న రైతులు సహకరించగలరు తెలిపారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా:ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 3 ( తెలంగాణ పత్రిక )చర్లపల్లి డివిజన్ పరిధిలోని %ు% యన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యవర్గం అధ్యక్షుడు సిహెచ్ . వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, కనకరాజ్ గౌడ్, కోశాధికారి డి . రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, వీరయ్య, రంగారెడ్డి, జాయింట్ సెక్రటరీస్ హన్మంత్ రెడ్డి, బాల్ రాజ్, బుచ్చిరెడ్డి, రవీందర్ గౌడ్,ఆర్గనైసింగ్ సెక్రటరీ లు రాజేందర్ రెడ్డి, బాలరెడ్డి, నగేష్,రాజశేఖర్ రెడ్డి, అడ్వైసర్ లు తిరుపతయ్య గుప్తా, సూర్య భగవాన్, లక్మన చారి,లక్ష్మణ్ సింగ్,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## చివరి ఆయకట్టు వరకు
# సాగు నీరు అందచేయాలి

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్



కరీంనగర్ మార్చ్ 03 (తెలంగాణ పత్రిక) :నారాయణపూర్ రిజర్వాయర్ నుండి దిగువ ప్రాంతమైన రామడుగు మండలానికి సాగు నీరు అందించాలని రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ ఈఈ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ గారు హాజరై మాట్లాడుతూ రామడుగు మండలంలోని మోతె వాగు ద్వారా చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు మేము అధికారికంగా విడుదల చేయలేదన్నారని కానీ కాంగ్రెస్ నాయకులు మాత్రం మేము నీటిని విడుదల చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. కేవలం ఎన్నికల ప్రచారంలో మాత్రమే అధికారం కోసం చివరి ఆయకట్టు వరకు సాగు నీటిని విడుదల చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి రాగానే ప్రభుత్వ అధికారులు ఒక తీరు,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, నాయకులు ఒక విధంగా మాట్లాడం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు.బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నిరసన ప్రదర్శనలు చేస్తారనే భయంతో రాత్రికి రాత్రే గండి కొట్టారని తెలిపారు.ఇదే విధంగా చివరి ఆయకట్టు వరకు పంటలకు నీరు అందించాలని సూచించారు.లేని పక్షంలో రైతులతో పెద్ద సంఖ్యలో వచ్చి మేము కూడా గండి కొడుతామని హెచ్చరించారు.

## రైతు భరోసాను వెంటనే అందించాలనీ డిమాండ్ ...
### - బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.



– తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 3: మీడియాతో మాట్లాడు తూపెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు రెండు విడతల్లో ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా,ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ అన్నారు. సోమవారం వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఎకరానికి రూ.12 వేలు మాత్రమే రెండు విడతల్లో ఇస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ప్రకటించిందని అన్నారు. ఈ మేరకు రైతు భరోసాను గత జనవరి 26 తేదీన మొదటి విడత డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిందన్నారు. జనవరి 26వ తేదీ దాటి మార్చి మూడో తేదీ వచ్చినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. పెట్టుబడి సహాయం కింద అందించే ఈ డబ్బులు అందక ఎంతో మంది నిరుపేద రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

## పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన.అదనపు కలెక్టర్ నగేష్



తెలంగాణ పత్రిక మార్చి 3 మెదక్ జిల్లా ప్రతినిధి:సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్,తో కలిసి రంజాన్ మాసం పండుగ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్%ఉ%బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త డబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, స్పష్టం చేశారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా ఏమైనా సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నంబర్ లో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు మెదక్ ఆర్డిఓ రమాదేవి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జమ్మల నాయక్ మునిసిపల్ కమిషనర్స్, సంబంధిత ఇతర శాఖల అధికారులు మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి కలను నిజం
# చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం

### మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత- శ్రీనివాసరెడ్డి



గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 3) గంగాధర మండలం కురిక్యాల గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుంది.చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి ఎలక్షన్ గా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనిచేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఇండ్లు లేని అర్హులైన పేదలకు సొంత ఇంటిని కట్టి ఇవ్వడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది.ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కురిక్యాల గ్రామంలో 10 మంది అర్హులైన లబ్ధిదారులకు సోమవారం ముగ్గు పోసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.గత పది ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క నిరుపేదకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించింది.కురిక్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు

## ప్రమాదకరంగా ప్రధాన రోడ్డుపై అడ్డంగా విద్యుత్ స్తంభం
### భయాందోళనకు గురైతున్న ప్రయాణికులు.పట్టించుకోని విద్యుత్ అధికారులు



కామారెడ్డి , మార్చి 03 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందర ప్రధాన రోడ్డులో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. నిత్యం తాసిల్దార్ కార్యాలయం తో పాటు గడికోట, ప్రధాన ఆలయాలకు వెళ్లే దారిలో ఒక విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ అధికారులు విషయం తెలిసిన విద్యుత్ స్తంభాన్ని తొలగించడంలో విఫలమయ్యారు. ప్రతిరోజు వందలాదిమంది ప్రయాణికులు ఇదే దారిలో ప్రయాణిస్తున్న ప్రమాదం అని తెలిసిన అదికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ స్తంభం తుప్పు పట్టి ఉన్న విద్యుత్ స్తంభం ను చూసి ప్రజలు భయపడుతున్నారు. ఎప్పుడు ఈ విద్యుత్ స్తంభం కూలుతుందో, ఎవరిపై పడుతుందో అని ప్రయాణికులు అటుగా చూసిన వారికి గుండె నిబ్బరంతో ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా నూతన విద్యుత్ స్తంభమును అమర్చి ప్రమాదం నుండి ప్రాణాలకు బలికాకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి :తహసిల్దార్ సంజయ్ రావు




కామారెడ్డి,మార్చి03,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డిదోమకొండ మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సంజయ్ రావు తెలిపారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ,వ్యవసాయ శాఖ అధికారిని మణిదీపిక, ఏపీవో రజిని ,ఎక్సైజ్ సిబ్బంది, బీసీ హాస్టల్ వార్డెన్ ఉన్నారు

## చిలుకా నగర్ ఎస్ సి మాదిగ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులుగా విబి నరసింహా ఎన్నిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 3 ( తెలంగాణ పత్రిక ) చిలుక నగర్ ఎస్సీ మాదిగ సంక్షేమ సేవా సంఘం కు ఎన్నికల నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తారు. 2025-2027 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంగం అధ్యక్షులుగా వి. బి. నరసింహ, గౌరవ అధ్యక్షులుగా శామీర్ పేట్ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా మొగిలిపాక రామచందర్, జోగు రామ్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అంతకల్లా అశోక్, సంయుక్త కార్యదర్శి గండి నర్సింగరావు, జోగు సుదర్శన్ కోశాధికారిగా పల్లాటి రమేష్, ఉపకోశాధికారిగా సుక్క హరిబాబు, సలహాదారులుగా బొల్లం లక్ష్మణ్, రామ్ చర్ల బలరాం, మారపాక నాగయ్య లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా భీ విద్యాసాగర్ గండి కృష్ణ పి నాగార్జున సభృతి సతీష్లు వ్యవహరించగా ఎన్నికల కమిషనర్ గా చుక్కా పరశురాం లు వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వి బి నరసింహ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తానని, సంఘ సభ్యులందరినీ కలుపుకుపోయి ముందుకు వెళ్తానన్నారు. సంఘంలోని సభ్యులకు ఏ ఆపద వచ్చిన ముందుండి సహకరించి పరిష్కరిస్తానన్నారు. సంఘంలోని సభ్యుల సూచనలు సలహాలు తీసుకొని అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్‌కు అర్హత సాధించిన తేజో కిరణ్



నర్సంపేట మార్చి 03 (తెలంగాణ పత్రిక) నర్సంపేట: వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కి అర్హత సాధించారు.ఎనిమిదో తరగతికి చెందిన బర్ల తేజో కిరణ్ స్కాలర్ షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్.ఎం రమాదేవి తెలిపారు. దీని ద్వారా విద్యార్థికి ఆర్థికంగా లబ్ది జరగనుంది. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు ప్రతీ ఏటా రూ.12వేలు నగదును ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బర్ల తేజో కిరణ్ ని హెచ్.ఎంరమాదేవి, ఉపాధ్యాయ బృందం అభినందిం చారు. మిగతా విద్యార్థులు తేజోకిరణ్ ని స్ఫూర్తిగా తీసుకుని స్కాలర్ షిప్ లు సాధించాలని సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ పొన్నం మహేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్, కల్పన దేవి, రవీందర్, డానియల్, సుధాకర్, ప్రతాప్, ఫాతిమా, ప్రభాకర్, అండాల, అరుణ, శ్రీదేవి, వెంకటయ్య, రఘుపతి పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానము నందు మహాశివరాత్రి జాతర 2025 ముగింపు



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 3శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానము నందు మహాశివరాత్రి జాతర 2025 ముగింపు సందర్భంగా ఏకాదశ రుద్రాభిషేకము దేవాలయం నందు ఘనంగా నిర్వహించబడినది.దేవాలయ జాతర హుండీ లెక్కింపు కార్యక్రమము జరిగినది.ఈ కార్యక్రమంలో మొత్తము రూపాయలు ?22,56,619=00 27 గ్రాముల 27 మిల్లి గ్రాములు మిశ్రమ బంగారము,9 కిలోల 340 గ్రాముల మిశ్రమ వెండి మాత్రమే వచ్చినవి. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహా కమిషనర్ శ్రీమతి నాయిని సుప్రియ , దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమౌళి , దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్ల శంకరయ్య , గ్రామ పెద్దలు బొడ్డుపల్లి రాజన్న, కోల శ్రీనివాస్, తోడేటి గోపాల కిషన్, చిందం శ్రీనివాస్, మాజీ ధర్మకర్తలు కొండ్ర రామచంద్ర రెడ్డి,ఫంగ కిష్ఠంకర, వాసం శ్రీనివాస్, మొదలగు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి వి అనూష తెలిపారు. కార్యక్రమంనకు సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి ,బందోబస్తు నిర్వహించారు.



## బాలికల వసతిగృహం లో ఆరోగ్య శిబిరం



కామారెడ్డి, మార్చి 03, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లారాజంపేట మండలానికి సంబంధించిన వైద్యాధికారి జంగంపల్లి గ్రామం లో ఉన్న వసతి గృహంలో భిక్కనూర్ మండలం లో కేజీబీవి బాలికలకు ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈమె మాట్లాడుతూ 45 మంది బాలికల వైద్య పరీక్షలు నిర్వహించి 42 మంది విద్యార్థులకు మందులు అందజేశారన్నారు. అనంతరం ఆరోగ్యం పై అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజూర్, శ్రీలత ఏఎన్ఎం, హాస్టల్ స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.

## ప్రజావాణికి దరఖాస్తులు 24లనుస్వీకరించిన అదనపు కలెక్టర్ నగేష్



తెలంగాణ పత్రిక మార్చ్ 3 మెదక్ జిల్లా ప్రతినిధి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడాతూ. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాచారెడ్డి పి సి హెచ్ లో 21 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు



కామారెడ్డి, మార్చి 03,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లామాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆదర్శ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 21 మంది గర్భిణి స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మహిళలకు రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశామన్నారు. గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమయ్యేలా అవగాహన కల్పించారు . గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

## మార్పు డెస్క్ను సందర్శించిన జిల్లా ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారి



కామారెడ్డి, మార్చి 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోనే మార్పు డెస్క్ ను సోమవారం జిల్లా మాత శిశు ఆరోగ్య ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మార్పు డెస్క్ ద్వారా వివిధ గ్రామాల నుంచి జిల్లా ఆస్పత్రికి వచ్చే గర్భిణీలకు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు , రికార్డులు పరిశీలించిన ఆమె సిబ్బందికి పలు సూచనలు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నూతి శ్రీకాంత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 3 ( తెలంగాణ పత్రిక )పిసిసి ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు బీసీ కార్పొరేషన్ చైర్మన్. నూతి శ్రీకాంత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు. తెలిపిన ఓబిసి రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్, ఏరువా అశోక్, ప్రసాద్,



## గ్రంధాలయాన్నిప్రారంభించిన ఎంపీ ఈటల, ఎమ్మెల్యే బండారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్ప ల్ మార్చ్ 3 ( తెలంగాణ పత్రిక )హబ్సీగూడ డివిజన్ కార్పొరేటర్ కత్తిని చేతన హరీష్ ప్రత్యేక చదువుతో డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నంబర్ 8 లో గల గిరిజన బస్తి కమ్యూనిటీ హాల్ లో సీస్సార్ ఫండ్స్ తో నూతన గ్రంధాలయాన్ని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి ప్రారంభించడం జరిగింది. వెరిక్స్ అన్నలాటిక్స్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో సుమారు రెండు లక్షల రూపాయలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, రాసేవారికి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుం దని ఒకరికి మెరుగైన ఉద్యోగాలు సాధించేందుకు దోహదపడుతుందని కార్పోరేటర్ తెలిపారు, ఈటల రాజేందర్ మాట్లాడుతూ సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, ప్రజలకు మేలుకోలిపె జాగృతజ్యోతులుగా సమాజానికి మార్గదర్శకాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంధాలయాలు దేవలయాలతో సమానం అన్నారు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను అధునీకరించాలని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ లో లీడర్స్ స్కూల్ ఏర్పాటు చేసి అలాగే అక్కడ ప్రవేట్ వ్యక్తులు కూడా వుంటున్నారు అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపీ ఈటల రాజేందర్ ముందు తెలుపగా ఎంపీ ఈటల రాజేందర్ వారిని వెంటనే కాళీ చేయాలని తెలిపారు.స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి వెరిక్స్ అనలాటిక్స్ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ సంద్రీ,



సూర్య ప్రకాష్, బిజెపి నాయకులు సంజయ్ పటేల్ నేలకొండ సుమన్ రావు ప్రధాన కార్యదర్శి చెన్నూర్ ఎల్లాచారి చింత గింజ ప్రవీణ్ బండి పద్మ జిల్లెల్ల రవీందర్ రెడ్డి గడ్డం సాయికిరణ్ బొమ్మ బొమ్మ గౌలి రఘుపతి గౌడ్ బానోతు పడాతీయ నాయక్, కణావత్ రాజు నాయక్ రమేష్ నాయక్ అల్కాపురి సురేష్ కట్ట భాస్కర్ జిల్లా శ్రీనివాస్ హరిబాబు పెంటవల్లి వెంకన్న పీసరి శంకర్ పారుపల్లి హనుమంతరావు ఆవుల సుధాకర్ సుదర్శన్ రెడ్డి వెంకట సాయి సాధినేని గీత కొండేరు స్రవంతి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్, దినేష్ , వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ,టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు




కొత్తగూడెం టౌన్ మార్చి 3( తెలంగాణ పత్రిక)సుజాతనగర్ మండలం, శీతంపేటబంజర గ్రామం నందు జూలూరుపాడు ఎస్ఐ రవి బావమరిది వివాహ విందు వేడుకకు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగిందికొత్తగూడెం లోని బర్మాక్యాంప్ 13వ వార్డునందు మాజీ కౌన్సిలర్ శ్రీమతి వనచర్ల.విమల - వివిఎస్ఎస్ స్వామి(కొండా) దంపతుల కుమారుడు చైతన్య అజయ్ వెడ్స్ శ్రీలేఖ్య నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ,టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల .వెంకటరెడ్డి ,శెట్టిపల్లి.వెంకటేశ్వర్ల , మాలోత్. మంగీలాల్ నాయక్, దుద్దుకూరి. మధుసూదన్ రావు,ఆర్ కె నాయుడు, లచ్చునాయక్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, కొత్తగూడెం ఓబిసి పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,సుజాతనగర్మండల ఓబిసి అధ్యక్షులు కసనబోయిన.లక్ష్మణ్,మాజీ ఏఎంసి డైరెక్ట్ బోడా.హరి,బొబ్బల.వెంకట్ యాదవ్,రవికుమార్,యువనాయ కులు విగ్నేష్,బాబు,మెంతుల కృష్ణ, ఎల్ఐసి లాలూ నాయక్, హీరాలాల్,విజయ్, గణేష్,కోటి, ఉపేందర్, శ్రీను, బాబూలాల్, మిరియాల కిరణ్ కుమార్,సాయి చందూ మరియు బందు మిత్రులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో ప్రాజెక్టులను ప్రదర్శించిన సుందరగిరి విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన గ్రామస్తులు..



పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో సోమవారం జరిగిన సైన్స్ ఫెయిర్(వైజ్ఞానిక ప్రదర్శన)లో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన విద్యార్థులు పలు ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు.సెయింట్ జోసెఫ్ లో చదువుతున్న సుందరగిరి విద్యార్థులు పత్తెం భవ్యకృతి, పత్తెం హన్షిత్ పటేల్,గందె సాయి చరణ్,జీల శ్రీనిత్య,జీల అశ్విత్,గందె చైత్ర,జీల సుశాంత్, కక్కెర్ల మనోవిశ్వంత్ గౌడ్,బట్టు చైత్రిక తదితరులు స్వతహాగా తయారుచేసిన పలు ప్రాజెక్టులను వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించి వివరించగా పాఠశాల ఉపాధ్యాయులు, సుందరగిరి గ్రామస్తులు,పలువురు అభినందించారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని,విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత అభిలాషను పెంచడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## డిజె సౌండ్స్ పై పోలీసుల ఆంక్షలు

-వివాహ,ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు- వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యుగేందర్.

తెలంగాణ పత్రికా వలిగొండ మండలం మార్చి 3. మీడియాతోమాట్లాడుతూ. ఇంటర్మీడియట్, పదవతరగతి , ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో, ఇతర వేడుకలలో డీజేసౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డీజే ల యజమానులపై మరియు వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజే లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపబడున్నాని . కావున డీజే సౌండ్స్ నిర్వాహకులు మరియు వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని పోలీస్ వారి హెచ్చరిస్తున్నారు.




## క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత... ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి, మార్చి 03,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట్ గ్రామానికి చెందిన మంగళపల్లి విజయ (51) క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నడంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మురికి వంశీకృష్ణ సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచి ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తరఫున అభినందనలు తెలియజేశారు.ప్రతిరోజు చాలామంది వివిధ చికిత్సల నిమిత్తమై రక్తం కావాలని ప్రార్థించడం జరుగుతుందని వారికి



కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలి రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

## ఎర్రపహాడ్ పీ హెచ్ సి లో అమ్మ ఒడి కార్యక్రమం



కామారెడ్డి, మార్చి 03,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాతాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అమ్మవారి కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్జుమన్ నజీరా తెలిపారు. గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రక్త పరీక్షలు అవసరం ఉన్న గర్భిణీ మహిళల రక్త నమూనాలను సేకరించి తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రానికి పంపామన్నారు. గర్భిణీలు పౌష్టికారం తీసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.

## ప్రతి ఒక్కరు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి



కామారెడ్డి, మార్చి 03,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లాదోమకొండ ఉపవైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ రవీందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు వాడాలని, తీవ్ర సమస్య ఉన్నవారు అద్దాలు వాడాలని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న మండల పరిధిలోని ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## విట్టల్ రుక్మిణి మందిరంలో అఖండ హరినామ సప్తహా...



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 3.పోతంగల్ మండలంలోని దోమలేడ్గి గ్రామంలో నూతనంగా నిర్మించిన విఠల్ రుక్మిణి మందిరంలో ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న అఖండ హరి నామ సప్తాహ కొనసాగుతుంది. సంత్ నాందేవ్ మహరాజ్ మఠ్ సంస్థాన్ బారోల్ ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా నిర్మించిన విఠల్ రుక్మిణి బాయి మందిరంలో ఈనెల 6వ తేదీన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా మందిరంలో అఖండ హరినామ సప్తాహ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సప్తాహ ముగింపు కార్యక్రమం ఈనెల 7వ తేదీన ఉంటుందని మందిరం కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

- డీఈవో శ్రీనివాస్ రెడ్డి.



దుబ్బాక ప్రతినిధి, మార్చి03(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని అన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, కూరగాయలు, వంట పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి పిల్లలకు మంచి భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు.పరిశుభ్రత వాతావర ణంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు.తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల, సామర్థ్యాలను పరిశీలించి వర్క్ షీట్స్ ఏ విధంగా చేస్తున్నారో చూసి అభినందిచారు. పాఠశాలలో ఉపాధ్యాయుల గూర్చి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఒకరు 2024 డిఎస్సి ఉపాధ్యాయ శిక్షణలో ఒకరు, మరొకరు డిప్యూటేషన్ లో మరొక పాఠశాలలో ఉన్నారని ప్రధానోపాధ్యాయులు ఏ చంద్రశేఖర్ తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలకు హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందేటట్టు చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ కు టి యు డబ్ల్యూ జే మేడ్చల్ జిల్లా డైరీ అందజేసిన జిల్లా ప్రతినిధులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 3( తెలంగాణ పత్రిక )మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది బాలరాజు, దొంతుల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ గారికి టీయూడబ్ల్యూజే, రాష్ట్ర , మేడ్చల్ జిల్లా డైరీ ని అందజేసిన జిల్లా యూనియన్ ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్కయ్య, హరినాథ్, జిల్లా కమిటీ సభ్యులు , మల్లారెడ్డి, విజయ్,ఏవి శ్రీధర్ రావు, గంగరాజు, భూపాల్, రవి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్ల మహేందర్రెడ్డి, కూకుట్ల నరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లో ఓల్టేజి సమస్యలు లేకుండా చూస్తాం

### - సిద్ధిపేట జిల్లా నోడల్ ఆఫీసర్ సాయి బాబా



దుబ్బాక ప్రతినిధి, మార్చి03(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి, సిద్దిపేట రూరల్ చిన్నగుండవెల్లి సబ్ స్టేషన్లను జిల్లా నోడల్ ఆఫీసర్ టీజీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కమర్షియల్ సాయిబాబా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు లోడ్ మానిటరింగ్, వేసవికాలంలో రైతులకు, గృహాలకు ఇతర కేటగిరి విద్యుత్తు వినియోగదా రులకు నిరంతరాయ సరఫరాలో భాగంగా నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడానికి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఎక్కడ కూడా లో వోల్టేజి సమస్య లేకుండా చూస్తామ న్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సూపర్ డెంట్ ఇంజనీర్ చంద్రమోహన్, డివిజన్ ఇంజనీర్ టెక్నికల్ శ్రీనాథ్, సిద్దిపేట డివిజన్ ఇంజనీర్ రామచంద్రయ్య, కన్స్ట్రక్షన్ ఏడిఈ కృష్ణమోహన్, దుబ్బాక సబ్ డివిజన్ ఏడిఈ గంగాధర్, దుబ్బాక రూరల్ ఏఈ జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి అండర్ గ్రౌండ్ సమస్య ను ఎంపీ దృష్టికి తీసుకెళ్తా : బీజేపీ సీనియర్ నాయకులు సదానంద గౌడ్

కుకునూరుపల్లి, మార్చి03,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం రామచంద్ర పురం గ్రామం నుండి వెళ్తున్న రైల్వే లైన్ నిర్మాణం, గ్రామ బిటి రోడ్డు మధ్యలో వెళ్లడం ద్వారా గ్రామ ప్రజల వాహనాల రాకపోకలకు జరుగుతున్న అవాంతరాలను రామచంద్రపురం గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకవచ్చారని బీజేపీ సీనియర్ నాయకులు సదానంద గౌడ్ తెలిపారు. ఈ విషయాన్ని త్వరలోనే మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశగా చర్యలుంటాయని ఆయనను కలిసిన గ్రామస్తులకు సదానంద గౌడ్ భరోసానిచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,3 (తెలంగాణ, పత్రిక):లి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు అరికాంతపు రాజు ఇటీవల అప్పుల బాధతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే బండారి భీమయ్య అనారోగ్యంతో మరణించగా..వారి కుటుంబాలను సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న అరికాంతపు రాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసాను కల్పించారు. ప్రభుత్వం నుండి లబ్ది చేకూరేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన గత బీఆర్ఎస్ పాలకులు రైతులకు ఎలాంటి సహాయ, సహకారాలను అందించలేదన్

## నూతన వస్త్రాధారణ మహోత్సవంలో పాల్గొన్న టీజీఎస్సీసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 3)మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలోని అభిషేక్ ఫంక్షన్ హాల్ లో ఈ రోజు జరిగిన ఝరాసంఘం మండలం ఇస్లాంపూర్ గ్రామం బజగురు కుమార్తె కుమారుడు ల నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో టీజీఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం గారు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ క్రిష్ణ శివన్నపాటిల్ సంగారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మల్లికార్జున్ పాటిల్ చెంగల్ జైపాల్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు



## మామిడి సీజన్ లో సమస్యలు లేకుండా చూస్తాం

### -రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యం-మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

అబ్దుల్లపూర్ మెట్ మర్చ్ 03 (తెలంగాణ పత్రిక):-మామిడి సీజన్ లో సమస్యలు లేకుండా చూస్తాం అని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు.బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి దిగుమతులు వస్తున్న నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం కార్యాలయం ఆవరణలో మామిడి వ్యాపారస్తులు సంబంధిత అన్ని శాఖల అధికారులు మార్కెట్ సిబ్బంది పాలకవర్గం తో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మామిడి వ్యాపారులు సీజన్ లో ఎదుర్కొంటున్న సమస్యలను సలహాలను తెలియచేయడం జరిగింది.వారు తెలియపర్చిన సమస్యలకు అధికారులు పాలకవర్గం సమాధానం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని,రైతులు,వ్యాపారులు అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటామని అన్నారు.కనీస వసతులు కలిపిస్తామని రైతులకు విశ్రాంతి,వైద్య సేవలు,ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ వంటి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.ఎప్పుడు లేని విధంగా ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపడతామని అన్నారు.గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ



పాలకవర్గం ఒక కుటుంబంలా ఉండి ఎక్కడ సమస్య ఉన్న దగ్గరుండి పరిష్కరి స్తామని అన్నారు.అధిక కమీషన్లు వసూలు చేస్తే మార్కెట్ లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక సీఐ అంజిరెడ్డి,ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు,ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి,మార్కెట్ వైస్ చైర్మన్,బాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,జైపాల్ రెడ్డి,అంజయ్య,లక్ష్మి,నరసింహ,గోవర్ధన్ రెడ్డి,నవరాజ్,గణేశ్ నాయక్, మచ్చెందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం మార్కెట్ కమిటీ అధికారులు,పలువురు వ్యాపారులు,సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ చేసిన ఏఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మొడెం మల్లేశం

వరంగల్ జిల్లా మార్చి 03 (తెలంగాణ పత్రిక) అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య ములుగు జిల్లా కేంద్రంలోని కార్మిక సంఘం కార్యాలయంలో కమలాపురం రేయాన్స్ బిల్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సిన వేతనాలు, తదితర బెనిఫిట్స్ చెల్లించాలని కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య (న్యూ) ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. 1979 లో స్థాపించబడిన బిల్ట్ రేయాన్స్ పరిశ్రమ సుమారుగా ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి జీవనోపాధిని కల్పించింది. కానీ బిల్ట్ యాజమాన్యం 2014లో ఎలాంటి లాకౌట్ ప్రకటించకుండా పరిశ్రమను మూసివేసినది. దీనితో ప్రత్యక్షంగా పనిచేసిన 650 కార్మికులకు కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయి ఈ రోజు చెట్టుకొకరు పుట్టకొకరుగా కార్మికులు చెల్లాచెదరైనారు. యాజమాన్యం పరిశ్రమను మూసివేసినప్పటినుండి కార్మికులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసినారు. చివరకు లేబర్ కోర్టు ను కార్మికులు ఆశ్రయించగా కార్మికులకు రావలసిన వేతనాలు జీతభత్యాలు పిఎఫ్ తదితర బెనిఫిట్స్ చెల్లించాలని లేబర్ కోర్టు తీర్పు ఇచ్చినది. కానీ లేబర్ కోర్టు తీర్పుకు భిన్నంగా కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన కోట్ల రూపాయలను రాకుండా చేసి అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడినారు. ఎన్నికల ముందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేము అధికారంలోకి వచ్చాక బిల్ట్ పరిశ్రమను తెరిపిస్తామని కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఇచ్చిన హామీని మర్చిపోయి యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్టలు కొడుతున్నారు. ఇదే అదనుగా భావించిన యాజమాన్యం తమ పరిశ్రమ భూములు మొత్తాన్ని ఇతర కంపెనీకి అమ్మేసుకుని చేతులు దులుపుకుంది. కార్మికులకు ఒకవైపు కార్మిక సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై ద్రోహం చేశారు. మరోవైపు పాలకులు యాజమాన్యాలతో కలిసి కార్మికుల ఉపాధిని దెబ్బతీశారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలబడి పోరాటాల ద్వారా మాత్రమే తమకు రావలసిన హక్కులను బెనిఫిట్స్ను పొందాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అలాగే రేయాన్స్ బిల్ట్ పరిశ్రమ ఆస్తులను కొనుగోలు చేస్తున్న నూతన యాజమాన్యాలు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా



ఎలాంటి పనులు చేపట్టకూడదని హెచ్చరించారు. కార్మిక వర్గం కూడా తమకు రావలసిన బెనిఫిట్స్ వచ్చేవరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మికులను కోరినారు. 1972 గ్రాటివిటీ చెల్లింపు చట్టం ప్రకారం 2014 నాటికి నమోదయి ఉన్న కార్మికులందరికీ గ్రాటివిటీ చెల్లింపులు జరపాలి,బిల్ట్ మూత అక్రమం, చట్టవిరుద్ధం కనుక ఎన్సీఎల్టీ తీర్పు ప్రకారం బిల్ట్ కంపెనీ నుండి 70 కోట్ల రూపాయలకు పైగా కార్మికులకు చెల్లించాలి, కంపెనీ ఆస్తులు రఘునాథపల్లి దగ్గర ఉన్న భూమి తో సహా అన్నింటిని కార్మికుల జీతభత్యాలు పరిహారాలను చెల్లించటానికి గాను బహిరంగ అమ్మకాలకు పెట్టాలి, హైకోర్టులో కార్మికులు వేసిన పిటిషన్ ఉపసంహరణ మోసపూరితమైనది. అక్రమమైనది కనుక చట్టవిరుద్ధమైనది. చెల్లదు గాక చెల్లదు కార్మిక శాఖ పిటిషన్ను రివైవ్ చేయాలి, కార్మికులతో సంబంధం లేకుండా చట్టవిరుద్ధంగా 12 మంది కార్మిక సంఘ జేఏసీ నాయకులు ఎవరెవరితోనో కుదుర్చుకున్న లావాదేవీలను బయటపెట్టాలి, తనకు సంబంధం లేని తన పరిధిలో లేని మహబూబాబాద్ ఏసిఎల్ పరిధిలోని బిల్ట్ కార్మికుల డిమాండ్లపై అక్రమ, అనామత్తు ఒప్పందం కుదిర్చిన జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీతను ఉద్యోగం నుండి తొలగించి క్రిమినల్ చట్ట ప్రకారం విచారణ జరిపించాలి, ఈ కార్యక్రమంలో, తెలంగాణ రైతు కూలీ సంఘం ములుగు జిల్లా నాయకులు పల్లె బోయిన స్వామి, బానోతు నరసింహ, నాంపల్లి స్వామి, బైకని కుమార్, వనక్క తదితరులు పాల్గొన్నారు.విప్లవాభివం దనాలతో.... కామ్రేడ్ మోడెం మల్లేశం అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,

## మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలోప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుండి నుండి ఫిర్యాదులు స్వీకరించిన మెదక్ డిఎస్పీ. ప్రసన్న కుమార్



తెలంగాణ పత్రిక మార్చి 3 మెదక్ జిల్లా ప్రతినిధి మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. అధేశాలమేరకు మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ గారు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి..డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము డి.ఎస్.పి తెలియజేశారు.

## ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



-ప్రజావాణికి (57) ఫిర్యాదులురంగారెడ్డి మార్చ్ 03 (తెలంగాణ పత్రిక):-సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (57) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ-34,ఇతర శాఖలు 23,మొత్తం 57 దరఖాస్తులు అందాయి.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి



కోరుట్ల తెలంగాణ పత్రిక, మార్చి 3 దేశ వ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "ఫైనాన్షియల్ లిటరసీ – ఉమెన్స్ ప్రాస్పెరిటి (ఆర్థిక అక్షరాస్యత మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ తో పాటు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని అన్నారు. బ్యాంకు ఖాతా పొదుపు ఆవశ్యకత, సైబర్ నేరాలు, పీఎం ఎస్ బి వై,పీఎం జేజే బి వై,ఏపివై ల గురించి అవగాహన కల్పించారు.శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన కార్యక్రమం చాలా గొప్పదని డబ్బును పొదుపు చేయడంలో మహిళలు ముందుంటారని,ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చెయ్యాలని, ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆర్బీఐ వారిని, సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ ని అభినందించారు.ఈ కార్యక్రమం లో సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్, శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టి యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోడ రమేష్ నియామకం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:-మార్చి 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం భూపతి పేట పాఠశాలలో పనిచేస్తున్న, బోడ రమేష్ ఎస్ జి టి కి ఈ పదవి రావడం ఆనందదాయకం.

అనేక సాంఘిక కార్యక్రమాలు చేసిన ఈ ఉపాధ్యాయులు, సేవా తత్పరత అనే భావంతో ఉండడం అందరూ హర్షించదగ్గ విషయం. ఈ ఉపాధ్యాయుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లం గోపి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చిరు సన్మానం చేశారు. తరువాత రమేష్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు ఏమి ఉన్న సంఘ సహకారంతో, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని సన్మాన సభలో తెలియజేశారు. నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రమేష్ ఉపాధ్యాయుడిని గ్రామ పెద్దలు, విద్యార్థులు అభినందించారు.

## యూబిఐ ఆధ్వర్యంలో "మహిళా దినోత్సవ వేడుకలు"




సిద్ది పేట జిల్లా ప్రతినిధి, మార్చి 03 (తెలంగాణ పత్రిక): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ ఆధ్వర్యంలో "ఎంపవర్ హర్" కార్యక్రమంలో భాగంగా సిద్దిపేటలో సోమవారం వాక్థాన్ నిర్వహించారు. వాక్థాన్ ప్రాంతీయ కార్యాలయం వద్ద ప్రారంభమై యుబిఐ ప్రశాంత్ నగర్ బ్రాంచ్ వద్ద ముగిసింది. సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కరపత్రాలు పంచి, వివిధ బ్యాంకు ఉత్పత్తులను మహిళలకు వివరించారు. బ్యాంక్ సేవింగ్ ఖాతాలు మరియు వాటి ప్రయోజనాలు, మైక్రో సేవింగ్స్, రిస్క్ మిటిగేషన్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ లింకేజీలు, నారీ శక్తి పథకం , బీమా ఉత్పత్తులు, ఆరోగ్యం మరియు జీవిత బీమా, ముద్ర మరియు పీఎం ఈజిపి రుణ పథకాలు, ఎం ఎస్ ఎం ఈ రుణ ఉత్పత్తులను గూర్చి వివరించారు. కార్యక్రమంలో స్థానిక బ్యాంకు మేనేజర్లతో పాటు ఆర్హెచ్ఈ వికాస్, ఎల్డిఎం బి హరిబాబు, డివైఆర్హెచ్ వీరరాఘవ, డివైఆర్హెచ్ సంజయ్ చౌదరి సహా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో సత్తా చాటిన జంగంపల్లి విద్యార్థి అక్షయ్ కుమార్




కామారెడ్డి, మార్చి 03,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాబిక్కనూరు మండల కేంద్రంలో ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన అబాకస్ మ్యాథమెటిక్స్ పరీక్షల్లో ,మండలంలోని జంగంపల్లి కి చెందిన ఆరో తరగతి విద్యార్థి గాడి అక్షయ్ కుమార్ రెండో స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నర్సింలు ,భాస్కర్ రెడ్డి, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.